RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 349 | ఎడిటర్ : బి. వెంకటేశం | బుధవారం, మార్చి, 26, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-



## పార్టీ ఫిరాయింపుల కేసులో

# బిఆర్ఎస్‌కు షాక్

### గత తీర్పులు స్పష్టంగా లేనప్పుడు ఎలా ముందుకు వెళ్లగలం అన్న కోర్టు..

### సున్నితంగా స్పందించిన సుప్రీంకోర్టు..

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 25, (తెలంగాణ పత్రిక): పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై విచారణకు నాలుగు వారాల్లో షెడ్యూల్ ఖరారు చేయాలని సింగిల్ జడ్జి తీర్పు ఇచ్చినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని సుప్రీంకోర్టు దృష్టికి బిఆర్ఎస్ తరపున న్యాయవాదులు తెలిపారు. బిఆర్ఎస్‌లో గెలిచి కాంగ్రెస్ లో చేరిన పది మంది ఎమ్మెల్యే లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించాలని కోరుతూ సుప్రీంకోర్టులో బిఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్లపై ఉన్నత న్యాయ స్థానం మంగళవారం విచారించింది. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిలు దాఖలు చేసిన రెండు వేర్వేరు పిటిషన్లను కలిపి సుప్రీంకోర్టు మంగళవారం విచారించింది. బిఆర్ఎస్ ఎమ్మెల్యేల తరపున సుందరం, శేషాద్రి నాయుడు కోర్టులో వాదనలు వినిపించా రు. పార్టీ మారిన ఫిరాయించిన ముగ్గురు ఎమ్మెల్యేలపై వేర్వేరుగా ఫిర్యాదు చేసినా స్పీకర్ స్పందించలేదని ఉన్నత న్యాయస్థానం దృష్టికి తెచ్చారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే ఒకరు కాంగ్రెస్ తరపున ఎంపీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపో యారని కోర్టుకు తెలిపారు. ఎంపీ ఎన్నికల్లో ఓడిపో యినా అతను ఇంకా ఎమ్మెల్యేగా కొనసాగుతు న్నారని బిఆర్ఎస్ తరఫు న్యాయవాది తెలిపారు.

12లో..

## రాష్ట్ర కల్లుగీత పారిశ్రామిక కార్పొరేషన్‌గా

# నీరా కేఫ్...




### ట్యాంక్‌బండ్ నీరా కేఫ్ విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం నీరా కేఫ్‌ను కల్లుగీత పారిశ్రామిక కార్పొరేషన్‌కు అప్పగిస్తూ జీఓ జారీ

### పర్యాటక శాఖ నుంచి రాష్ట్ర కల్లుగీత పారిశ్రామిక కార్పొరేషన్‌కు బదిలీ సీఎంకు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, టీపీసీసీ కల్లుగీత విభాగం అధ్యక్షుడు నాగరాజు గౌడ్ థ్యాంక్స్

హైదరాబాద్, మార్చి,25,(తెలంగాణ పత్రిక): ట్యాంక్‌బండ్ పీపుల్స్ ప్లాజాలో నెలకొల్పిన నీరా కేఫ్ విషయంలో తెలంగాణ ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. నీరా కేఫ్‌ను కల్లుగీత పారిశ్రామిక కార్పొరేషన్‌కు అప్పగిస్తూ జీఓ జారీ చేసింది. ప్రభుత్వం ఎక్సైజ్, పర్యాటక శాఖలతో సంప్రదింపులు జరిపిన తర్వాత నీరా కేఫ్‌ను పర్యాటక శాఖ నుంచి రాష్ట్ర కల్లు గీత పారిశ్రామిక కార్పొరేష న్‌కు బదిలీ చేసింది. దీంతో ఈ నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభా కర్ కు ఎమ్మెల్సీ, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, టీపీసీసీ కల్లుగీత విభాగం అధ్యక్షుడు నాగరాజు గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ఇదిలాఉంటే... సుమారు రూ.12 కోట్ల వ్యయంతో అత్యాధునిక వసతులతో నీరా కేఫ్‌ను కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈత మొద్దులు, తాటిమొద్దులపై కూర్చోడానికి వీలుగా సీట్లను డిజైన్ చేశారు. వాటిపై కూర్చుని ముచ్చట్లు చెప్పుకుంటూ నీరా తాగడానికి ఇక్కడికి జనాలు వస్తుంటారు. ఇక్కడి ఫుడ్ స్టాల్‌లో తెలంగాణ వంటకాలను సైతం వడ్డిస్తారు. గీతకార్మికుల అస్తిత్వానికి ప్రతీకగా ఈ నీరాకేఫ్ ఉంది. ఇతర పానీయాలతో పోల్చితే నీరా ఆరోగ్యానికి ఎంతో మంచిదనేది వైద్య నిపుణుల మాట.




## జమిలిపై జెపిసి గడువు

# పొడిగింపు

న్యూఢిల్లీ,మార్చి 25:జమిలి ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి) కాలపరిమితి పెంచేందుకు లోక్‌సభ అంగీకరించింది. ఒక దేశం ఒకే ఎన్నిక (జమిలి ఎన్నికలు) నిమిత్తం లో క్‌సభలో ప్రవేశపెట్టిన రాజ్యాం గ సవరణ బిల్లుపై అధ్యయనం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం జెపిసిని ఏర్పాటు చేసిన విషయం విదితమే. తాజాగా జెపిసి చైర్మన్,భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఎంపి పిపి చౌదరి గడువు పెంపు కోసం తీర్మానాన్ని లోక్‌సభలో ప్రతిపా దించారు. సభ మూజువాణి ఓటుతో తీర్మానానికి ఆమోదం తెలిపింది. రాజ్యసభ నుంచి ఒక కొత్త సభ్యుని కమిటీలో చేరుస్తున్నట్లు లోక్‌సభ సెక్రటరీ జనరల్ సభకు తెలియజేశారు. రాజ్యసభ నుంచివైసిపి ఎంపి వి విజయ సాయి రెడ్డి రాజీనా మాతో 39 మంది సభ్యుల కమిటీలో ఒక ఖాళీ ఏర్పడింది.జ మిలి ఎన్నికలపై జెపిసిని గత శీతాకాల సమావేశాల్లో ఏర్పా టు చేశారు.కమిటీ కాలపరిమతి ప్రస్తుత సమావేశాల చివరి వారం మొదటి రోజున ముగియవలసి ఉ న్నది. కాగా, రానున్న వర్షాకాల సమావే శాల చివరి వారంలో తొలి రోజు వరకు కమిటీ గడువును సభ పొడి గించింది. 39 మంది ఎంపిలతోఏర్పాటు చేసిన జెపిసి ఈ బిల్లును అధ్యయనం చేస్తోంది. కమిటీలో లోక్‌సభ నుంచి 27 మంది, రాజ్యసభ నుంచి 12 మంది సభ్యులు ఉన్నారు.



## వచ్చే నెల మూడో తేదిన

# మంత్రి వర్గ విస్తరణ?

హైదరాబాద్, మార్చి,25,(తెలంగాణ పత్రిక): తెలంగాణలో మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో కొత్తగా.నలుగురు కొత్త మంత్రులకు రేవంత్ రెడ్డి తన మంత్రి వర్గంలో అవకాశం కల్పించను న్నారు.. ఇక ఈ కొత్త మంత్రులు ఏప్రిల్ 3న ప్రమాణ స్వీకారం చేయ నున్నట్లు సమాచారం .. ఈ మేరకు రాష్ట్ర కోర్ కమిటీ నుంచి ఏఐసీసీ వివరాలు తీసుకుంది. ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ నుంచి అభిప్రాయాలు సేకరించింది.సుదర్శన్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డిలో ఒకరికి చోటు దక్కే అవకాశం ఉంది.ఇది ఇలా ఉంటే ఇక నలుగురు మంత్రుల్లో ఇద్దరు బీసీలు, రెడ్డి, ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన వారికి మంత్రివర్గంలో చోటు దక్కవచ్చని అంటున్నారు.. రెడ్డి సామాజిక వర్గంలో రాజగోపాల్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డిలో ఒకరికి మంత్రివర్గంలో చోటు దక్కే అవకాశం ఉంది. ఎస్సీలో చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి బీసీ సామాజిక వర్గంలో ఆది శ్రీనివాస్, శ్రీహరి ముదిరాజ్‌లకు చోటు దక్కే అవకాశం ఉందని సమాచారం. ఒక వేళ మరో స్థానం భర్తీ చేయాలనుకుంటే మైనారిటీ వర్గానికి చెందిన ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్‌కు చోటు దక్కే అవకాశం ఉంది.. అప్పుడు ఆది శ్రీనివాస్, వాకిటి శ్రీహరిలో ఒకరికే అవకాశం దక్కవచ్చు.. భవిష్యత్ లో మరో ఇద్దరితో మంత్రి వర్గాన్ని విస్తరించనున్నారు.

## మీరు శీష్ మహల్ నిర్మిస్తే..

# మేం పేదలకు ఇళ్లు నిర్మిస్తాం

### - ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖగుప్తా..

న్యూఢిల్లీ,మార్చి 25: దేశరాజధాని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖగుప్తా మంగళ వారం అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. సీఎం రేఖా గుప్తా 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ. ఒక లక్ష కోట్ల రూపాయల బడ్జెట్‌ను సమర్పించారు. గత ఆర్థిక సంవత్సరం బడ్జెట్ కంటే ఈ బడ్జెట్ 31.5 శాతం అధికం. కాగా.. ఢిల్లీ గత ప్రభుత్వంపై రేఖా గుప్తా దుమ్మెత్తి పో శారు. కేజ్రీవాల్ టార్గెట్‌గా విమ ర్శలు గుప్పించారు. ఢిల్లీ సీఎం మాట్లాడుతూ.." ఢిల్లీ మాలిక్ దేశరాజధానిని లండన్‌గా మారుస్తాని హామీ ఇచ్చారు. దానికి బదులుగా ట్రాఫిక్ జాంలు, అంపూర్ణ ప్రాజెక్టులు ఇచ్చారు. మా మధ్య చాలా తేడా ఉంది. మీరు వాగ్దానాలు చేశారు.



## యశ్వంత్ వర్మకు

# గట్టి ఎదురుదెబ్బ..!

### అలహాబాద్‌కు బదిలీ వద్దంటూ

### బార్ అసోసియేషన్ ధర్నా



ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మకు గట్టి ఎదురుదెబ్బ లు తగులుతున్నాయి. ఇంట్లో పెద్ద ఎత్తున నగదు నిల్వ చేసి అడ్డంగా బుక్క య్యారు. ఈ వ్యవహారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దృష్టికి వెళ్లడంతో వర్మను అలహా బాద్ కోర్టుకు బదిలీ చేశారు. అయితే ఈ నిర్ణయాన్ని అలహాబాద్ బార్ అసోసియేషన్ తీవ్రంగా వ్యతిరేకించింది. అవినీతి న్యా యమూర్తి తమకు వద్దంటూ మంగళవారం పెద్దఎత్తున లాయ ర్లు ఆందోళన నిర్వహించారు. విధులు బహిష్కరించి ఆందో ళన చేపట్టారు. సుప్రీంకోర్టు తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవా లని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఢిల్లీ హైకోర్టులో కూడా వర్మ బాధ్యతలు నిర్వహించకుం డా అడ్డుకున్నారు.బార్ అసోసియే షన్ అధ్యక్షుడు అనిల్ తివారీ మాట్లాడుతూ.. యశ్వంత్ వర్మను అలహాబాద్‌కు బదిలీ చేయొద్దని కోరారు. వర్మ ఇచ్చిన తీర్పులను రివ్యూ చేయాలని డిమాండ్ చేశారు. భోజన సమయంలో తీర్మానం ఆమోదించినట్లు తెలిపారు. వర్మ బదిలీని నిరసిస్తూ న్యాయవాదు లంతాన్యాయపరమైన వృత్తికి దూరంగా ఉన్నట్లు చెప్పారు. బదిలీ ఆపేంత వరకు పోరాటం చేస్తామని.. తమకు ప్రజల మద్దతు ఉందని తెలిపారు.

## వర్షాకాల సమావేశాల్లో

# కొత్త ఐటీ బిల్లుపై చర్చ..!



ఢిల్లీ: పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో నూతన ఆదాయపు పన్ను బిల్లు చర్చకు తీసుకొస్తామని కేంద్ర ఆర్థికశాఖా మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లుపై జరిగిన చర్చలకు సమాధానమిస్తూ.. ఫిబ్రవరి 13న సభలో ప్రవేశపెట్టిన కొత్త ఆదాయపు పన్ను బిల్లును ప్రస్తుతం సెలెక్ట్ కమిటీ పరిశీలిస్తోందని అన్నారు. తయారీ రంగానికి ఊతం ఇచ్చేందుకు, ఎగుమతులను ప్రోత్సహించేందుకు, సామాన్యులకు ఉపశమనం కలిగించేందుకే కస్టమ్స్ సుంకాల హేతుబద్ధీకరణ అని వెల్లడించారు. వస్తు, సేవల పన్ను నుంచి ప్రసాదాన్ని మినహాయిస్తున్నట్లు లోక్‌సభలో కేంద్ర ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. పార్లమెంట్ తదుపరి సమావేశాల మొదటి రోజు నాటికి సెలెక్ట్ కమిటీ తన నివేదికను సమర్పించనున్నట్లు తెలిపారు. ఇకపోతే, ఆదాయపు పన్ను చట్టం- 1961 సవరించనున్నారు.

## ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో

# మరో మృతదేహం వెలికితీత



నాగర్‌కర్నూల్,మార్చి,25,(తెలంగాణ పత్రిక): శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నె ల్‌లో మరో మృతదేహాన్ని సహా యక బృందాలు వెలికి తీశాయి. టన్నెల్‌లో ప్రమాదం జరిగిన రోజు నుంచి సహాయక చర్యలు ము మ్మరంగా సాగుతున్నాయి. కొద్దిరోజుల క్రితం టన్నెల్ బోర్ మిషిన్ ఆపరేటర్ గురుప్రీత్ సి ంగ్ మృతదేహాన్ని అధికారులు వెలికితీశారు.తాజాగా మరో వ్య క్తి మృతదేహాన్ని బయటకు తీశారు.మృతి చెందిన వ్యక్తి ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన ప్రాజెక్టు ఇంజినీర్ మనోజ్ కుమార్‌గా గుర్తిం చారు. మృతదేహాన్ని నాగర్‌కర్నూల్ ప్రభుత్వాస్పత్రికి తరలిం చారు. అక్కడ పోస్ట్‌మార్టం జరిగిన తర్వాత మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అందజేస్తారు.



# ఛత్తీస్‌గఢ్‌లోఎన్‌కౌంటర్..

## ముగ్గురు మావోయిస్టులు మృతి!

దంతెవాడ,మార్చి 25: ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం గత కొన్ని రోజులుగా తుపాకుల మోతతో దద్దరిల్లుతోంది. గత వారం జరిగిన రెండు వేర్వేరు ఎదురు కాల్పుల్లో 30 మంది మావోయిస్టులు హతమైన విషయం తెలిసిందే. తాజాగా అక్కడ మరోసారి ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. దంతెవాడజిల్లాలో భద్రతాదళాల కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. దంతెవాడ – బీజాపూర్ జిల్లాల సరిహద్దులోని అటవీ ప్రాం తంలో భద్రతా సిబ్బంది నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తుండగా ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి.

## విద్యావనరుల కేంద్రం కార్యాలయానికి బీరువా బహుకరణ

### దాత యుపిఎస్ భూర్గుమల్ల ప్రధానోపాధ్యాయులు మడత శ్రీనివాస్



వర్ధన్నపేట, మార్చి 25 (తెలంగాణ పత్రిక):పర్వతగిరి మండలంలోని భూర్గుమల్ల ప్రాథమికోన్నత పాఠశాలప్రధానోపాధ్యాయులు మడత శ్రీనివాస్ మండల విద్యావనరుల కేంద్రం కి బీరువా ను బహుకరించారు. ఈ సందర్భంగా మండల విద్యా శాఖాధికారి గాయపు లింగారెడ్డి మాట్లాడుతూ బీరువానుబహుకరించినందుకు అభినందనలు తెలిపారు. మడత శ్రీనివాస్ మంచి అంకిత భావం గల ఉపాధ్యాయుడు అని మరియు సామాజిక స్పృహ, సేవ దృక్పథం ఉన్న వ్యక్తి అని అన్నారు. తాను పనిచేసిన ప్రతి పాఠశాలలో విద్యార్థుల శ్రేయస్సు కోసం నిరంతరం పరితపించే వ్యక్తిత్వం గల ఉపాధ్యాయుడు అని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్సీ సిబ్బంది కూడా ప్రధానోపాధ్యాయుడు మడత శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పాక శ్రీనివాస్, జడ్.పి.హెచ్.స్ చౌటపల్లి ప్రధానోపాధ్యాయులు ఆచార్య ప్రద్యుమ్న , ఎమ్మార్సీ సిబ్బంది శిల్ప, సి సి ఓ జయరాజ్, సీ ఆర్ పి లు ప్రవీణ్, శ్రీనివాస్ భూర్గుమల్ల పాఠశాల ఉపాధ్యాయులు సంతోష్ పాల్గొన్నారు.

## రైతులకు సాగునీరు అందించాలని ఉపముఖ్యమంత్రికి వినతి....



పాలకుర్తి,మార్చి25(తెలంగాణ పత్రిక):బిఆర్ఎస్ పాలకుర్తి నియోజక వర్గంలో గత ప్రభుత్వం హయాంలో మంజూరై ఆగి ఉన్న అభివృద్ధి పనులు కొనసాగించాలని నేడు అసెంబ్లీకి వెళ్లి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ని వారి ఛాంబార్ లో కలిసి పెండింగ్ లో ఉన్న పనుల వివరాలను తెలిపి వినతిపత్రం అందజేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. అలాగే ఇరిగేషన్ మినిస్టర్ ఛాంబర్ లో అక్కడి అధికారులను కలిసి రైతులు సాగు నీళ్ల లేక ఇబ్బంది పడుతున్నారని,ఇప్పటికే వేల ఎకరాలు ఎండిపోయా యని, ఇప్పటికైనా స్పందించి రైతులకు సాగు నీళ్ల అందియాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ శాసనసభ సభ్యుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి,మాజీ మంత్రి మల్లారెడ్డి,తదితరులున్నారు.

## అమ్మ చారిటబుల్ ట్రస్టు సేవలు మరువలేనివి



పాలకుర్తి మార్చి 25(తెలంగాణ పత్రిక):పాలకుర్తి పట్టణ కేంద్రానికి చెందిన గదేపాక రాంమల్లు(రిక్షా) అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబసభ్యులను పరామర్శించి 25 కేజీల బియ్యం,నిత్యావసరాలు,కూరగాయలను వ్యాపార వేత్త తాళ్లపల్లి రత్నాకర్ సహకారంతో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్,జనరల్ సెక్రటరీ జీడి హరీష్, కోశాధికారి ఒర్రె కుమారస్వామి ట్రస్ట్ సభ్యులు తాళ్లపల్లి రత్నాకర్, పిట్టల శ్రీను మృతుడి కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ దవాఖానా లో కంటి పరీక్షలు

పాలకుర్తి,మార్చి 25(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఉచిత కంటి పరీక్షల వైద్య శిబిరం నిర్వహించినట్లు పిహెచ్ సి వైద్యాధికారి సిద్ధార్థ్ రెడ్డి తెలిపారు. కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో 45మందికి కంటి శుక్లము ఉన్నట్లుగా గుర్తించి, వారిని కంటి ఆపరేషన్ నిమిత్తం సికింద్రాబాద్ లోని పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. పుష్పగిరి కంటి ఆసుపత్రి వారు ఉచితంగా ఆపరేషన్ చేసి, మందులు, భోజనం, రవాణా ఖర్చులు భరించనున్నట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జున్ రావు, ఉప వైద్యాధికారి డాక్టర్ సుధీర్ ఆదేశాల మేరకు ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గాయత్రి, ఆప్తాలిమెక్ ఆఫీసర్ ఆకుల రాజన్న గౌడ్, సిహెచ్ఓ రమణమ్మ, పిహెచ్ఎన్ లిల్లీ డేబోరా, ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



## ముప్పిరెడ్డిపల్లి లో విజయవంతమైన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం... 300 మందికి పైగా రోగులకు పరీక్షలు....

రామాయంపేట మార్చ్ 25 తెలంగాణ పత్రిక ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ శాఖ, వి ఎస్ టి ఇండస్ట్రీస్ తూప్రాన్ వారి సహకారంతో... మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామంలోనీ గ్రామ పంచాయతీ భవనంలో మంగళవారం నాడు ఏర్పాటు చేసిన మల్టీ స్పెషాలిటీ ఉచిత ఆరోగ్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది.. తూప్రాన్ వి ఎస్ టి సీనియర్ మేనేజర్ కిషోర్ కుమార్, కంపెనీ అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ గోపికృష్ణ ఇండియన్ రెడ్ క్రాస్ ప్రతినిధులతో కలిసి ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. ప్రతి సంవత్సరం తాము రెడ్ క్రాస్ సంస్థతో కలిసి కంపెనీ పరంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామనీ వారు తెలియజేశారు గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది.. రెడ్ క్రాస్ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ఆరోగ్య శిబిరంలను నిర్వహిస్తూ పేదలకు సేవలు అందించడం పట్ల పలువురు వర్షం వ్యక్తం చేశారు. ప్రైవేటు ఆసుపత్రులకు చెందిన ప్రత్యేక వైద్య బృందం గ్రామానికి చేరుకొని ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించింది.. అంతేకాకుండా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వైద్య బృందంలో ఐశ్వర్యా రెడ్డి, రోనిత్ రెడ్డి, డాక్టర్ తేజస్వారి, కే అమూల్య రెడ్డి, శ్రేయ సింగ్,రమాదేవి, షాదిన్ మహాదీన్, లిఖిత, సుమానియాతో పాటు పనులు డాక్టర్లు ఉన్నారు. ఈ వైద్య పరీక్షల్లో సుమారు 300 వందల మందికి పైగా రోగులు వివిధ



రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. దంత పరీక్షలు, నరాలకు సంబంధించిన కీళ్ల నొప్పులు, దగ్గు ,దమ్ము రోగులను డాక్టర్ల బృందం పరిశీలించి%శీ%ది.. ఈ కార్యక్రమం లో మనోహరాబాద్ ఎంపీడీవో కృష్ణమూర్తి,మెదక్ జిల్లా చైర్మన్ లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర సభ్యులు సింగం శ్రీనివాసరావు, కార్యదర్శి టి.సుభాష్ చంద్రబోస్, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, కోశాధికారి డి.జి.శ్రీనివాస శర్మ, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు పి.దామోదర్ రావు,దేమేయాదగిరి, మద్దెల సత్యనారాయణ, మద్దెల రమేష్, వంగరి కైలాసం,సభ్యులు తోట శ్రీనివాస్ గుప్తా,వి. సతీష్ రావు తో పాటు గ్రామానికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నారింజ నీటి కలుషిత కారకులపై చర్యలు తీసుకోవాలి:మాజీ చెర్మెన్ వై నరోత్తం

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(మార్చ్ 25)జహీరాబాద్ నియోజకవర్గంలో అతిపెద్ద సాగు నీటి చెరువు నారింజ ప్రాజెక్టు ఈ ప్రాజెక్టు కట్టినప్పుడు 3000 ఎకరాల ఆయాకట్టును నిర్ధారించారు కానీ ప్రభుత్వ అలసత్వం వల్ల కాలువలు బాగాలేనందున ఆయకట్టుకు నిరందడం లేదు ఈ ప్రాజెక్టులో నీటి నిలువల వల్ల చుట్టుప్రక్కల 12 గ్రామాలలో భూగర్భజలాలు పెంపొందినాయి మొన్న నారింజను పరిశీలిస్తే అందులో ఉన్న నీరంత రంగు మారి కలుషిత మైనట్లు కనిపిస్తున్నది ఈ నీరు కలుషితానికి కారణం అల్లానా వ్యర్థ జలాలో లేదా పురపాలక డ్రైనేజీ వాటరో కలవడం వల్ల జరిగినట్లు కనిపిస్తున్నది చుట్టూ ప్రక్కల వాకబు చేయగా పశువుల కూడా ఆ నీరు త్రాగడం లేదని ప్రజలు చేప్పుతున్నారు ఈ రోజు ఇంత వేసవిలో కూడా ఈ ప్రాజెక్టులో నీరు సమృద్ధిగా ఉన్నాయి.ఈ ప్రాజెక్టులో ఇతర వ్యర్థ జలాలు కలవకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నది,తక్షణమే కాలుష్యనియంత్రణ అధికారులు ఆ నీటిని పరిశీలించి నీటి కాలుష్యానికి కారణమైన సంబందిత వారిపై



చర్యలు తీసుకోవాలని డిమాండ్ మరియు ప్రస్తుతం వేసవి కాలం కాబట్టి ఆ ప్రాజెక్టులో పూడికతీత పనులు చేపట్టి లోతును పెంచి ప్రాజెక్టులో నీటి నిలువను పెంపొందించాల్సిందిగా డిమాండ్

## నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాస పథకం సద్వినియోగం చేసుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ 13వ వార్డు ఇంచార్జ పారునంది రాఘవేందర్

సదాశివపేట,మార్చి 24, (తెలంగాణ పత్రిక) ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనార్టీ,యువకులకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం అర్హులైన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి, సదాశివపేట 13వ వార్డు కాంగ్రెస్ ఇన్చార్జి పారునంది రాఘవేందర్ సోమవారం నాడు ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తూ ఎన్నికలలో 6 గారెంటీలు ఇవ్వడం జరిగింది. అవన్నీ కచ్చితంగా తప్పకుండా అమలు చేయడం జరుగుతుందని ప్రజల అపోహలు గురికా వద్దన్నారు.నిరుద్యోగ యువత కోసం ప్రవేశపెట్టిన



రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా నిరుద్యోగ యువతకు నాలుగు లక్షల వరకు రుణ సహాయం 60% శాతం నుంచి 80% సబ్సిడీ లభిస్తుందని, కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆరు వేల కోట్లతో ఐదు లక్షల మంది యువతకు స్వయం ఉపాధి అవకాశం కల్పించబోతుందని ఇట్టి పథకానికి నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకోవాలన్నారు చివరి తేదీ ఏప్రిల్ 5 కావాల్సిన పత్రాలు ఆధార్ కార్డు,కులం,ఆదాయం ధ్రువ పత్రం ,తెల్లరేషన్ కార్డు,పాస్ ఫోటో, ఫోన్ నెంబర్, దరఖాస్తు పత్రాలతో అప్లై చేసుకోవాలన్నారు ఇలాంటి పథకాన్ని ప్రవేశపెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత మంత్రులు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు

## అకాల వర్షం వడగండ్ల తో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

సదాశివపేట, మార్చి 25, (తెలంగాణ పత్రిక ) రైతు సంఘం జిల్లా కార్యదర్శి విష్ణు వర్ధన్ రెడ్డి, ఎడతెరిపి లేకుండా రెండు మూడు రోజులు కురిసిన అకాల భారీ వర్షం వడగండ్ల వానతో దెబ్బతిన్న మామిడి , కూరగాయల రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సదాశివపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు మూడు రోజుల క్రితం సంగారెడ్డి జిల్లాలో గాలి వాన వడగండ్ల వాన జహీరాబాద్ న్యాల్కల్ ఝరాసంగం జోగిపేట సదాశివపేట కొండాపూర్ ప్రాంతాల్లో బీభత్సం సృష్టించిందని దీంతో మొక్కజొన్న పంట తీవ్రంగా నష్టం జరిగిందన్నారు . మామిడి తోటలో తీవ్రంగా మామిడి కాయలు నేలరాలయని దీంతో మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారని వాపోయారు. ఇప్పటివరకు జిల్లాలో పంట నష్టం పై ఇప్పటివరకు జిల్లాలో పంట నష్టంపై హార్టికల్చర్ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామాల్లో ఎక్కడ కూడా పంట నష్టం అంచన వేయడంలో పూర్తిగా




విఫలమయ్యారని ఆరోపించారు .ఇప్పటికైనా జిల్లా అధికారులు వ్యవసాయ శాఖ ప్రభుత్వం స్పందించి గ్రామాల్లో పంట నష్టాన్ని అంచనావేసి నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం వెంటనే పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో నాయకులు బుజ్జమ్మ, లింగం, తదితరులు న్నారు .

## గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి

### - ముఖ్యమంత్రి మాటకు కట్టుబడి ఉండాలి - ఉద్యోగ భద్రత, జీత భత్యాలు పెంచాలి - గ్రామ పంచాయతీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి -కార్యవర్గ సభ్యులు మేకల శ్రీధర్ యాదవ్

కుకునూరుపల్లి, మార్చి 25,(తెలంగాణ పత్రిక): అన్ని శాఖల ఉద్యోగులకు ఇచ్చే విధంగా గ్రామ పంచాయతీ ఉద్యోగులకు గ్రీన్ ఛానల్ ద్వారా జీతాలు చెల్లించాలని గ్రామ పంచాయతీ ఉద్యోగుల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల శ్రీధర్ యాదవ్ అన్నారు. గతంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా గ్రీన్ ఛానల్ ద్వారా జీతాలు చెల్లించాలని కోరారు. ముఖ్య మంత్రి ప్రకటన చేసి నెలలు గడుస్తున్న ఇంకా గ్రీన్ ఛానెల్ ద్వారా జీతాలు రాకపోవడం బాధాకరమన్నారు. గ్రామ పంచాయతీ ఉద్యోగుల రెగ్యులరైజ్ అంశం ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా పంచాయతీ ఉద్యోగులు ఆ విషయంపై ఉద్యమాలు చేస్తున్నామన్నారు. గత పదేళ్ల స్వరాష్ట్రంలో తాము ఎంతో నిర్లక్ష్యానికి గురయ్యామన్నారు. ఎన్ని ఉద్యమాలు చేసిన, తమ డిమాండ్ ను వినతిపత్రాల ద్వారా ప్రభుత్వ పెద్దలకు తెలియజేసే ప్రయత్నం చేసిన ఎలాంటి స్పందన రాకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.



గ్రామ పంచాయతీ ఉద్యోగులను అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శులుగా నియామకం చేసే ఫైల్ రాష్ట్ర మంత్రి సీతక్క వద్ద పరిశీలనలో ఉందన్నారు. త్వరలో ప్రభుత్వం చెప్పే శుభవార్త కోసం గ్రామ పంచాయతీ ఉద్యోగులందరు చూస్తున్నామన్నారు. గ్రామాల అభివృద్ధి లో కీలక పాత్ర పోషించే తమను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా అడుగులు వేస్తున్న ప్రజా ప్రభుత్వం తమ అంశంలో కూడా సానుకూలంగా స్పందించాలన్నారు. పెరుగుతున్న ధరలు, నిత్యవసర వస్తువుల కొనుగోలు విషయం, పిల్లల చదువు వంటి అంశాలలో తమకు వస్తున్న జీతాలు సరిపడక బతుకులు భారంగా మారాయన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి గ్రీన్ ఛానెల్ ద్వారా జీతాలు పంచడమే కాక, ఎన్నో ఏళ్లుగా నిరీక్షిస్తున్న గ్రామ పంచాయతీ ఉద్యోగుల రెగ్యులరైజ్ విషయానికి తెర దించాలని శ్రీధర్ యాదవ్ ప్రభుత్వానికి తన అభిప్రాయాన్ని తెలియపరచారు.

## పార్లమెంట్ ముట్టడిలో పాల్గొన్న యువజన కాంగ్రెస్ నాయకులు...



పాలకుర్తి,మార్చి25(తెలంగాణ పత్రిక):పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సి రెడ్డి ఆదేశాలతో నేడు ఉద్యోగాలు ఇవ్వండి యువకుల చేతులకు సంకెళ్లు కాదు అని డిమాండ్ చేస్తూ నేడు డిల్లీలో ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివచరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో పాల్గొని బారికేడ్లను ఎక్కి నియనత బీజేపీ పాలనకు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొనాసి క్రాంతి కుమార్, పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, జనగామ జిల్లా ఉప అధ్యక్షులు కమలాకర్ యాదవ్, పాలకుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసు హరీష్, జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అభిరామ్ నాయక్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆట బొమ్మలే పిల్లలకు ఆనందాన్ని ఇస్తాయి

### - మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య



చేర్యాల, మార్చి 25, (తెలంగాణ పత్రిక:) ఆట బొమ్మలే పిల్లలకు ఆనందాన్ని ఇస్తాయని చేర్యాల మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య పేర్కొన్నారు. చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆట బొమ్మలే పిల్లలకు ఆనందాన్ని, సంతోషాన్ని, ఆరోగ్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. రిలయన్స్ ఫౌండేషన్ వారు ఆట బొమ్మలను అందించడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించేందుకు స్వచ్ఛంద సంస్థలు, దాతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీంగిరికార్ కిషన్, ఉపాధ్యాయులు దొంగల అయిల్ రెడ్డి, అంగన్వాడి టీచర్లు గర్నపెల్లి ఉపేంద్ర, కత్తుల అండాలు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఆయాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు



కొల్చారం/ తెలంగాణ పత్రిక/రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకుంటే సర్వ పాపాలు తొలగిపోతాయని కొమ్ముల రాజా గౌడ్ రాణి దంపతులు కోరుకున్నారు. ఆది శక్తి పరాశక్తి అయినా ఎల్లమ్మను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాల నిస్తాయని పేర్కొన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టి పల్లి లో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం కొమ్ముల రాజా గౌడ్ రాణి దంపతులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక,అలంకరణ, అర్చన కార్యక్రమం ఆలయ పురోహితులు మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .

## యువత బెట్టింగ్ జోలికి వెళ్లకుండా చదువుపై దృష్టి సారించాలి: ఎస్ఐ అహ్మద్ మొయినుద్దీన్

నార్సింగి మార్చ్ 25 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో సోమవారం స్థానిక ఎస్సై అహ్మద్ మోహినుద్దీన్ విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐపీఎల్ క్రికెట్ బెటింగ్ ల కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని క్రికెట్ బెట్టింగ్ చట్ట విరుద్ధమని ఇది ఆర్థికంగా సామాజికంగా జీవితాలను నాశనం చేస్తుందని అన్నారు.ఆన్లైన్ బెట్టింగ్ యాప్ పట్ల జాగ్రత్తగా ఉండాలని, బెట్టింగ్ల వల్ల కుటుంబాలు చిన్న భిన్నం అవుతాయన్నారు. శ్రమించకుండా వచ్చే నగదు వెనక అనేక నష్టాలు దాగి ఉండడంతో పాటు కేసుల్లో నిందితులుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని యువతకు సూచించారు. యువత విద్యార్థులు బెట్టింగ్ జోలికి వెళ్లకుండా చదువుపై దృష్టి సారించాలని కోరారు. మండల వ్యాప్తంగా బెట్టింగ్లపై నిఘా ఏర్పటు చేయడం జరిగిందని కావున పిల్లలపై తల్లిదండ్రులు కూడా ప్రత్యేకంగా ఉంచాలని అన్నారు.బెట్టింగు కార్యకలాపాలు జరిగినట్లయితే వెంటనే డయల్ 100 కు కాల్ చేసి తెలుపాలని అన్నారు.



# సంపాదకీయం

## భూసేకరణ వరమా..!? శాపమా..!?

ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపట్ల సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనుమతులిచ్చిన నిర్మల్ నియోజకవర్గం దిలావర్ పూర్ ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. రైతుల అభిప్రాయాన్ని గౌరవిస్తూ లగచర్ల ఫార్మాసిటీ ఏర్పాటు నిర్ణయం కూడా వెనక్కి తీసుకుంది. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా, ఏ పార్టీ అధికారంలో ఉన్నా పరిశ్రమల ఏర్పాటు, ఫార్మాసిటీల నిర్మాణం, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాల కోసం మొదటి ప్రాధాన్యత ఇస్తుంది. దాని ద్వారా విదేశీ పెట్టుబడులను ఆకర్షిస్తూ ఫార్మాసిటీల ఏర్పాటుతో ఆ ప్రాంత ప్రజల అభివృద్ధి, అక్కడి యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనకు ప్రభుత్వాలు దోహదం చేస్తాయి. లగచర్ల ప్రాంతంలో ఫార్మాసిటీ నిర్మాణం కోసం రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. అక్కడ భూసేకరణ ప్రక్రియ మొదలుపెట్టాక కొన్ని అనూహ్యపరిణామాలు చోటు చేసుకున్నాయి. విశేషం ఏమిటంటే అది రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం. భూసేకరణ కార్యక్రమం చేపట్టడానికి వెళ్లిన జిల్లా మేజిస్ట్రేట్, జిల్లా కలెక్టర్, అధికారులపైన హింసాత్మక దాడులు జరగడం అందరిని ఒకింత ఆశ్చర్యానికి గురి చేసింది. రాష్ట్ర ప్రజల దృష్టి ఒక్కసారి అటుగా మళ్ళింది. చాకచక్యంగా వ్యవహరించిన రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ సమర్ధవంతంగా సమస్య పరిష్కారానికై ప్రయత్నం చేసింది. ప్రజాస్వామ్యంలో ప్రజలకు నిరసన తెలిపే స్వేచ్ఛ ఉంటుంది. ఆ నిరసన తెలిపే క్రమం శాంతియుతంగా ప్రజలు, ప్రజాసంఘాలు, రైతులు, రైతు సంఘాలు వ్యవహారం చేయాలి. శాంతియుతంగా నిరసన తెలిపి ప్రజలు తమ అభిప్రాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేయాలి. నిరసనల పేరుతో ఉద్రిక్త వాతావరణం సృష్టించే అల్లరిమూకల పట్ల ప్రజలు జాగరూకతతో వ్యవహరించాలి. విధ్వంస చర్యలకు పాల్పడి శాంతి భద్రతలకు విఘాతం కల్గించే విధంగా నిరసన కార్యక్రమాలు ఉండరాదు. చట్టాన్ని ఎవరు కూడా చేతుల్లోకి తీసుకోరాదు. ప్రభుత్వం అన్నప్పుడు పరిశ్రమలను ఏర్పాటు చేస్తుంది. ఆ క్రమంలో రైతులు భూమిని కోల్పోవడం సహజం. ప్రభుత్వం వారికి నష్టపరిహారం అందచేస్తుంది. అది సరిపోని యెడల రైతులు నిరసన తెలపవచ్చు, కోర్టు ద్వారా తమ హక్కులను సాధించవచ్చు. ప్రభుత్వం అంటేనే ప్రజలు. "రాజు తలచుకుంటే కొరడా దెబ్బలకు కొదవా" అన్న నానుడి తెలంగాణ ప్రాంతంలో ఉంది. ప్రభుత్వం తలచుకుంటే ఏదైనా సాధించవచ్చు. రైతుల నిరసనలు పరిగణలోనికి తీసుకోవచ్చు. నిర్బంధాలు పెట్టి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టవచ్చు. కానీ అశాంతిని నెలకొల్పి ప్రజల ఆగ్రహానికి ప్రభుత్వాలు లోనై ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేయరాదు. అది ప్రజాస్వామ్య స్ఫూర్తికి గొడ్డలి పెట్టు లాంటిది. గతంలో ప్రాజెక్టుల నిర్మాణాల విషయంలో ప్రభుత్వం ఎలా వ్యవహారం చేసిందో ప్రజలు, భూ నిర్వాసితులు నెమరు వేస్కుంటున్నారు. ప్రస్తుత సర్కారు అలాంటి పోకడలకు పోలేదు. ప్రజాస్వామ్యంలో ప్రజలు గెలిచినప్పుడే, ప్రజల నిర్ణయాలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకున్నపుడే స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం పరిఢవిల్లుతుందని చెప్పడానికి రేవంత్ ప్రభుత్వం లగచర్ల, దిలావర్ పూర్ రైతుల వ్యవహారంలో తీసుకున్న నిర్ణయమే సజీవ సాక్ష్యం. నిరసన తెలుపుతున్న రైతుల అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకున్న ప్రభుత్వం ఫలితంగా భూసేకరణ జీవోను వెనక్కి తీసుకుంది. ఇది పార్టీల విజయంగా ఏ పార్టీ చెప్పుకున్న అది పొరపాటే. ప్రజాస్వామ్య దేశంలో నిరసన తెలిపే హక్కు ప్రజలకు ఉంటుందని దానిని ప్రభుత్వం పరిగణలోకి తీస్కొని ప్రజల సమస్యల పరిష్కరానికి ప్రభుత్వాలు కృషి చెయ్యాలని రేవంత్ మాటల్లోనే కాదు చేతల్లో కూడా చేసి చూపెట్టారని చెప్పడానికి లగచర్ల అంశమే తార్కాణం. ప్రాంతాల అభివృద్ధి జరగాలంటే పరిశ్రమల ఏర్పాటు అవసరం. ఇలా ప్రతి సారి ప్రభుత్వం జీవోలను వెనక్కి తీస్కుంటూ పోతే ప్రాంత అభివృద్ధి దిన దిన గండంగా మారుతుంది. కొన్ని సందర్భాల్లో ప్రభుత్వం ప్రజల నిర్ణయాన్ని గౌరవించాలి. లగచర్ల విషయంలో ప్రభుత్వం రైతులకు "వినమ్ర వందనం" సమర్పించింది. గత ప్రభుత్వ తీరుకు ప్రస్తుత ప్రభుత్వ తీరుకు ప్రజలు బేరీజు వేసుకుంటున్న సందర్భం ఇది. ప్రజాభీష్టానికే సర్కారు "సలాం" చేసిందని అన్ని వర్గాల ప్రజలు చర్చించుకుంటున్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ హయాంలో అతిపెద్ద చర్చనీయాంశ అంశం ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ సొంత నియోజకవర్గం అయినా గజ్వేల్ ప్రాంతంలో "మల్లన్నసాగర్" సాగు నీటి ప్రాజెక్టు నిర్మాణం. అప్పటి ప్రభుత్వం దాదాపు 17గ్రామాల రైతుల వద్ద భూములను సేకరించి 50 టీఎంసీల ప్రాజెక్టు నిర్మాణం చేపట్టింది. ప్రాజెక్టు నిర్మాణంలో ఎలాంటి సంఘటనలు చోటుచేస్కున్నాయంటే, ఆనాటి ప్రభుత్వం ముంపు గ్రామాల ప్రజలతో ఎంత కర్కషంగా ప్రవర్తించిందో "జగమెరిగిన సత్యం". ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణం చేస్తున్నామని నిర్ణయం తీసుకునే ముందు ప్రజల అభిప్రాయాలను తెలుసుకొనే ప్రయత్నం చేయాలి. ప్యాకేజీలు, నష్టపరిహారం ఇవ్వడం అది వేరే సందర్భం. ప్రభుత్వం తలుచుకుంటే ఏదైనా చేయవచ్చని చెప్పడానికి మల్లన్న సాగర్ నిర్మాణం ఒక మంచి ఉదాహరణ. అప్పటి ముఖ్య మంత్రి, గజ్వేల్ శాసనసభ్యులు అయిన కేసీఆర్ ఇక్కడి రైతులను ప్రత్యక్షంగా కలిసే ప్రయత్నం దేవునికేఎరుక. వారి గోడును వినే ఇసుమంత ప్రయత్నం కూడా కేసీఆర్ చేయలేదు. ప్రభుత్వం అంటే ప్రజల సొమ్ముతో నడిచేది, పాలకులు ప్రజల జీతగాళ్లు ప్రాజెక్టుల నిర్మాణం జరిగి తమ ప్రాంతం సస్యశామలం అవుతుందంటే ఏ రైతు ఒప్పుకోకపోవడం ఉండదు. ప్యాకేజీలు, డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చాం అని చెప్పుకొనే గత ప్రభుత్వం నిర్వాసితులను ఎంత చక్కగా ఆదుకుందో అని చెప్పడానికి ముంపుకు గురైన వేములఘాట్ గ్రామ రైతు "మల్లా రెడ్డి" చావే నిలువుటద్దం. ఆయన చితి మంటల అరుపులే నేటి మల్లన్న సాగర్ నిర్మాణ ఆనవాళ్లు. అన్నం తినే సందర్భంలో కొద్ది వేడిగా తాకితే తట్టుకోలేని మన చేతులు స్వయంగా తన పెంకుటిల్లు కట్టెలను చితిగా పేర్చుకొని అందులో అగ్నికి ఆహుతి అయినా మల్లారెడ్డి చావు ఒక హృదయ విధారక సంఘటన. మానవత్వం ఉన్న వాళ్ళను చలించివేసే ఆనాటి ప్రభుత్వ హత్య అది. అలాంటి ఎందరో మల్లారెడ్డి లాంటి రైతుల చావుల పునాదుల మీద నిర్మాణం కాబడ్డదే మల్లన్న సాగర్ ప్రాజెక్టు. ప్రాజెక్టు లకు, భూసేకరణకు ప్రజలు రైతులు ఎన్నడూ వ్యతిరేకం కాదు. ప్రభుత్వం అంటే తల్లిలాంటిది. పాలకులు ఎప్పుడైనా పెద్దన్న పాత్ర పోషించాలి. భూమి కోల్పుతున్న రైతుల పట్ల ప్రభుత్వం ఉదారంగా వ్యవహరించాలి. వారి పట్ల గౌరవంగా నడుచుకోవాలి. గత ప్రభుత్వం ఇందులో ఏ ఒక్క పనిచేయలేదు. ప్యాకేజీలు ఇవ్వడం గొప్ప విషయం కాదు. ఎన్నో ఏళ్లుగా భూమిని నమ్ముకున్న రైతు భూమిని ప్రభుత్వానికి అప్పగించి, ప్రాంత అభివృద్ధిలో పాలుపంచుకోవడం గొప్ప విషయం. ప్రాజెక్టులను ప్రభుత్వాలు కట్టాలి, కట్టవల్సిందే కూడా, నిర్వాసితులకు ఇవ్వవలసిన పూర్తి పరిహారం చెల్లించాక ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలి. అప్పుడు ఊర్లు ఖాళీ చేయించాలి. కోర్టుల చుట్టూ తిరిగి నిర్వాసితులు తమ ప్యాకేజీలు తెచ్చుకొనే పరిస్థితులు గతంలో దాపురించాయి. కలెక్టర్లకే కోర్టులు శిక్షలు విధించడం, మొట్టి కాయలు వేసిన సందర్భాలు కోకొల్లలు. ఇప్పటికి మల్లన్నసాగర్ నిర్మాణం చేశామని చెప్పుకొనే బిఆర్ఎస్ కు ఇంకా ప్యాకేజీలు రానీ భూనిర్వాసితుల బాధలు వినపడవా, రాజకీయ లబ్దికోసమే మల్లన్నసాగర్ అంశాన్ని వాడుకొనే బిఆర్ఎస్ కు మా కష్టాలు కనపడవా అనే ప్రశ్న బాధితుల నుండి వినిపిస్తుంది. ప్రజాస్వామ్యంలో ప్రజలు, ప్రజాసంఘాల పాత్ర గొప్పది. గతంలో మల్లన్న సాగర్ నిర్మాణంలో భూమిని కోల్పోతున్న రైతుల పక్షాన నిలబడ్డ వారిపట్ల నాటి ప్రభుత్వం వింతగా ప్రవర్తించింది. మల్లన్న సాగర్ నిర్మాణం సిమెంట్, కాంక్రీట్ లతో కాదు 144సెక్షన్, నిర్బంధాలు, అణిచివేతలు, లాఠీ ఛార్జ్ లతో జరిగిందని ఈ సందర్భంలో చెప్పుకోక తప్పడం లేదు. రాత్రికి రాత్రే ఊర్లను ఖాళీ చేయించి ప్రజలను గొర్రెల్లాగా తరలించి, భూసేకరణ చేసి, ప్రజాసంఘాలను ఎత్తి లోపలవేసి, ఆనాటి ప్రభుత్వానికి కట్టు బానిసలుగా పనిచేసిన ఆనాటి పోలీసు శాఖ పూర్తి సహకారంతో ప్రాజెక్టు నిర్మాణం చేయడంలో నాటి ప్రభుత్వం సఫళీకృతం అయింది. ప్రజాస్వామ్య వాదులను జైలుకు పంపి పదేళ్లలో స్వేచ్ఛ, స్వాతంత్ర్య హక్కులకు భంగం కల్గించడంలో విజయం వైపుగా అడుగులు వేసింది. గతంలో ప్రజల గొంతుకగా ఉండేటటువంటి అన్ని పక్షాలను చిన్న చూపు చూసింది కేసీఆర్ ప్రభుత్వం. గత ప్రభుత్వం మార్క్సిస్ట్ భావాలున్న పార్టీలను దగ్గరికి కూడా రానివ్వలేదు. కేసీఆర్ ఒక్క అడుగు ముందుకు వేసి కమ్యూనిస్ట్ పార్టీలను "బిచ్చగాళ్ళకంటే" హీనంగా బహిరంగ సభలలో పోల్చడం తెలంగాణ సమాజం గమనించింది. సిపిఐ, సిపిఎం పార్టీలను తోకపార్టీలు అన్న కేసీఆర్ మునుగోడు ఉప ఎన్నికల్లో వారితో పొత్తు పెట్టుకోవటాన్ని కూడా ప్రజలు గమనించారు. ప్రజలు అమాయకులు అనుకుంటే అది పాలకుల అవివేకమే. ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ప్రజాసంఘాల విషయంలో వ్యవహరిస్తున్న తీరు అందరిని సంతృప్తి, సంతోష పరిచేలా ఉంది. లగచర్ల, దిలావర్ పూర్ లో జరిగిన అశాంతి, అసాంఘిక సంఘటనలను గమనించిన ఎర్రన్నలు ఆ ప్రాంతాలలో పర్యటించి, నివేదికను తయారు చేసి ప్రజల, రైతుల అభిప్రాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నంలో కృతకృతులయ్యారు. గతంలో ప్రజలకు దర్శనభాగ్యంకు కూడా సమయం ఇవ్వని నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటు ప్రతిపక్ష పార్టీలను కూడా కలవలేదు. అలాంటి పద్ధతికి చెక్ పెట్టి రేవంత్ రెడ్డి కమ్యూనిస్ట్ పార్టీలను కలవడమే కాదు, వారి నివేదికను పరిశీలించి లగచర్ల భూసేకరణ జీవోను వెనక్కి తీస్కోవడంతో పదేళ్ల పాటు స్వేచ్ఛ కొరవడిందనే సమస్యకు పరిష్కారం చూపి తెలంగాణ ప్రాంతాన్ని స్వేచ్ఛవాయువుల దిశగా నడపడంలో రేవంత్ రెడ్డి అనతి కాలంలోనే విజవంతం అయ్యారని చెప్పుకోవడానికి ముఖ్యమంత్రి కమ్యూనిస్ట్ పార్టీ ప్రతినిధులను కలిసిన ఈ పరిణామమే సూచికని సమాకాలీన రాజకీయాలను దగ్గరగా పరిశీలించే పరిశీలకులు చర్చించుకున్నారు. చట్ట సభలలో తమకున్న సభ్యుల సంఖ్యను బట్టి సమస్యలపై స్పందించే పార్టీలున్న నేటి సమకాలీన రాజకీయాల లో తమకు ఓట్లు, సీట్లు కాదు ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయమని పనిచేస్తున్న కమ్యూనిస్ట్ పార్టీలకు లగచర్ల వ్యవహారంలో పెద్దన్న పాత్ర పోషించిన తెలంగాణ సమాజం "రెడ్ సెల్యూట్" సమర్పిస్తుంది.

## జాతి, మతం, కులం, వర్గం అనే బేధాలు ఉండొద్దు..!

# సమాజంలో అన్ని మతాలను కులాలను గౌరవించాలి

**- రంజాన్, ఉగాది పర్వదినం సందర్భంగా పీస్ కమిటీ సమావేశంలో సిద్దిపేట ఏసీపీ మధు**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 24 (తెలంగాణ పత్రిక): జాతి, మతం, కులం, వర్గం అనే బేధాలు లేకుండా అందరూ కలిసిమెలిసిగా ఉండడం చాలా ముఖ్యమని సిద్దిపేట ఏసీపీ మధు తెలిపారు. రంజాన్, ఉగాది పర్వదిన పండుగల సందర్భంగా సిద్దిపేట ఏసీపీ మధు ఆధ్వర్యంలో సిద్దిపేట ఎన్జీవోస్ భవన్ లో పీస్ కమిటీ శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట ఏసిపి మధు, మాట్లాడుతూ భారతదేశ భిన్నత్వంలో ఏకత్వంగా ప్రణవిల్లుతుందని తెలిపారు. ఏదైనా సంఘటన జరిగితే మత పెద్దలు కుల పెద్దలు ముందుకు వచ్చి సమస్యను పరిష్కరించే విధంగా పలు చర్యలు చేపట్టాలని సూచించారు. మరియు ఏదైనా సంఘటన జరిగినప్పుడు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియపరచాలని సూచించారు. ఈ మధ్యకాలంలో ఏ చిన్న సంఘటన జరిగినా చాలామంది సోషల్ మీడియాల ద్వారా వైరల్ చేయడం జరుగుతుంది, అలాంటి పరిణామాలు సమాజానికి మంచిది కాదని సూచించారు. అన్ని మతాలను కులాలను గౌరవించుకుంటూ సమాజంలో ముందుకు వెళ్లడం చాలా ముఖ్యమని తెలిపారు. తప్పు చేసిన వారిని చట్టం తప్పకుండా శిక్షిస్తుందన్నారు. ముఖ్యంగా యువతతో తల్లిదండ్రులు పెద్దలు కమ్యూనికేషన్ సత్సంబంధాలు కలిగి ఉండాలని తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి సంఘటనలు జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. యువత ఆలోచన పెంచుకోవాలి ఆవేశాన్ని తుంచాలని తెలిపారు. మైండ్ సెట్ మంచిగా ఉంటే మంచి ఆలోచనలు వస్తాయని తెలిపారు. శాంతి భద్రతలు పటిష్టంగా ఉన్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ అభివృద్ధి సంక్షేమం గురించి పాటుపడాలన్నారు. సిద్దిపేట పట్టణ పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు హిందూ ముస్లింలు శాంతికాముకులని కొనియాడారు. సిద్దిపేట ఎన్నో రంగాలలో ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించవలసిన అవసరం ఉందన్నారు. సోషల్ మీడియాలో వచ్చే మంచిని స్వీకరించాలని చెడును త్రుంచివేయాలని తెలిపారు. సోషల్ మీడియా యువత భావజాలాలకు అనుకూలంగా తీసుకోవాలని సూచించారు. స్కూల్ లలో కాలేజీలలో సోషల్ మీడియా సైబర్ నేరాలు మరియు చట్టాల గురించి పోలీసులు, షీటీమ్ సిబ్బంది అధికారులు ప్రతిరోజూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బయట ఉండే యువతకు ప్రజలు ప్రజాప్రతినిధుల సహకారంతో సోషల్ మీడియా తదితర అంశాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. మతాలకు అతీతంగా బ్రతకడం మన సమాజ అభివృద్ధికి చాలా ముఖ్యమని తెలిపారు. సోషల్ మీడియాలో మతాలకు కులాలను రెచ్చగొట్టే విధంగా ఇతర మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎవరైనా పోస్టులు చేసినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అట్లాంటివి కుల పెద్దలైన మీ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు తెలియపరచాలని సూచించారు. సోషల్ మీడియాలో ఇతరులను వేధించే మరియు భావజాలాలను వక్రీకరించే యువతను కొంతమందిని గుర్తించడం జరిగిందని వారి తల్లిదండ్రుల సమక్షంలో వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఆదర్శవంతమైన సమాజాన్ని తయారు చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు ఇతర అధికారులు మరియు హిందూ ముస్లిం కుల పెద్దలు మాట్లాడుతూ సిద్దిపేట పట్టణం పరిసర ప్రాంతాల్లో హిందూ ముస్లింలు అన్ని పండుగలు కలిసి చేసుకుంటామని ఎవరికి ఏ



ఆపద వచ్చిన వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం మరియు ఆర్థిక సహాయం చేయడం ఒక అలవాటుగా ఉందని తెలిపారు. మతాలకు కులాలకు అతీతంగా బతకడం సిద్దిపేట పట్టణ ప్రజల ఆనవాయితని తెలిపారు. హిందూ ముస్లిం భాయి భాయి గా ఉంటూ ఎన్నో సమస్యలు పరిష్కరించుకోవడం జరిగిందన్నారు. ఒకరికొకరం గౌరవించుకుంటూ అన్నదమ్ముల వలె కలిసి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు వాసుదేవరావు, ఉపేందర్, విద్యాసాగర్, అయితే బాలరాజేశం, జనార్ధన్, బొమ్మల యాదగిరి, బైరి శంకర్, రాజారాం, ఎజాజ్ హైమద్, అత్తు ఇమామ్, జావిద్, ఖలీమ్, గౌస్ ఉద్దీన్, మొహిజ్, కృష్ణ కలేబ్, జెర్మియా, సైమాన్, మరియు తదితర కుల పెద్దలు మత పెద్దలు పాల్గొన్నారు.

## పట్టణంలో పర్యటించిన మున్సిపల్ కమిషనర్

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కనెక్షన్ కి అనుమతి తప్పనిసరి

**- చికెన్ వ్యర్థాలను నేరుగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీలో వేసినందుకు జరిమానా విధించిన కమిషనర్**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 24 (తెలంగాణ పత్రిక): పట్టణంలోని పలు ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ మంగళవారం పర్యటించారు. సిద్దిపేట పట్టణంలోని పాత మార్కెట్లో కూరగాయల విక్రయదారులతో మాట్లాడారు. ప్రతిరోజు తమ దుకాణాల వద్ద వెలువడే చెత్తను రోడ్డుపైన బహిరంగ ప్రాంతాల్లో వేయకూడదని సూచించారు. ప్రతిరోజు ఉదయాన్నే పాత మార్కెట్లోకి మున్సిపల్ వారి చెత్త వాహనం వస్తుందని అటు చెత్త వాహనానికి మాత్రమే కూరగాయల వ్యర్థాలను అందజేయాలని సూచించారు. కూరగాయల విక్రయదారులకు మరియు కూరగాయలు కొనుగోలు చేయుటకు వచ్చినటువంటి పట్టణ ప్రజల కొరకు ఏర్పాటు చేసినటువంటి పబ్లిక్ టాయిలెట్లు గత కొద్ది రోజులుగా అందుబాటులో లేవని కమిషనర్ దృష్టికి తీసుకురాగా వెంటనే అట్టి పబ్లిక్ టాయిలెట్ యొక్క నిర్వాహకుడు పిలిచి వెంటనే మూత్రశాలలను మరమ్మతులు చేయించి త్వరితగతిన తిరిగి ప్రజల సౌకర్యార్థం వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. 34 వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను సిబ్బందితో వెళ్లి పరిశీలించడం జరిగింది. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఛాంబర్ తెరిచి చూడగా అందులో ప్లాస్టిక్ కవర్లు, శానిటరీ ప్యాడ్స్ ఉండడం గమనించి చుట్టుపక్కల ప్రజలను పిలిచి ప్లాస్టిక్ కవర్లు, శానిటరీ ప్యాడ్స్ మున్సిపల్ చెత్త వాహనానికి అందజేయాలని ఎవరు కూడా బాత్రూంలో వేయకూడదని అలా చేయడం వలన ఛాంబర్ బ్లాక్ అయిపోయి నీటి సరఫరా ఆగిపోయి సమస్యలు తలెత్తుతాయని



అవగాహన కల్పించారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో సైతం వెలువడి కూరగాయల వ్యర్థాలను వేరు చేయాలని ఎవరైనా అట్టి వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేసినట్లయితే వారికి జరిమానా తప్పదన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో ఉన్నటువంటి శౌచాలయాలశ నిర్వహణను పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కి కూరగాయలు కొనుగోలు చేయుటకు ఎంతో మంది వస్తుంటారని కావున ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. 21 వ వార్డులో టిఫిన్ సెంటర్ భవనం యొక్క అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కనెక్షన్ మున్సిపల్ వారి అనుమతి లేకుండా తీసుకోవడం గమనించి... వారికి రూ.15వేల జరిమానా విధించాలని కమిషనర్ ఆదేశించారు. పట్టణంలో ఎక్కడైనా అనుమతులు లేకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కనెక్షన్ తీసుకున్నట్లయితే వారు తప్పనిసరిగా అనుమతులకు దరఖాస్తు చేసుకోవాలని దానికి సంబంధించిన రుసుము చెల్లించాలనీ లేనిపక్షంలో భారీ జరిమానాలు తప్పవన్నారు. మరియు కాంచిట్ చౌరస్తా వద్ద ఏ1 చికెన్ సెంటర్ వారు చికెన్ వ్యర్థాలను నేరుగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీలోకి వేస్తున్నారని గమనించి... వారికి రూ.1500 జరిమానా మరియు జమూన్ చికెన్ సెంటర్ వారికి రూ.1000 జరిమానా విధించడం జరిగింది.

## మండల వ్యాప్తంగా వివోఏల ముందస్తు అరెస్టు




నార్సింగి మార్చ్ 25 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండల వ్యాప్తంగా వివో ఏ లను పోలీసులు మంగళవారం ఉదయం ముందస్తు అరెస్టు చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా వెలుగు ప్రాజెక్ట్ లో విధులు నిర్వహిస్తున్న వివోఏలు మంగళవారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో తెల్లవారుజామునుండే వివోఏలను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా రామచంద్రం యాదవ్, సునీత మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా సమస్యల కోసం పోరాటం చేస్తున్న వారిని అక్రమ అరెస్టులు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు వివోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధు, బాబు, రామచంద్రం యాదవ్, సత్తయ్య, లావణ్య, శ్యామల, లావణ్య, మంగ, సునత, లక్ష్మీనరసింహ, విశాలాక్ష్మి, శివలక్ష్మి, రాణి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య, ఓక్లే కార్పొరేట్

# విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి




– ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కార్యదర్శి తాదూరు భరత్ కుమార్ డిమాండ్

చేర్యాల, మార్చి 25, (తెలంగాణ పత్రిక): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కార్యదర్శి తాదూరి భరత్ కుమార్ మాట్లాడుతూ చేర్యాల పట్టణంలో ఉన్న శ్రీ చైతన్య, ఓక్లే విద్యాసంస్థలు 2024- 2025 విద్యా సంవత్సరం పూర్తిగా అవ్వక ముందుకే నూతన సంవత్సరం అయినా 2025- 2026 సంవత్సరం అడ్మిషన్స్ చేస్తున్నారని, అట్లాగే విద్యార్థులకు ఇప్పటికి పుస్తకాలు అందిస్తున్నారని, అమ్మకానికి పెట్టరని తెలియజేశారు. అడ్వాన్స్ టెన్త్ క్లాసులు శ్రీ చైతన్య పాఠశాలలు ఇప్పటికే చెపుతున్నారని, వీటిపైన విద్యాశాఖ అధికారి నుండి ఎలాంటి స్పందన లేకుండా ఉంటున్నాడని తెలిపారు. గతంలో సందర్శించినా చూసి చూడనట్లు విద్యాసంస్థలపై ఉన్నారని వారు అన్నారు. నూతన సంవత్సరంకి సంబంధించిన పుస్తకాలు ఇప్పుడే తీసుకువచ్చి విద్యార్థులకు కొనుక్కోవాలని వారు విద్యార్థులని, విద్యార్థి తల్లిదండ్రులకు ఫోన్లు చేసి పుస్తకాలు తీసుకోవాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకొస్తున్నారని వారు అన్నారు. దీనిపైన విద్యాశాఖ అధికారి ఎంఈఓ ఓక్లే, శ్రీ చైతన్య విద్యాసంస్థలు తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాలల ముందు ధర్నాలు నిర్వహిస్తామని మేమే దగ్గర ఉండి పాఠశాలను సీజ్ చేపిస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు లెనిన్ అజయ్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ కిట్ల పంపిణీ చేసిన సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి



సదాశివపేట, మార్చ్ 25,(తెలంగాణ పత్రిక )సదాశివపేట మండలంలోని వెల్టూరు గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా కిట్లను పంపిణీ చేసిన సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ పండుగ ముస్లింలకు ఎంతో పవిత్రమైనదని రంజాన్ పండుగకు ముస్లింలకు తన వంతు సహాయంగా, తన సొంత డబ్బులతో రంజాన్ కిట్లను పంపిణీ చేయడం చాలా సంతోషకరమన్నారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలతో, అల్లాపై ఉండే తమ యొక్క భక్తి శ్రద్ధలను చూపుతారని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు షబ్బీర్, నైజాం, చోటు బిఆర్ఎస్ నాయకులు సత్యం, రవి, సుందర్, పాండు, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్పు, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్

# చేతుల మీదుగాలాప్టాప్ బహుకరణ

డోర్నకల్ మార్చి 25 (తెలంగాణ పత్రిక)సరస్వతీ పుత్రుడికి ప్రభుత్వ విప్పు, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రనాయక్ చేతుల మీదుగా రూ 80,000 వే లా విలువ గల లాప్టాప్ అందించారు. పూర్తి వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా తానంచర్ల రెవిన్యూ పరిధిలోని తొప్ల తండా కు చెందిన తేజవత్ నెహ్రూ నాయక్ రెండో కుమారుడైన శ్రీధర్ కుమార్ బీహార్ రాష్ట్రంలోనే పాట్నా జిల్లా కేంద్రంలో ఎన్ఐటి రెండో సంవత్సరం చదువుతున్నాడు. శ్రీధర్ కుమార్ కు గిరిజన సంక్షేమ శాఖ తరపున మంగళవారం హైదరాబాదులోనే రామచంద్రనాయక్,ఐటీడీఏ జెడి కొండలరావు లాప్టాప్ ను అందించారు. శ్రీధర్ కుమార్ ఒకటి నుంచి 10వ తరగతి వరకు వరంగల్ జిల్లా కేంద్రంలోని మామునూరులో ని ఏకశిలా పాఠశాలలో చదువుకొని టెన్ బై టెన్ గ్రేడింగ్ పాయింట్లు అంతేకాకుండా హనుమకొండలోనే ఏకశిలా కళాశాలలో ఇంటర్ సద్వి 1000 మార్కులకు 986 మార్కులు జై మెయిన్స్ లో ఉత్తమ ర్యాంకు సాధించి బీహార్ లోనే పాట్నాలో ఎన్ఐటిలో సీటు సాధించాడు. ఈ




సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన పుత్రుడైన శ్రీధర్ కుమార్ ,ఉన్నతంగా చదివి గిరిజనులకు మేలు చేయాలని ఆకాంక్షించారు.

## అనుమతులు లేని మూడు ఇసుక డంప్ యార్డ్ లు సీజ్

రామాయంపేట మార్చ్ 25 ( తెలంగాణ పత్రిక)రామాయంపేట మండల కేంద్రంలో మంగళవారం రోజున మైనింగ్ అధికారులు మూడు ఇసుక దంపు యార్డులను సీజ్ చేశారు. ఈ సందర్భంగా మండల అధికారి ఆర్ఐ,గౌసద్దీన్ మాట్లాడుతూ రామాయంపేట మండల కేంద్రంలో పర్మిషన్ లు లేకుండా విచ్చల విడిగా దంపు యార్డులు,నడుపుతున్నారని సోమవారం రోజున,కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణి,దరఖాస్తు రాగా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి మండల కేంద్రంలోని మూడు ఇసుక దంపు యార్డులను మైనింగ్ అధికారుల తో సీజ్ చేయించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మండల అధికారి ఆర్ఐ గౌసద్దీన్,మైనింగ్ మైన్స్ అసిస్టెంట్ అధికారి లక్ష్మీనారాయణ,ఏజీ మైన్స్ అధికారి మధు కుమార్, మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ వల్లూరు క్రాంతి

### పదిమంది వైద్యులకు షోకాజ్ నోటీసులు



తెలంగాణ పత్రిక మార్చ్ 25 సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ వల్లూరు క్రాంతిపదిమంది వైద్యులకు షోకాజ్ నోటీసులు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు. సిబ్బంది, వైద్యులు సమయపాలన పాటించాలి. అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు అవుతున్న సిబ్బంది ని కమిషనర్ కార్యాలయానికి సరెండర్. సంగారెడ్డి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆస్పత్రిలోని బయోమెట్రిక్ హాజరును పరిశీలించారు ఈ సందర్భంగా సుమారు పదిమంది వైద్యులు క్యాజువల్ లీవులు ఎక్కువగా తీసుకున్నట్లు , రోజువారీ విధులకు గైర్హాజరయినట్లు కలెక్టర్ గుర్తించారు. వారికి షోకాజ్ నోటీసులు జరీ చేయాలనీ, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ అనుమతి లేకుండా ఎక్కువ రోజులుగా విధులకు హాజరు గాని వైద్యాధికారులను డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ శాఖ కార్యాలయానికి సరెండర్ చేయాలని సూపరిండెంట్ను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రి లోని అన్ని వార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. సిబ్బంది ఉదయం 9:15 వరకు విధులకు హాజరుకావాలని, ప్రతి రోజు సిబ్బంది వైద్యుల హాజరును పరిశీలించాలని ఆసుపత్రి సూపరిండెంట్ ను ఆదేశించారు.వైద్యులు, సిబ్బంది తమ విధులు, బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ఆస్పత్రి కి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఆస్పత్రిలో రోగులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని సూచించారు. సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి లో రోగుల సహాయయకులకు కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు ఉపయోగించి నిర్మించే ప్రత్యేక వసతి భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించారు . ఆసుపత్రికి వచ్చే రోగులకు తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి చేపట్టాల్సిన మార్పుల పై కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రోగులతో మాట్లాడారు. రోగులకు ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇన్ పేషెంట్ గా చేరిన వారికి అందిస్తున్న భోజనం, పాలు, బ్రెడ్ ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. రోగులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలని సిబ్బందికి ఆదేశించారు . అనంతరం ఆసుపత్రిలోని ఫిజియోథెరపీ కేంద్రాన్ని,దంతవైద్య విభగాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఫిజియోథెరపీ కేంద్రంలో అవసరమైన పరికరాలను ఏర్పాటు కు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో ప్రతి ఉద్యోగి తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ అనిల్ కుమార్ వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కూలీలతో వెళ్తున్న ట్రాలీ బోల్తా పదిమందికి తీవ్ర గాయాలు

### క్షత గాత్రులను పరామర్శించిన జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు,తేళ్ళ వెంకటరెడ్డి





కొత్తగూడెం ఆర్ సి మార్చి 25 (తెలంగాణ పత్రిక ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం (బేతాళపాడు) గ్రామంలో ఉదయం బేతాళపాడు బ్రిడ్జి వద్ద కూలి పనికి వెళ్తున్నా గ్రామస్తులు సుమారు 30 మంది ఆటో ట్రాలీ ప్రయాణిస్తున్నారు. అట్టి ట్రాలీ పల్టీ కొట్టి బ్రిడ్జి మీద నుంచి కింద పడిపోయింది క్షతగాత్రులందరినీ కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా కొంతమంది పరిస్థితి విషమంగా ఉండడం, చేతులు విరగడం,

స్వల్ప గాయాలు కావడంతో విషయం స్థానిక,వైరా నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు మాలోతు రాందాస్ నాయక్ కి,సమాచారం అందించిన వెంటనే కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లకి ఫోన్ చేసి మెరుగైన వైద్యం అందించవలసిందిగా కోరడం జరిగింది, స్థానిక పెద్దలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు లేళ్ళ వెంకటరెడ్డి, జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, క్షతగాత్రులు దగ్గరకు చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు,ఒబిసి మండల అధ్యక్షులు ఆర్కే నాయుడు ,మెంతుల కృష్ణ, మిరియాల కిరణ్ కుమార్, లక్ష్మీనారాయణ, చలమల నరసింహారావు, గూగులోతు రాంబాబు,మహేష్, మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్, బొడ్డు మల్లికార్జున్, పుప్పాల నరసింహారావు,కోరం నానయ్య, గూగుల్ బాసి, మల్లికార్జున్, గ్రామస్తులు, పెద్దలు, తదితరులు, పాల్గొన్నారు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాస పథకం సద్వినియోగం చేసుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు



కొండపాక, మార్చి 25, (తెలంగాణ పత్రిక): నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసవి లింగారావు పిలుపునిచ్చారు. గజ్వేల్ నియోజకవర్గం పరిధిలోని కొండపాక మండలం దుద్దెడ ఎక్స్ రోడ్డులో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువత రాజీవ్ యువవికాసపథకం కొండపాక మండలం ప్రజలు స్వాధీనం చేసుకోవాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువకులకు ఉపాధి కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకము అర్హులైన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల సంక్షేమ కోసము పనిచేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. చివరి తేదీ 5 ఏప్రిల్ లోపు మీసేవ దగ్గరికి వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

## కొత్తగూడెం పట్టణంలో జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలను కేటాయించాలి

### వంట వార్పు కార్యక్రమానికి సంఘీభావం తెలిపిన,సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కేసాబీర్ పాషా



కొత్తగూడెం ఆర్ సి మార్చి 25 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని. బస్టాండ్ ప్రాంతంలో. ఐదు రోజులు బట్టి జరుగుతున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని. ఐదవ రోజు వంట వార్పు కార్యక్రమానికి. హాజరై. మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులందరికీ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తో మాట్లాడి ఇళ్ల స్థలాలను వారికి కేటాయిస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, జిల్లా కార్యవర్గ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు, దుగ్గిరాశి వెంకన్న,మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ జములయ్య, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గెద్దాడ నగేష్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, భూక్య శ్రీనివాస్, యూసఫ్, ధర్మ రావు, చారి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు పిడుగు శ్రీనివాస్,సుధాకర్, సిపిఐ నాయకులు అజీజ్,అజయ్, సిపిఐ జిల్లా ఆఫీస్ కార్యదర్శి సుధాకర్, సిపిఐ పట్టణ నాయకులు బ్యాండ్ దుర్గా, పలువురు సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం

### - గజ్వేల్ పోలీస్ ఇన్స్పెక్టర్ బానోతు సైదా

### -ప్రగతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




గజ్వేల్ రూరల్, మార్చి 25, (తెలంగాణ పత్రిక ): చలివేంద్రం ఏర్పాటుచేయడం అభినందనీయమని గజ్వేల్ పోలీస్ ఇన్స్పెక్టర్ బానోతు సైదా పేర్కొన్నారు. వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆభినందయమని ఆయన అన్నారు. మంగళవారం ధర్మారెడ్డిపల్లిలో అదే గ్రామానికి చెందిన ప్రగతి యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సీఐ సైదా, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింహులుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో బాటసారులు దాహార్తిని తీర్చేందుకు ముందుకు రావడం అభినందనీయమని, ఎండల తీవ్రత రోజు రోజుకూ పెరిగిపోతున్నదని, నిత్యం పరిసర గ్రామాల నుంచి వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలి వేంద్రాలు ఎంతగానో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. యువత చెడు అలవాట్లకు పోకుండా గ్రామభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని వారు సూచించారు. అందరూ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇలాంటి ఎన్నో గ్రామభివృద్ధికి ఉపయోగపడే సామాజిక కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్న ప్రగతి యూత్ అసోసియేషన్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి యూత్ అసోసియేషన్ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు : ఎస్సై రాజ్ కుమార్



పినపాక, మార్చి 25(తెలంగాణ పత్రిక) ప్రజలు ఎవరైనా ఆన్లైన్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఏడూళ్ళ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ తెలిపారు. ప్రస్తుతం ఐపీఎల్ క్రికెట్ మొదలైన సందర్భంలో ఎవరైనా ఆన్లైన్ బెట్టింగ్ లకు, అలాగే ఇతరత్రా ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లను డౌన్లోడ్ చేసినట్టు వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. ముఖ్యంగా యువతే ఎక్కువ సంఖ్యలో ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లను వాడి వారి ప్రాణాల సైతం పోగొట్టుకున్న ఉదంతాలను రోజువారిగా చాలా చూస్తూనే ఉన్నాం అని వారన్నారు. అలాంటి పరిస్థితులు రాకుండా ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు పరిమితిని మించి డబ్బులను ఇవ్వకూడదని అలాగే పిల్లలు సెల్ ఫోన్ల లో ఏం చేస్తున్నారు అనే విషయాన్ని ఎప్పటికప్పుడు గమనించాలని కోరారు. ఆన్లైన్ బెట్టింగుల వల్ల యువత మానసికంగా ఆర్థికంగా దెబ్బతింటున్నారని వారన్నారు. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా పిల్లలపై తల్లిదండ్రులు నిఘాను పెట్టాలని సూచించారు. ఎవరైనా తమతమ సెల్ ఫోన్ లలో ఆన్లైన్ బెట్టింగులకు సంబంధించిన యాప్ లను డౌన్లోడ్ చేసినట్టయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ ఆన్లైన్ బెట్టింగులను ప్రోత్సహించే వారిని గానీ వాడుతున్న వారి వివరాలను డయల్ 100 కు గానీ స్థానిక పోలీస్ స్టేషన్ గాని వెల్లడించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఏడూళ్ళ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ తెలిపారు.

## అక్రమాలను దాచిపెట్టే ప్రయత్నం మానాలి... అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

### -ఏ ఏ ఎస్ భద్రాద్రి జిల్లా ఇంచార్జ్ బొడికల ప్రేమ దయాళ్

కొత్తగూడెం టౌన్ మార్చ్ 25 ( తెలంగాణ పత్రిక) సింగరేణి పలు ప్రభుత్వ శాఖలలో సమాచార హక్కు చట్టం అమలు విషయంలో అధికారులు అవలంభిస్తున్న తీరుపై సమాచార హక్కు సాధన స్రవంతి సంస్థ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బండ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆజాద్ అదికార్ సేన పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్, ఆర్టిఐ ఆక్టివిస్ట్ బోడికల ప్రేమ దయాళ్ సమావేశం ఏర్పాటు చేసి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సింగరేణి సంస్థలో నెలకొన్న అవినీతి, అక్రమాలపై అదే విధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పౌర సమాచార అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరు పలు సమస్యల పరిష్కారం దిశగా బొడికల ప్రేమ్ దయాళ్ గళం విప్పారు. అధికారులు ఇష్టరీతిగా ఒక విభాగానికి సంబంధించిన సమాచారన్ని కోరగా పూర్తి స్థాయిలో దరఖాస్తులను పరిశీలించకుండా మరొక విభాగానికి పంపి సమాచారం దాచి పెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పలు కీలక శాఖలకు సంబంధించిన సమాచారాన్ని ఇవ్వకపోవడం వెనక అనేక అనుమానాలకు తావిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులకు, ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా, పారదర్శకత లోపించే విధంగా బాధ్యత రాహిత్యగా సింగరేణి అధికారుల వ్యవహార శైలిపై అసహనం వ్యక్తం చేశారు. పబ్లిక్ డొమైన్ లో ఉండాల్సిన సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచకుండా, సెక్షన్ 8(1)జే, సెక్షన్ 7(1) చూపుతూ సమాచారాన్ని దాటవేసే ధోరణిలో ప్రజా సమాచార అధికారులు వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా ఖండించారు. అధికారుల తీరు మార్చుకోక పోతే న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ఇక నైనా అధికారులు తమ తీరు మార్చుకోవాలని సూచించారు. సింగరేణి అధికారుల తీరుపై సంస్థ సిఎన్ఎండీ బలరాం ను కలిసి వివరిస్తానని తెలిపారు. ప్రభుత్వ శాఖలలో ప్రజా సమాచార అధికారుల తీరుపై జిల్లా కలెక్టర్ కు తెలియజేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసాలు మురళీ మోహన్, గండ్ర జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## జూలూరుపాడు యాక్సిడెంట్ బాధితులకు సరైన వైద్యం అందించాలి

### హాస్పిటల్లో క్షతగాత్రులను పరామర్శించిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బృందం



కొత్తగూడెం టౌన్ మార్చి 25 ( తెలంగాణ పత్రిక):ఈరోజు ఉదయం జూలూరుపాడు మండలం బేతాళ పాడు గ్రామపంచాయతీ చీపురుగూడెం గ్రామానికి చెందిన 30 మంది రోజువారికూలీలు మొక్కజొన్న కోయుటకు ఏన్కూరు వెళుతుంటే బొలోరో టైరు పేలి అదుపుతప్పి వాగులో పడి 30 మంది కాళ్లు చేతులు విరిగాయి.అందులో నలుగురికి సీరియస్ గా ఉంటే వరంగల్ తీసుకెళ్లారు.ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించి డాక్టర్ లను వారి పరిస్థితిపై తెలుసుకొని సరైన వైద్యం అందించే విధంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బృందం దగ్గరుండి చూసింది. అనంతరం సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ కూలీలంతా రెక్కాడితే డొక్కాడని వారు వీళ్లు పనికి పోతూనే కుటుంబ పోషణ జరుగుతుందని కావున ఈ కుటుంబాలకు ప్రభుత్వాలు ఆర్థికంగా ఆదుకోవాలని సరైన వైద్య కల్పించాలని ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని మంచి ఆసుపత్రికి చేర్పించి వైద్య ఖర్చులు భరించాలని వారు అన్నారు.ప్రభుత్వం ఈ కూలీలను ఆ కుటుంబాలను ఆదుకునే విధంగా సహాయ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.హాస్పిటల్ వద్ద ఉన్న వారి కుటుంబాలను క్షతగాత్రులను పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జూలూరుపాడు మండల కార్యదర్శి వల్లోజి రమేష్, మండల నాయకులు కిషన్,పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రణయ్, జిల్లా నాయకులు రఘు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లుతో సమన్యాయం:కాంగ్రెస్



కొండపాక, మార్చి 25, (తెలంగాణ పత్రిక): ఎస్సీ వర్గీకరణ బిల్లుతో ఎస్సీ కులాలకు సమన్యాయం చేకూరుతుందని కొండపాక మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ము మల్లికార్జున మాదిగ పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ నియోజకవర్గం పరిధిలోని కొండపాక మండలలోని దుద్దెడ గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం దశాబ్దాలుగా నలుగుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదించడం ప్రజలకు ఆకాంక్షాల ను నెరవేర్చడం చారిత్రాత్మకం అన్నారు. ప్రజా సంక్షేమ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల ఆశలు నెరవేర్చిన మంత్రి దామోదర్ రాజనర్సింహకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.

## ఉపాధి హామీ క్షేత్రస్థాయిలో పరిశీలన



కొండపాక, మార్చి 25, (తెలంగాణ పత్రిక):కొండపాక మండల పరిధిలోని జాప్తినాచారం గ్రామంలో ఉపాధి హామీ కార్మికులు చేస్తున్న పని వద్దకు ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఐఎన్టియుసి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్ లు వెళ్లి చేస్తున్న పనికి డబ్బులు పడుతున్నాయా లేవా అని వారితో మాట్లాడి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకవస్తే వాటిని ఉన్నత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఎండలు తీవ్రంగా ఉండడం వళ్ళ కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొండపాక మండల ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఐఎన్టియుసీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్, మహేందర్, కనకయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## విట్టల్ రెడ్డి ని పరామర్శించిన టీఎస్ఎస్ సీసీడీసీ (ఎస్సి కార్పొరేషన్) మాజీ చెర్మెన్ వై నరోత్తం



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చ్ 25)జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలం ఖలీల్ పూర్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు విఠల్ రెడ్డి భార్య ఇటీవల తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి చికిత్సపొంది ఆరోగ్యంతో కోలుకున్న విషయం తెలిసి టిఎస్ఎస్ సిసిడిసి (ఎస్సి కార్పొరేషన్) మాజీ చెర్మెన్ వై.నరోత్తం వారి ఇంటికి వెళ్ళి వారిని పరామర్శించి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో రాంరెడ్డి వీరారెడ్డి మాజీ ఉప సర్పంచ్ బాల్ రాజ్ పూర్ణచందర్ అంజయ్య ధన్ రాజ్ చెంగల్ జైపాల్ దిలీప్ తదితరులు ఉన్నారు

## మహిళా రైతులకు సబ్సిడీపై యంత్ర పరికరాలు

వెల్దుర్తి, మార్చి 25, (తెలంగాణ పత్రిక ):రాష్ట్రీయ కృషి వికాస యోజన, సబ్మిషన్ అగ్రికల్చర్ మేకనైజేషన్ లో భాగంగా మహిళా రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని వెల్దుర్తి మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ రాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగులకు మహిళా రైతులకు 50 శాతం, ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీపై యంత్ర పరికరాలు అందజేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ట్రావెల్ బస్సు ఢీకొని మహిళ మృతి

వెల్దుర్తి, మార్చి 25, (తెలంగాణ పత్రిక):ఓ మహిళ ప్రయాణికురాలు రైలు దిగి 44వ హైవేరోడ్డు దాటుతుండగా ట్రావెల్ బస్సు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందిన సంఘట మాసాయిపేట మండలం స్టేషన్ మాసాయిపేట్ గ్రామ సమీపంలో మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం కొట్టాల గ్రామానికి చెందిన బోదాసు సాయవ్వ(42) స్టేషన్ మాసాయిపేట్ రైల్వే స్టేషన్ లో రైలు దిగి జాతీయ రహదారి రోడ్డును దాటుతుండగా హైదరాబాద్ నుండి నిజామాబాద్ వెళుతున్న ఆరెంజ్ ట్రావెల్ బస్సు ఢీకొని సాయవ్వ అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికులు చేగుంట పోలీసులకు సమాచారం అందించడంతో వారు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని తూప్రాన్ ప్రభుత్వ మార్చురికి తరలించారు.



### జర్నలిస్టులకు ఉచితంగా

# ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలి

**- జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి- అవసరమైతే జర్నలిస్టులతో కలిసి స్థలాన్ని ఆక్రమిస్తాం -సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు జర్నలిస్టుల వంటా వార్పు కార్యక్రమానికి సంఘీభావం తెలిపిన సిపిఎం**

కొత్తగూడెం టౌన్ మార్చి 25 ( తెలంగాణ పత్రిక) జర్నలిస్టులకు ఎటువంటి షరతులు లేకుండా పూర్తిగా ఉచితంగానే ఇండ్ల స్థలం ఇచ్చి,ఇల్లు నిర్మించి ఇవ్వాలని,అవసరమైతే జర్నలిస్టులతో కలిసి స్థలాన్ని ఆక్రమిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. ఇళ్ల స్థలాలు కేటాయించాలని నిరసన కార్యక్రమాలలో భాగంగా వంటా వార్పు కార్యక్రమం నిర్వహిస్తున్న జర్నలిస్టుల టెంటు వద్దకు సిపిఎం నేతలు వెళ్లి సంఘీభావం తెలిపారు. అనంతరం మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు ఉచితంగా వేలాది ఎకరాలు ఇస్తున్నాయి. కానీ, ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోగా ఇచ్చిన స్థలాన్ని కూడా కేటాయించడం లో మీనమేషాలు లెక్కిస్తుందని అన్నారు. వారికి కేటాయించిన స్థలంలో జర్నలిస్టులు ఇలా రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేయడం దురదృష్టకరం అని అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా ఈ రోజు న్యాయమైన డిమాండు కోరుతుంటే పట్టించుకోకపోవడం పై ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని, లేని పక్షంలో జర్నలిస్టులతో కలిసి స్థలాన్ని అక్రమిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం పరిశ్రమలకు,మంత్రులు,బాబాలకు రూపాయి,రెండు రూపాయలకే ప్రభుత్వ



స్థలాలు ఇస్తూ,సమాజం కోసం పని చేస్తున్న జర్నలిస్టులకు మాత్రం కోట్ల రూపాయలు వెచ్చించి స్థలాలు కొనుక్కోవాలని చెప్పడం అన్యాయమని అన్నారు. భవిష్యత్తులో జర్నలిస్ట లు చేపట్టబోయే ప్రతీ కార్యక్రమానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలిపిన వారిలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మాచారి లిక్కి బాలరాజు , అన్నవరపు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ, భూక్యా రమేష్,కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల

# మంజూరికి కృషి జరుగుతోంది

**- సంఘాలకతీతంగా అర్హులైనవారందరికి న్యాయం చేస్తాం- సాంకేతిక సమస్యను అధిగమించేందుకు ప్రతినిధిబృందంగా రాష్ట పెద్దలను కలుద్దాం- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

కొత్తగూడెం టౌన్ మార్చి 25( తెలంగాణ పత్రిక) జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల మంజూరికి స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కృషి చేస్తున్నారని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ఇండ్లస్థలాలు మంజూరు చేయాలని కోరుతూ పాత కలెక్టరేట్ కార్యాలయం సమీపంలో జర్నలిస్టులు చేపట్టిన వంటా వార్పు నిరసన శిభిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్బంగా సాబీర్ పాషా మాట్లాడుతూ జర్నలిస్టుగా పనిచేసిన కూనంనేని వారి ఇబ్బందులేంటో తెలుసని గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. సంఘాలకతీతంగా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే స్థలాన్ని గుర్తించడం జరిగిందని తెలిపారు. స్థలాల కేటాయింపులో సాంకేతిక సమస్యలుంటే ప్రతినిధిబృందంగా కూనంనేని నేతృత్వంలో ప్రతినిధి రాష్ట్ర పెద్దలకు కలిసి పరిష్కరించుకుందామన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు దుర్గరాసి



వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, గెద్దాడు నగేష్, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీనివాస్, పట్టణ నాయకులు మాచర్ల శ్రీనివాస్, కె ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, పి సత్యనారాయణాచారి, నేరెళ్ల శ్రీనివాస్, దుర్గ, సియాద్రి నాగేశ్వర్ రావు, అజీజ్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## వేర్పుల.లాలు(లాల్ పాండు)ను పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 25): ఎదులాపురం మున్సిపాలిటీ, ఎదులాపురం కి చెందిన లాలు(లాల్ పాండు) ఇటీవల అనారోగ్యం తో హాస్పిటల్ లో చికిత్స చేయించుకొని వారి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే వారి ఇంటికి వెళ్లి వారినీ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 3000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ధైర్యంగా ఉండాలని వారికి కాంగ్రెస్ పార్టీ ఏళ్ల వేళలా అండగా ఉంటుందని మనోధైర్యం చెప్పి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కందుకూరు. వెంకట నారాయణ, ఉపేందర్, కళ్లెం. శేశిరెడ్డి ,రమేష్,సురేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు



### ఫలించిన ఎంపీ వద్దిరాజు కృషి..

# తెరుచుకున్న ఖమ్మం మధ్య గేటు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చ్ 25): దీర్ఘకాలంగా మూత పడ్డ ఖమ్మం రైల్వే మధ్య గేటు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర చొరవతో ఎట్టకేలకు తెరుచుకుంది. మంగళవారం నుంచి పూర్తి స్థాయిలో రాకపోకలను పునరుద్ధరించడంతో గాంధీ చౌక్, కమాన్ బజార్ వ్యాపారులు హర్షం వ్యక్తం చేశారు. ఖమ్మం రైల్వే స్టేషన్ లో మూడో ప్లాట్ ఫాం విస్తరణ పనులు జరుగుతున్న దృష్ట్యా మధ్య గేటును అధికారులు మూసివేశారు. దాదాపు 4 నెలల పాటు ఈ గేటు మూతపడటంతో.. గాంధీ చౌక్, కమాన్ బజార్ మధ్య వ్యాపార లావాదేవీలు మందగించాయి. ఈ రెండు ప్రాంతాల మధ్య సరుకు రవాణా కు సైతం స్థబ్దత ఏర్పడింది. గేటు మూసివేతతో తాము పడుతున్న ఇబ్బందులను ఇరు ప్రాంతాల వ్యాపారులు ఎంపీ రవిచంద్ర దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన పార్లమెంట్ సమావేశాల్లో ఈ అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించడమే కాకుండా.. రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ దృష్టికి కూడా తీసుకెళ్లారు. మధ్య గేటు వద్ద బ్రిడ్జి నిర్మించాల్సిన ఆవశ్యకతపై ఆయనతో చర్చించారు. ఈ సందర్భంగా వినతి పత్రం కూడా అందజేశారు. వద్దిరాజు వినతికి స్పందించిన రైల్వే మంత్రి మధ్య గేటు ప్రాంతంలో అండర్ పాస్ మంజూరు కు సాధ్యాసాధ్యలను పరిశీలించాలని ఉన్నతాధికారులకు అక్కడినుంచి ఆదేశాలు ఇచ్చారు. అప్పటి వరకు మూసి ఉన్న గేటు తెరిపించు, రాకపోకలు పునరుద్దరించాలని ఎంపీ రవిచంద్ర చేసిన విజ్ఞప్తి కి స్పందించి అధికారులు పనులు వేగవంతం చేశారు. ఎట్టకేలకు మధ్య గేటును సోమవారం రాత్రి ప్రయోగాత్మకంగా తెరిచి, మంగళవారం నుంచి పూర్తిగా రాకపోకలు పునరుద్దరించారు. తమ సమస్య పట్ల స్పందించి రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన ఎంపీ రవిచంద్ర కు గాంధీ చౌక్, కమాన్ బజార్ వ్యాపారులు కృతజ్ఞతలు తెలిపారు.

## నేటి పాలకుల చేతిలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తం. జనసేన ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ మిరియాల రామకృష్ణ.

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చ్ 25): ఖమ్మం : పాలకులు మారుతున్న , విద్యార్థుల భవిష్యత్తు మాత్రం మారట్లేదు . ఎందుకు విద్యా వ్యవస్థ పై ఇంతటి చిన్న చూపు . నేటి భావి , భారత పౌరుల భవిష్యత్త నిర్ణయించేది విద్యా వ్యవస్థ . అలాంటి వ్యవస్థను పేపర్ లీకేజీలతో నాశనం చేస్తూ వారి భవిష్యత్తు పై ఆటలాడుతూ వారి ఉజ్వల భవిష్యత్తును పాలకుల చేతులలో అస్తవ్యస్తం చేస్తున్నారు . నేడు తెలంగాణలో జరుగుతున్న ఎస్ ఎస్ ఎస్సి బోర్డు పరీక్ష విధానంలో పేపర్ లీకేజ్ తో స్పష్టంగా కనబడుతుందని అన్నారు . బహుశా పదో తరగతి విద్యార్థులకు ఓటు



హక్కు లేకపోవడం ఇందుకు కారణమా , వారు ప్రశ్నించలేరని ధైర్యమా , గత పాలకులలో ఇలాంటి సంఘటన వల్లే వారికి ప్రజలు ఎలాంటి తీర్పు ఇచ్చారో ఒకసారి గమనించగలరని పేర్కొన్నారు . రేపు అదే తీర్పు మీ ప్రభుత్వానికి కూడా రావచ్చు ఇప్పటికైనా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకునే బాధ్యత ప్రభుత్వం పై ఉంది . ఇలాంటి సంఘటనలపై సమగ్ర విచారణ జరిపి , ఇందుకు కారకులైన వారిపై కేసు నమోదు చేసి , కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాం అన్నారు .

## గుంపుల,రాంబాబు, (రజక) దశదినకర్మలో, పాల్గొన్న రజక ఉత్తిదారుల సంఘం.జిల్లా, అధ్యక్షులు ముదిగొండ. రాంబాబు



కొత్తగూడెం ఆర్ సి మార్చి 25 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. సారపాక గ్రామానికి చెందిన పోలీస్, గుంపుల రాంబాబు (రజక ) దశ దినకర్మలో పాల్గొని వారి కుమారుడు గుంపుల రవితేజ ను పరామర్శించి,, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ,, మీ కుటుంబానికి మేము ఎల్లవేళలా సంఘంగా అండగా ఉంటామని ధైర్యం చెప్పడం జరిగింది,కార్యక్రమంలో. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముదిగొండ రాంబాబు చిటికెన, ముసలయ్య, మరియు జిల్లా కమిటీ సభ్యుల,సోషల్ మీడియా ఇంచార్జ్ కంచర్ల శ్రీనివాస్, దురిశెట్టి నాగేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు.

## చెడిపోయిన చేతి పంపుల మరమ్మత్తులకు శ్రీకారం



కల్లూరు, మార్చి 25 (తెలంగాణ పత్రిక)కల్లూరు గ్రామపంచాయతీలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామంలో చెడిపోయిన చేతి పంపులు మరమ్మత్తుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్బంగా మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర ఉన్న బోరు చెడిపోగా దాని స్థానంలో కొత్త మోటర్ కొనుగోలు చేసి బిగించారు. అలాగే పెద్ద చెరువు నుండి ఫిల్టర్ బెడ్లలోకి వచ్చే క్రమంలో ఉన్న పైపులైన్ లీకేజీలు అరికట్టడం జరిగిందని పంచాయతీ ఈవో నంది శెట్టి నాగేశ్వరరావు తెలిపారు.

## పత్తిపాటి వినోద్ కు నివాళు లర్పించిన మట్టా దయానంద్



సత్తుపల్లి, మార్చి 25 (తెలంగాణ పత్రిక):సత్తుపల్లి మండలం, కిష్టారం గ్రామంలో రోడ్డు ప్రమాదం లో మరణించిన పత్తిపాటి వినోద్ పార్దివదేహాన్నిమంగళవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో సందర్శించి, నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మండల, పట్టణ, కిష్టారం గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చలివేంద్రాలను ప్రారంభించిన మట్టా దయానంద్



సత్తుపల్లి, మార్చి 25 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సత్తుపల్లి పాత సెంటర్ ఎస్ఐ, ఏడిబి బ్యాంక్ ముందు మరియు సత్తుపల్లి బస్టాండ్ రింగ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను మంగళవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ మరియు సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్ నరసింహారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, ఇమ్మనేని ప్రసాద్ రావు, దొడ్డా శ్రీనివాస్ రావు, కమల్ పాషా, పింగిలి సామేలు, సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్ మరియుసత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## అసెంబ్లీలో కల్లూరును మున్సిపాలిటీ గా ప్రకటన చేయడం పట్ల హర్షం

కల్లూరు, మార్చి 25 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి నియోజకవర్గంలోని కల్లూరు మేజర్ గ్రామ పంచాయతీని మున్సిపాలిటీ గా మారుస్తూ మంగళవారం అసెంబ్లీలో గౌరవ మంత్రి, ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా కల్లూరు మండల ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కల్లూరును మున్సిపాలిటీ గా మార్చేందుకు ప్రత్యేక చొరవ చూపిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, తుమ్మల నాగేశ్వరరావుకి, కల్లూరును కొత్త మున్సిపాలిటీగా మారుస్తూ ప్రత్యేక చొరవ తీసుకున్న సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కు కల్లూరు మండల ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## ఐకేపీ గ్రామదీపికల అరెస్టు అప్రజాస్వామికం:మల్లూరు చంద్రశేఖర్(సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు)



వేంసూరు,మార్చి25, (తెలంగాణ పత్రిక):–మంగళవారం ఐకేపీ గ్రామ దీపికలకు(వి.ఓ.ఏ లు) కనీస వేతనాలు నేరుగా సెర్ఫ్ ద్వారా ఇవ్వాలని కోరుతూ సీఐటీయూ తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తుగా బుధవారం ఉదయం వేంసూరు పోలీసులు గ్రామదీపికలను అరెస్టు చేశారు.అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, అరెస్టులు అప్రజాస్వామికమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.అరెస్టయిన వారిలో వి.శృంగారం,అల్లి మల్లీశ్వరి, కిన్నెర సుగుణ,కలపాల భవాని లు వున్నారు.

## ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం సందర్బంగా ఇఫ్తార్ అందించిన కోనేరు చిన్ని



కొత్తగూడెం టౌన్ మార్చి 25 ( తెలంగాణ పత్రిక) ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం సందర్బంగా కొత్తగూడెం రైల్వే స్టేషన్ జామ మజీద్ లో ఇఫ్తార్ అందించి,ముస్లిం సోదరులతో కలిసి ప్రార్ధన లో పాల్గోని,పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియచేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ(చిన్ని) ఈ సందర్భంగా చిన్ని మాట్లాడుతూ కోనేరు కుటుంబానికి మొదటి నుండి ముస్లిం సోదరులు చాలా దగ్గరగా,అండగా ఉంటున్నారు.అదే విధంగా జామా మసీద్ అభివృద్ధికి కృషి చేస్తామని ముస్లిం సోదరులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో కంచర్ల చంద్రశేఖర్, కొత్తగూడెం క్లబ్ సెక్రెటరీ కోనేరు పూర్ణచంద్రరావు,జిల్లా నాయకులు ఆర్ల మురళి,ఎస్.కె మసూద్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రవి రాంబాబు,గూగుల్ కృష్ణ, రవి గౌడ్,సిరాజ్, యాకూబ్,ముస్లిం సోదరులు,పార్టీ కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొనడం జరిగింది

## ముస్లిం ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటాం తుంబురు దయాకర్ రెడ్డి



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 25): రామన్నపేట కి సంబంధించిన ముస్లిం ఖబరస్తాన్ లో నీటి సౌకర్యం లేక చాలా ఇబ్బంది పడటం జరిగింది గతంలో ప్రస్తుతం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవతో మన తుంబురు దయాకర్ రెడ్డి మున్సిపాలిటీ సిబ్బందికి చెప్పి వెంటనే హ్యాండ్ బోరింగ్ ఇప్పించడం జరిగింది. ఎన్నో సంవత్సరాల నుండి ఖబరస్థాన్లో నీళ్ల కోసం ఇబ్బంది పడుతున్న ముస్లిం ప్రజలకు ఈరోజు ఆ బాధ లేకుండా చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి మరియు తుంబురు దయాకర్ రెడ్డి కి ముస్లిం ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

## బాల్య మిత్రుడికి చేయూత...



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 25 మార్చ్ ( తెలంగాణ పత్రిక) ఎల్లంపేట గ్రామానికి చెందిన బత్తెం శ్రీను–చంద్రకళ దంపతుల కుమారుడు బత్తెం అజయ్ వయస్సు 22 ఇటీవల విద్యుత్ ఘాతానికి గురై మరణించడం జరిగింది వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఈరోజు జడ్పీఎస్ఎస్ ఎల్లంపేట స్కూల్లో చదువుకున్నటువంటి ఎస్ఎస్సి 1997–98 పూర్వ విద్యార్థులు నాగులు ఎ , గురుమూర్తి కె యాకయ్య ఈ , కృష్ణ బి,మహేష్ వి. కిషన్ %ూా%, సోమయ్య , రమేష్ కె, భరత్ బి. శోభ, ఉప్పలయ్య జి, నరేష్ ఎ, హరి జి, మానస డి, భాగ్యలక్ష్మి, ఎ.గీతాంజలి,బి. రవీందర్, బి.భావ్ సింగ్ , మమత, షహనాజ్, అశోక్, వీరభద్రం,అందరూ కలిసి ఆర్థిక సహాయం 10,000 రూపాయలు సహాయం చేసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఘనంగా భక్త రామదాసు ధ్యాన మందిరంలో సేవా కార్యక్రమం

నెలకొండపల్లి,తెలంగాణ పత్రిక ప్రతినిధి :నేలకోండపల్లి గ్రామంలోని భక్త రామదాసు ధ్యానమందిరం వద్ద భక్త రామదాసు విద్వాత్ కళాపీఠం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పేదలు, వికలాంగులు, వయోవృద్ధులు, గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు కలిపి మొత్తం 60 మందికి దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేలకొండపల్లి ఎస్ ఐ, పి సంతోష్, గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ కుమార్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుసాధు రాధాకృష్ణ మూర్తి నన్నెర్ల దేవీప్రసాదు, వాసం లక్ష్మయ్య, మన్నె కోటేశ్వరరావు, ఓరుగంటి నారాయణరావు, పెండ్యాల గోపాలకృష్ణ మూర్తి, పూజారి రమేష్ ఆచార్యులు గార్లు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు.

## శ్రీ లక్ష్మి బాలాజీ సేవ సమితి ఆద్వర్యంలో

# కోటి , గోటి తలంబ్రాల శోభయాత్ర

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చ్ 25): ఖమ్మం : కమాన్ బజార్ వెంకటేశ్వరస్వామి ఆలయం నుండి ఇందిరా నగర్ పర్ణశాల వరకు శ్రీ రామనామ జపనామంతో ఆ భద్రాద్రి రామయ్య అనుగ్రహంతో తయారు చేసిన కోటి తలంబ్రాల శోభయాత్ర ను శ్రీ లక్ష్మి బాలాజీ సేవ సమితి అధ్యక్షురాలు వద్దే లక్ష్మి ఆద్వర్యంలో అంగరంగ వైభోగంగా కోలాటాలు , దండ్య , భజన బృందాల తో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ వీరాస్వామి , ఖమ్మం , మహబూబాద్ ఇన్స్పెక్టర్ రెంటల సమత , ఈఓ శ్రీకాంత్ , వెంకటేశ్వర స్వామి ఆలయం ఈఓ వేణుగోపాలచర్యులు , ఆలయ సిబ్బంది , పలుదేవలయ ఈఓ లు మరియు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవరావు , వేములపల్లి సీతారాంబాబు , పోలాస్ శ్రీనివాస్ , చోడవరపు కిషోర్ , చోడవరపు పుందరీ , వేల్పుల సుధాకర్ , వీరవెల్లి రాజేష్ , అరవపల్లి విద్యాసాగర్ , నాళ్ళ బాలు , బోయినపల్లి చంద్రశేఖర్ , కందుల శ్రీ కృష్ణ , గర్భుతి దీపక్ , సాయి బజన మండలి గన్నవరపు నాగేశ్వవు లు పాల్గొని ప్రారంభించరు . ఈ కార్యక్రమంలో పలు భక్త బృందాల నుండి సుమారుగా 2000 వేల మంది భక్తులు పాల్గొన్నారు . సీతా రాములు , లక్షణ , హనుమంత్ వేష ధారణ భక్తులను ప్రత్యేకంగా ఆకర్షింప చేశాయి . గత నాలుగు సంవ్సరాలుగా శ్రీ లక్ష్మి బాలాజీ సేవ సమితి ఆధ్వర్యంలో కోటి గోటి తలంబ్రాలు ఖమ్మం లో శోభయాత్ర పూర్తి చేసుకుని భద్రాచలం వెళ్లి ఆలయ అధికారులు , అర్చకుల సమక్షం లో తలంబ్రాలు అందచేయటం





జరుగుతున్నదని అదేవిధంగా ఈ సంవ్సరం 2 కింటలు పైన ఇవ్వటం జరుగుతుందని శ్రీ లక్ష్మి బాలాజీ సేవ సమితి అధ్యక్షురాలు వద్దే లక్ష్మి అన్నారు . ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు వి పూర్ణచంద్రచేశర్ , యం వెంకటరమణ , వి వెంకటేశ్వర్లు , రేవతి , ఎన్ నాగమణి , శ్రావణి , ఉమ , టోటల్ సమితి సభ్యులు పాల్గొన్నారు .

## పాల్వంచ,కొత్తగూడెం, సుజాతనగర్, ఏడు మండలాలను కలుపుకొని కార్పొరేషన్ చేసినందుకు

### అభినందన తెలియజేసిన. శేషగిరి నగర్ మహిళా సమైక్య అధ్యక్షురాలు., కర్చే రత్నకుమారి, మరియు మహిళలు



కొత్తగూడెం ఆర్ సి మార్చి 25 తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని. లక్ష్మీదేవి పల్లి మండలలో శేషగిరి నగర గ్రామపంచాయతీలో. ఈరోజు మహిళా సమైక్య ఆధ్వర్యంలో. స్థానిక ఎమ్మెల్యే. చొరవతో..నియోజకవర్గంలో మున్సిపాలిటీ పరిధిని కార్పొరేషన్ అయ్యేలా చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,కి లక్ష్మీదేవి పల్లి మండలం శేషగిరి నగర్ సిపిఐ ఎన్ఎఫ్ఐ డబ్ల్యు మహిళా సమాఖ్య నుండి హర్షం వ్యక్తం చేస్తు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము, జర్నలిస్టు జీవితం నుండి పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎమ్మెల్యేగా ఎదిగారు అంటే ఎన్ని ఆటుపోటులు ఉన్న ఎంత కష్టమైన భయపడకుండా పోరాటాలు చేసి సాధించేంతవరకు పోరాడే గొప్ప వ్యక్తి మా నియోజకవర్గానికి దొరకడం మా అదృష్టం గా భావిస్తున్నాము, ఈ సందర్భంగా కరిష రత్నకుమారి మాట్లాడుతూ శేషగిరి నగర్ కూడా కార్పొరేషన్ లో కలిపితే బాగుంటుందని మా శేషగిరి నగర్ ప్రజలం అభిప్రాయపడుతున్నాము అవకాశం ఉంటే కలపగలరుని కోరుకుంటున్నాము, కార్పొరేషన్ రావడం వలన మరిన్ని పరిశ్రమలు ఏర్పడి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మరింత ఏర్పడతాయి నియోజకవర్గం డెవలపింగ్ ఏర్పడుతుంది , ఈ నాలుగు సంవత్సరాలలో మీరు అనుకున్నవన్నీ సాధిస్తారని, అలాగే రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు నిరాహార దీక్ష చేస్తున్న సందర్భంగా వారి కొరకు ఉద్యోగ భద్రత కల్పించాలని వారికి ఇంటి స్థలాలతో పాటు వైద్య సదుపాయాలు పెన్షన్ పథకం సంక్షేమ చర్యలు చేపట్టుట గురించి అసెంబ్లీలో వాయిదా తీర్మానం ప్రవేశపెట్టిన మీరు దీనిని కూడా సాధించాలని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బడుగు బలహీన వర్గ పేదల లబ్ధి కొరకు అసెంబ్లీలో ప్రవేశపెట్టి వారి కొరకు ప్రతిరోజు గుర్తు చేస్తున్న మీకు మరొకసారి ధన్యవాదాలు తెలియ చేస్తున్నాము, అలాగే ప్రతినిత్యం ప్రజాసేవలో ప్రజల సమస్య కొరకు పోరాడే జిల్లా కార్యదర్శి సబీర్ పాషా, మన జర్నలిస్టు సోదరులను కలిసి ఇళ్ల స్థలాల సమస్య కోణం లేని తో మాట్లాడి స్థలాలు వచ్చేలా కృషి చేస్తానని భరోసా ఇవ్వడం జరిగినది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కరిష రత్నకుమారి, రేణిగుంట్ల లక్ష్మమ్మ, బానోతు శాంతి, గుంటి సునీత, నంది సరోజ, ప్రమీల, రాజమణి, విజయ, కవిత, శ్రీలత, వర్షిని తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుదల కోసం పోరాటాలు చేపట్టాలి

### గుర్తింపు సంఘం-ఏ ఐ టీ యూ సి యాజమాన్యంపై ఒత్తిడీ

సుజాతనగర్ మండలం మార్చి 25 (తెలంగాణ పత్రిక):సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచుకోవడానికి అన్ని ఏరియాలలో పోరాటాలను చేపట్టాలని,గుర్తింపు కార్మిక సంఘం–ఏ ఐ టీ యూ సి యాజమాన్యం పైన, ప్రభుత్వం పైన ఒత్తిడి పెంచుతున్నట్లుగా,స్ట్రక్చర్ సమావేశంలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై యాజమాన్యంతో చర్చించినట్లుగా ఏఐటీయూసీ నాయకులు తెలిపారు.ఆదివారం నాడు గోదావరిఖనిలో సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్–ఏ ఐ టీ యూ సి సమావేశం యూనియన్ అధ్యక్షులు బుర్ర తిరుపతి గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్–ఏ ఐ టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కామ్రేడ్ వాసిరెడ్డి సీతారామయ్య గారు, కామ్రేడ్ కే రాజకుమార్ గార్లు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెరగక కొన్ని సంవత్సరాలు పాటు అరకొర వేతనాలతో పనిచేస్తున్నారని,వీరి వేతనాలు పెంచడంలో గత ప్రభుత్వా%శీ% వైఫల్యం చెందినదని, ప్రస్తుత ప్రభుత్వం మరియు యాజమాన్యం ఇచ్చిన హామీ ప్రకారం తక్షణమే వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ ఎస్ ఐ అమలు చేయాలని, చట్టబద్ధంగా రావాల్సిన హక్కులను, సెలవులను అమలు చేయాలని,పెనాల్టీ విధానాన్ని రద్దు పరచాలని డిమాండ్ చేశారు. ఈ నెల 7వ తేదీన సింగరేణి యాజమాన్యంతో సి అండ్ యండి స్థాయిలో జరిగిన స్ట్రక్చరల్ సమావేశం సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు కొత్తగూడెం ఎమ్మెల్యే



కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు గారి చొరవుతో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని, పెండింగ్ లో ఉన్న సమస్యను పరిష్కరించాలని చర్చించినట్లుగా తెలిపారు. ప్రతినెల ఏడవ తేదీ లోపు అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలను చెల్లించాలని,15 శాతం కన్వేయన్స్ వెహికల్ హడహక్ అమౌంట్ విషయం తేల్చాలని,వెహికల్ ట్రాకింగ్ సిస్టం లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.చట్టబద్ధంగా కాంట్రాక్ట్ కార్మికులకు రావలసిన సౌకర్యాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటాలకు కార్యక్రమాలను రూప కల్పన చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్–ఏ ఐ టీ యూ సి ప్రధాన కార్యదర్శి.ఎం డి అక్బర్ అలీ,యూనియన్ ఇన్ చార్జి ముస్కే సమ్మయ్య, నాయకులు మడ్డి ఎల్లా గౌడ్,యర్రగాని కృష్ణయ్య, క్రిష్టా ఫర్,రత్నం, చంద్రమౌళి,గౌస్,జెట్టి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 25): తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత గత పది సంవత్సరాలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో మరియు మాజీ మున్సిపల్ మంత్రి కేటీఆర్ చొరవతో ఖమ్మం శరవేగంతో అభివృద్ధి జరిగిందన్నారు. జరిగిన అభివృద్ధి కుంటు పడకుండా ముందుకు తీసుకుపోవలసిన బాధ్యత ఈనాటి ప్రభుత్వం పై ఉంది. రాష్ట్ర ప్రభుత్వానికి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కి నిధులు సాధించడం కోసం జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధులు మరియు మునిసిపల్ కార్పొరేషన్ పాలకవర్గం అంతా కలిసికట్టుగా పని చేయాలి. మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది నగర కార్పొరేటర్స్ తో సమన్వయం చేసుకొని పని చేయాలి. ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన కార్పొరేటర్స్ తెలవకుండా అధికారులు డివిజన్లో కార్యక్రమాలు నిర్వహించడం పద్ధతి కాదు. ప్రజాస్వామ్యం లో ప్రజలకు జవాబుదారులు నగర కార్పొరేటర్లు మాత్రమే. అధికారులు కార్పొరేటర్లకు సమాచారం ఇస్తూ వారి నాయకత్వంలో పనిచేయాలి. నగరాన్ని జోనల్ వ్యవస్థగా ఏర్పాటు చేసే ఆలోచనలు పకడ్బం దీగా నిర్వహించాలి. వ్యవస్థ ద్వారా మెరుగైన పాలన మరియు ఆదాయం



పెంపొందించుకోవడం కోసం పక్కా ప్రణాళిక రూపొందించుకోవాలి. ఈ సమావేశం లో మున్సిపల్ చైర్మన్ పునుకొల్లు నీరజ, కలెక్టర్ ముజామిల్ ఖాన్, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అడిషనల్ కలెక్టర్ శ్రీజ మరియు బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్ అన్ని డివిజన్ల కార్పొరేటర్ లు పాల్గొన్నారు.

## 51 వ డివిజన్ కార్యదర్శిగా జ్వాల భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఖమ్మం నగర కార్యదర్శిగా జ్వాల నరసింహరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 25 ): స్థానిక ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన మహాసభలో ఎన్నికైనారు ఆయన మాట్లాడుతూ డివిజన్లో ఉన్న ప్రజా సమస్యలపై ప్రజా పోరాటాలతో పరిష్కరిస్తానని వారన్నారు సహకరించిన సిపిఐ రాష్ట్ర జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపినారు జ్వాలా నరసింహారావు కార్యదర్శిగా ఎన్నికైన పలువురు అభినందనలు తెలియజేసినారు

## ఆన్లైన్ బెట్టింగ్కు యువత బానిస కావొద్దు యువజన కాంగ్రెస్ నాయకులు బేతంపూడి గోపి



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చ్ 25): ఖమ్మం రూరల్ మండలం యువత ఎంతమాత్రం ఆన్లైన్ బెట్టింగ్లో అడుగు కూడా పెట్టకూడదని ఖమ్మం రూరల్ మండల యువజన కాంగ్రెస్ నాయకులు బేతంపూడి గోపీ (యువనేత గోపీ ) అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల కాలంలో యువత పెద్ద ఎత్తున ఆన్లైన్, ఆఫ్లైన్ బెట్టింగ్కు ఆవర్తులుగా మారుతున్నారని, ఈ బెట్టింగ్ కారణంగా యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని తెలిపారు.చదువును నిర్లక్ష్యం చేయడం, అప్పుల్లో కూరుకుపోవడం కుటుంబాలకు భారమవ్వడం వంటివి అనేక సమస్యలు ఎదురవుతున్నాయన్నారు.ఈ బెట్టింగ్ వ్యవహారంతో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పెరిగే అవకాశం ఉందన్నారు. మండల యువత ఎవరూ కూడా బెట్టింగ్కు బానిస కావొద్దని ఆయన యువతను కోరారు

## అగ్ని ప్రమాదంలో మూడు మోటర్లు దగ్ధం



పినపాక, మార్చి 25(తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం,పినపాక మండలం జానంపేట గ్రామంలోని జడ్ పి హెచ్ ఎస్ స్కూల్ వద్ద గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. మంటలు పక్కనే ఉన్న పల్లె ప్రకృతి వనానికి వ్యాపించి, పంచాయతీకి చెందిన మూడు మోటర్లు దగ్ధమయ్యాయి. మంటలను పంచాయతీ ట్రాక్టర్ సహాయంతో అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనతో భారీ నష్టం జరిగినట్లు పంచాయతీ సెక్రటరీ రహీం తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హిమోగ్లోబిన్ పరీక్షలు



గజ్వేల్ టౌన్, మార్చి 25,(తెలంగాణ పత్రిక):ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల గజ్వేల్ లో హెల్త్ క్లబ్, జంతుశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో ఈశ్వర సాయి నర్సింగ్ హోమ్ గజ్వేల్ వారి సహకారంతో 200 మంది విద్యార్థినులకు మంగళవారం హిమోగ్లోబిన్ పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శైలజ, గైనకాలజిస్ట్ విద్యార్థినులను ఉద్దేశించి, మహిళలలో హిమోగ్లోబిన్ ప్రాముఖ్యత, దాని తగ్గుదల వలన కలిగే సమస్యలు, సమతుల ఆహార ప్రాముఖ్యత పాటించవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ హెల్త్ క్లబ్ కన్వీనర్ శ శ్రీలత, ఐక్యుఏసి కోఆర్డినేటర్ ఎమ్ఎమ్ లక్ష్మీ, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జయరాజు, టిఎస్కేసి కోఆర్డినేటర్ డాక్టర్ ఉమారాణి, ఎల్ డాక్టర్ మురళీధర్, డాక్టర్ బాలచంద్రం, డాక్టర్ శోభారాణి డాక్టర్ సునీత, డాక్టర్ జ్యోతి, శ్రీలత ఇతర అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## సిపిఎం కార్యదర్శి గౌరీ ఆధ్వర్యంలో పాదయాత్ర ప్రారంభం

వెల్దుర్తి, మార్చి 25, (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో సిపిఎం నాయకులు పాదయాత్ర చేపట్టారు. మండల కేంద్రం నుండి మెదక్ జిల్లా కేంద్రం వరకు రోడ్డు వెడల్పు చేపట్టాలని డిమాండ్ చేస్తూ గత కొన్ని రోజులుగా గ్రామాలలో సంతకాల సేకరణ చేపట్టిన సిపిఎం నాయకులు మంగళవారం జిల్లా కేంద్రంకు పాదయాత్ర కార్యక్రమం చేపట్టారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి ప్రారంభమైన పాదయాత్ర మెదక్ జిల్లా కేంద్రం వరకు కొనసాగనుంది. దశాబ్దాలుగా రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడంతో ఖర్చు, ప్రమాదాలు జరిగి ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మెదక్ జిల్లా కేంద్రం వరకు రోడ్డు వెడల్పు పనులను చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

## న్యాయవాదిని అతి దారుణంగా చంపడం హేయమైన చర్య



**- చంపిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి అని నిరసనలు.**

వేములవాడ,మార్చి,25, తెలంగాణ పత్రిక. రంగారెడ్డి జిల్లా కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న ఎర్రబాపు ఇస్రాయల్ ను హైదరాబాద్ నగరంలోని చంపాపేట్ ప్రాంతంలో సోమవారం పట్టపగలు నడిరోడ్డుపై దస్తగిరి అనే వ్యక్తి కత్తులతో అతి దారుణంగా పొడిచి చంపడానికి నిరసిస్తూ వేములవాడ కోర్టు విధులను బహిష్కరించినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం తెలిపారు. మంగళవారం హత్యకు నిరసనగా కోర్టు ప్రధాన ద్వారం ముందు న్యాయవాదులతో కలిసి నిరసన తెలిపిన అనంతరం సదానందం మాట్లాడుతూ.దేశంలో న్యాయవాదులకు రక్షణ కరువైందని, న్యాయస్థానాలలో కక్షిదారుల కొరకు నిరంతరం పోరాటం చేస్తున్న న్యాయవాదులను చంపడం హేయమైన చర్య అని, న్యాయవాదిని అతి దారుణంగా పొట్టన పెట్టుకున్న దస్తగిరి పై కఠిన చర్యలు తీసుకోవాలని, న్యాయవాదులకు రక్షణ చట్టాన్ని వెంటనే అమల్లోకి తీసుకువచ్చి, న్యాయవాదులకు రక్షణ కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, న్యాయవాదులు నేరెళ్ల తిరుమల గౌడ్, రేగుల దేవేందర్, విద్యాసాగర్ రావు, పొత్తూరు అనిల్ కుమార్, పిట్టల మనోహర్, పెంట రాజు, పురుషోత్తం, గోపికృష్ణ, ప్రతాప సంతోష్, గడ్డం సత్యనారాయణరెడ్డి, గోగికారి శ్రీనివాస్ , గొంటి శంకర్, కటకం జనార్ధన్, రేగుల రాజకుమార్, గుజ్జే మనోహర్, పంపరి శంకరయ్య, అనిల్, వడ్ల కొండ శ్రీకాంత్, కనికరపు శ్రీనివాస్, హరీష్, నాగేంద్రబాబు మహిళా న్యాయవాదులు అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**
**- కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన**
**- హర్వెస్టర్ లతో సమావేశం నిర్వహించి పంట కోతల పై సలహాలు అందించాలి**
**- టోకేన్ పద్ధతి ప్రకారం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకుని రావాలి**
**- కొనుగోలు కేంద్రాలలో ఫిర్యాదుల పరిష్కారానికి జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు**





సిరిసిల్ల, మార్చి25,(తెలంగాణ పత్రిక)యాసంగి సీజన్ నందు జిల్లాలో రైతులు పండించిన ధాన్యం మద్దతు ధర పై కొనుగోలు చేసేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, ప్రతి మండల పరిధిలో తహసిల్దార్ ఆధ్వర్యంలో హార్వెస్టర్లతో సమావేశం నిర్వహించి పంట కోతల సమయంలో పాటించాల్సిన నియమ నిబంధనల పై సలహాలు అందించాలని, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారుల టోకెన్ విధానంలో ప్రణాళిక ప్రకారం పంట కోతలు జరిగేలా చూడాలని అన్నారు.రైతులంతా ఒకేసారి ధాన్యం తీసుకుని వచ్చి ఇబ్బంది పడకుండా జాగ్రత్త పడాలని, ధాన్యము కొనుగోలు కేంద్రాలకు రైతులు ఎప్పుడు దాన్యం తీసుకుని రావాలో షెడ్యూల్ రూపొందించి రైతులకు సమాచారం అందించాలని అన్నారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలపై రైతులకు విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ధాన్యం క్లీన్ చేయడం, ఆర బెట్టడం వంటి అంశాలను రైతులకు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, ప్యాడీ క్లీనర్, వేయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు , మొదలగు వసతులు కల్పించాలని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వేసవి దృష్ట్యా త్రాగునీటి సరఫరా ప్రత్యేక దృష్టి సారించాలని, చల్లని త్రాగు నీరు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకేట్లు పెట్టుకోవాలని అన్నారు. కొనుగోలు సమయంలో రైతులకు వడదెబ్బ తగిలే అవకాశాలను నివారించాలని అన్నారు. వడదెబ్బ తగిలితే వారికి ప్రాథమిక చికిత్స అందించే ఏర్పాటు చేయాలని అన్నారు.వేయింగ్ యంత్రాలను తేమ యంత్రాల పని తీరు చెక్ చేసి సర్టిపై చేయాలని అన్నారు.ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. దాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి , సిబ్బందికి అవసరమైన శిక్షణ అందజేయాలని కలెక్టర్ సూచించారు.వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు గ్రామాల వారీగా సన్న రకం ధాన్యం ధ్రువీకరణ చేసి కొనుగోలు కేంద్రం మ్యాపింగ్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన గన్ని సంచులు, అకాల వర్షాల నుంచి పంట కాపాడేందుకు వీలుగా టార్ఫాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన హామాలీ లు ఉండేలా చూడాలని అన్నారు.ధాన్యం తరలింపుకు అవసరమైన వాహనాలను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం తరలింపుకు ఎక్కడైనా ట్రాక్టర్లను వినియోగిస్తే కేసులను నమోదు చేయడం జరుగుతుందని, లారీలలో మాత్రమే ధాన్యం తరలింపు జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు పై ఫిర్యాదుల నమోదుకు జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రత్యేకంగా ఒక నెంబర్ కేటాయించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ రజిత, జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్, డి.ఎం. మార్కెటింగ్ ప్రకాష్, డి.సి. ఓ. రామకృష్ణ, వ్యవసాయ అధికారి రామారావు, తూనికలు కొలతల అధికారి రూపేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముక్కు నేలకు రాసి కెసిఆర్‌కు క్షమాపణలు చెప్పాలి

**- కేంద్ర మంత్రి బండి సంజయ్ ని డిమాండ్ చేసిన జడ్పీ మాజీ వైస్ చైర్మన్ వేణు బీ ఆర్ ఎస్ నేతలు**




సిరిసిల్ల టౌన్ మార్చి 25(తెలంగాణ పత్రిక)తమ పార్టీ అధినేత కేసిఆర్ పై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన ఆరోపణలను నిరూపించాలని లేనిపక్షంలో ముక్కు నేలకు రాసి క్షమాపణలు చెప్పాలని జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు డిమాండ్ చేశారు. జిల్లా బి.ఆర్.ఎస్ నేతలు కుంభాల మల్లారెడ్డి, వజ్జల అగ్గి రాములు, గజభీంకార్ రాజన్న, సబ్బని హరీష్, చంద్ర గౌడ్, గుండు ప్రేమ్ కుమార్, షేక్ సికందర్, కాసర్ల పవన్, పురుషోత్తం, సాయి కిరణ్, జక్కుల నాగరాజు తదితరులతో కలిసి మంగళవారం ప్రెస్ మీట్ లో మాట్లాడారు. బండి సంజయ్ కేంద్ర మంత్రి అయి ఉండి గల్లీ లీడర్ లాగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆయన వాడుతున్న భాష చూసి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు సిగ్గుపడుతున్నారని అన్నారు. తమ పార్టీ అధినేత కెసిఆర్ పై బీదర్ లో దొంగ నోట్లు ముద్రించి ఎన్నికల్లో పంపినీ చేసినట్లు అడ్డదిడ్డంగా ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. కెసిఆర్ పై మాట్లాడుతూ తాను నాయకుని అవుతానని పదవులు వస్తాయని భ్రమ పడుతున్నట్టుగా ఉందని పేర్కొన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ కార్పొరేటర్ స్థాయిలో మాట్లాడినట్టుగా ఉందని విమర్శించారు. భారతదేశానికి తాను హోం శాఖ సహాయ మంత్రిని అనే జ్ఞానం లేకుండా ఉన్నారన్నారు. ఆయన మనసంతా గల్లి చుట్టే తిరుగుతుందని ఢిల్లీ చుట్టూ కాదని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ సభ్యునిగా అభివృద్ధి చేయమని రెండుసార్లు ఇక్కడి ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే చిల్లర మాటలతో ప్రజలు సిగ్గుతో తలవంచుకునేలా చేస్తున్నారని అన్నారు. కరీంనగర్ జిల్లా సామాజిక చైతన్యం కలిగిన గడ్డ అని, ప్రధానిగా పీవీ నరసింహారావు, సినారె వంటి మహానుభావులు పుట్టిన చరిత్ర ఉందన్నారు. హోంశాఖ మీ చింతనే ఉందని, బీదర్లో దొంగ నోట్లు ముద్రించారని మీకు చెప్పిన ఐపిఎస్ ఎవరు, ఇతర వ్యక్తులు ఎవరో పేర్లు చెప్పాలని డిమాండ్ చేశారు. దమ్ము, ధైర్యము ఉంటే నిరూపణ చేయాలని బండి సంజయ్ ని డిమాండ్ చేశారు. కరీంనగర్, సిరిసిల్ల మున్సిపాలిటీల తో పాటు జిల్లాలో ఏ అభివృద్ధి పనులు చేశావో వెల్లడించాలని ప్రశ్నించారు.

## వేములవాడ రాజన్న సేవలో పెద్దాపురం ఎమ్మెల్యే చిన్న రాజప్ప



వేములవాడ,మార్చి,25, తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని (ఏపీ) పెద్దాపురం ఎమ్మెల్యే .నిమ్మకాయల చిన్న రాజప్ప దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి దర్శనం అనంతరం అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. అర్చక స్వాములు వేద పండితులు ముందుగా స్వాగతం పలికారు.వారి వెంట ఆలయ పర్యవేక్షకులు వరి నరసయ్య, ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీకాంతాచార్యులు, మరియుఆలయసిబ్బంది పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో వైభవంగా రాములోరి కల్యాణం నిర్వహించాలి

**- అధికారుల సమావేశంలో సూచించిన వేములవాడ ఆర్డీఓ రాజేశ్వరరావు.**





వేములవాడ,మార్చి,25, తెలంగాణ పత్రిక. శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానం వేములవాడ యందు తేది: 30-03-2025 నుండి తేది: 06-04-2025 వరకు 8 రోజుల పాటు ఉగాది మరియు శ్రీరామనవరాత్రోత్సవములు వైభవంగా నిర్వహించుటకు ఈరోజు ఆలయ చైర్మన్ గెస్ట్ హౌస్ యందు వేములవాడ రెవెన్యూ అధికారి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఆలయ ఉద్యోగులు మరియు సంబంధిత ప్రభుత్వ అధికారుల తో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీరామనవమి రోజున రాజన్న ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం అశేషంగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆర్డిఓ అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలో ఆలయ ఈవో కె వినోద్ మాట్లాడుతూ రామనవమి కి వచ్చు భక్తులకు మంచినీటి సరఫరా మరియు క్యూ లైన్ లో ఏర్పాటు, పారిశుద్ధ్యపు పనులు, తాత్కాలిక మరుగుదొడ్లు, కళ్యాణ వేదిక లాంటి ఏర్పాట్లు నిర్వహించబడునని తెలియజేశారు.వేసవికాలం దృష్ట్యా భక్తులకు ఎటువంటి ఆరోగ్యపరమైన సమస్యలు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ వారిని కోరారు. అందుకు తగినట్టుగా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు అరటి పండ్లు మరియు అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లుగా ఆలయ కార్యనిర్వహణాధికారి తెలిపారు.మహాశివరాత్రి జాతర ఏ విధంగానైతే అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతం చేశారో, అదేవిధంగా శ్రీరామనవమి రోజున కల్యాణ మహోత్సవం అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించాలని ఈ సందర్భంగా ఆర్డీవో సమావేశమునకు హాజరైన వివిధ శాఖల అధికారులను కోరారు.

## బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయంలో భక్తుల రద్దీ



**- పోచమ్మ తల్లికి బోనాలతో మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు.**



వేములవాడ,మార్చి,25, తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ ఆలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. ఆనవాయితీ ప్రకారం సోమవారం తమ ఇష్టదైవమైన రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు మంగళవారం బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు తెల్లవారుజామునే భక్తిశ్రద్ధలతో నైవేద్యం వండి బోనం తయారుచేసి ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకున్నారు. బద్ది పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

# "బండి" గల్లి లీడర్ కాదు... జాతీయ నాయకుడు

**- బిఆర్ఎస్ నేత లకు కౌంటర్ ఇచ్చిన బిజెపి పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ ఇతర బిజెపి నేతలు**




సిరిసిల్ల టౌన్ మార్చి 25(తెలంగాణ పత్రిక)కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పై బి ఆర్ ఎస్ కు చెందిన సిద్ధం వేణు చేసిన విమర్శలను బిజెపి సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ తీవ్ర స్థాయిలో తిప్పికొట్టారు. సిరిసిల్ల లో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ , జిల్లా ప్రధాన కార్యదర్శులు కొండ నరేష్, ఎనగంటి నరేష్, బి జె వై ఎం జిల్లా ఉపాధ్యక్షులు దూడం శివప్రసాద్, గాజుల సదానందం, మోర శ్రీనివాస్, ఊరగొండ రాజు, ఆంకారపు రాజు, పంబరి అర్జున్, కోడం శ్రీనివాస్, రామలింగం, కొంపెల్లి మురళి, కర్నె గణేష్, చింతల భాను లతో కలిసి మాట్లాడారు. ఆనాడు పైసల బలంతో జడ్పీ వైస్ చైర్మన్ గా గెలిచిన వ్యక్తి అని అతనిది గెలుపే కాదని ఆరోపించారు. నేడు తమ నాయకుడు బండి సంజయ్ ని ఉద్దేశించి మాట్లాడటానికి అతను ఎవరని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి గురించి మంచిగా మాట్లాడటం నేర్చుకోవాలని అంటూ తమ నాయకుడు జాతీయ నాయకుడని పేర్కొన్నారు. ఒకసారి జ్ఞానాన్ని ఉపయోగించి మాట్లాడమని సూచించారు. కెసిఆర్ దొంగ నోట్ల వ్యవహారం ఆధారం ఏమిటో వెల్లడించాలన్న దానిపై గతంలో కాంగ్రెస్ మాజీ చీఫ్ వి.హెచ్ సిద్దిపేట సభ లోనే బహిరంగంగా వెల్లడించారని, అతనిపై న్యాయవిచారణ జరపాలని ఆనాడే డిమాండ్ చేసిన క్లిప్పింగును చూపించారు. కెసిఆర్ గురించి పాస్ పోర్ట్ బ్రోకర్ అంటూ ఐఏఎస్ అధికారి ప్రస్తావించిన తదితర అంశాల వీడియోను ప్రదర్శించారు. మాఫియా లీడర్లకు బీఆర్ఎస్ అడ్డా అని అలాంటివారు బండి సంజయ్ పై విమర్శలు చేయడమా అని నిరసించారు. తమ నేత బండి సంజయ్ పై మళ్లీ విమర్శలు చేస్తే బిజెపి కార్యకర్తలు ఊరుకోరని తోలు తీస్తారని సిద్ధం వేణు ను హెచ్చరించారు.

# పాఠశాలకి ప్రింటర్ వితరణ...

కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 25 కథలాపూర్ మండలంలోని అంబారిపేట ప్రాథమిక పాఠశాలకు జిరాక్స్ మిషన్/ ప్రింటర్ అవసరం ఉంది"... అని తెలియజేయగానే స్పందించి అందజేయడానికి ముందుకు వచ్చిన 2002-2003 పదవతరగతి పూర్వ విద్యార్థులకు హృదయపూర్వక ధన్యవాదాలు. వారు పాఠశాలకు వచ్చి ప్రింటర్ ను అందజేయడం జరిగింది. వారికి మా పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు వారి తల్లిదండ్రుల తరపున కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నాము.. మీ సహకారం ఎల్లవేళలా ఇలాగే కొనసాగాలని పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరుకుంటూ....పాఠశాల యాజమాన్యం



మరియు ఉపాధ్యాయ బృందం ధన్యవాదాలు తెలపడం జరిగింది

# వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిలో స్వచ్ఛ భారత్







వేములవాడ,మార్చి,25, తెలంగాణ పత్రిక. కాయకల్ప కార్యక్రమంలో భాగంగా ఈరోజు వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిలో స్వచ్ఛ భారత్ ర్యాలీ నిర్వహించారు.ప్రజలకు అవగాహన కలిగే విధంగా నినాదాలు చేస్తూ పుర వీధుల్లో ఆసుపత్రి వైద్యులు,నర్సింగ్ సిబ్బంది, శానిటేషన్ ఉద్యోగులు, మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమం లో పర్యవేక్షకులు డా. పెంచలయ్య, ఆర్ ఎం ఓ డా. రవీందర్ నర్సింగ్ పర్యవేక్షకులు శ్రీమతి అంజమ్మ,సుందరి,సంజీతా తదితరులు పాల్గొన్నారు.

# హరిహర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రము ప్రారంభం....





గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 25రాజన్న సిరిసిల్ల గంభీరావుపేట మండలంలోని లింగన్నపేట గ్రామంలోని బస్టాండ్ ఆవరణలో హరిహర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎస్సై శ్రీకాంత్ ప్రారంభించారు గత 18 సంవత్సరాలుగా వేసవికాలంలో ప్రయాణికుల దాహార్తి తీర్చడానికి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా ఎస్సై అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తో పాటు వేద పండితులు రాధాకృష్ణ శర్మ, నేతలు లింగన్నగారి దయాకర్ రావు , దుబాసిరాజు బాలమల్లు, చింతల కిష్టయ్య, పాపారావు, అంజయ్య, ఆటో యూనియన్ అధ్యక్షుడు సత్యనారాయణ, వైస్ చైర్మన్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బాపూరావు, సభ్యులు శ్రీనివాస్ , స్వామి , తిరుపతి , రవి, మోతిరం, రాజు దేవేందర్ , రమేష్ శంకర్. కైలాస్ గంజి స్వామి, పాపారావు , దేవదాస్, నర్మల రాజు, రాజు తదితరులు ఉన్నారు.

# ఐ ఎన్ టి యు సి ఎఫ్, కరీంనగర్ జిల్లా నూతన అధ్యక్షులుగా అంబాల శ్రీనివాస్ ఎన్నిక

**- కార్మికుల సమస్యల పట్ల నా వంతు కృషి చేస్తా..**

**- నూతన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంబాల శ్రీనివాస్..**

హుజురాబాద్ మార్చి 25 (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర ( ఐ ఎన్ టి యు సి ఎఫ్, )అధ్యక్షులు మురారి బుద్దరం, మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జిర్లపెల్లి రాజు, హైదరాబాద్ కార్మిక సంఘం భవనంలో, కార్మిక సమావేశంలో కరీంనగర్ జిల్లా (ఐ ఎన్ టి యు సి,) అధ్యక్షులు గా హుజురాబాద్ నియోజకవర్గం పరదికి చెందిన అంబాల శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా.. అంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ..నా నియామకానికి కృషి చేసిన కార్మిక సంఘం నాయకులకు మరియు వివిధ ప్రజాప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకం




ద్వారా అసంగటిత కార్మికులు మరియు సంగటిత కార్మికుల సమస్యలను,ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని,వారు అన్నారు.

# గంభీరావుపేట నూతన తహసిల్దార్ మారుతి రెడ్డిని కలిసిన బిఆర్ఎస్ నాయకులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 25 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల నూతన తాహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన మారుతీ రెడ్డిని మంగళవారం రోజున గంభీరావుపేట మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో నేషనల్ ఉ మెన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డి హరీష్ నర్మల మాజీ సర్పంచ్ ఏడబోయిన రాజు గంభీరావుపేట మాజీ ఎంపీటీసీ ఎగదండి స్వామి రాజేశ్వరరావు కాలనీ మాజీ సర్పంచ్ పిట్ల పావని సతీష్ ఉన్నారు



# ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు అవగాహన

**- లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో కార్యక్రమం**

సిరిసిల్ల, మార్చి25,(తెలంగాణ పత్రిక)లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా లీడ్ బ్యాంక్ ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ వెంకట రమణ విద్యార్థులకు బ్యాంకింగ్, వివిధ రకాల ఖాతాలు, బ్యాంకులు అందించే రుణాల పై వివరించారు. డబ్బు ఆదా చేయడం అలవాటు చేసుకోవాలని కోరారు. అలాగే, అవసరాలు, కోరికలు ఏమిటి వాటికి ఎలా ప్రాధాన్యత ఇవ్వాలో వివరించారు. బీమా, పెన్షన్ అనే భావనల గురించి విద్యా రుణం గురించి విద్యార్థులకు తెలిపారు. ఆన్‌లైన్ మోసాలపై వివరించి,. ఎవరైనా సైబర్ నేరాలకు గురైనట్లయితే, 1930లో నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు నివేదించవచ్చు లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌ను సందర్శించవచ్చని వెంకట రమణ తెలిపారు.ఈ




కార్యక్రమంలో వేములవాడ అర్బన్ ఎంఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బన్నాజీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో మృతి చెందిన పాడి గేద రైతు కుటుంబానికి చెక్కు అందజేసిన నారాయణరావు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 25 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన ఎగదండి లక్ష్మి భర్త రాములు పాడి గేదె గత కొద్ది రోజుల క్రితం విద్యుత్ షాక్ తో చనిపోవడంతో అట్టి పాడి గేద సుమారు లక్ష రూపాయల వరకు నష్టపోయానని రైతు సెస్ డైరెక్టర్ గౌరీనేని నారాయణరావు కలసి తమని ఆదుకోవాలని కోరగా సానుకూలంగా స్పందించి వెంటనే సెస్ తరపున 40,000 వేల రూపాయలు మంజురు చేయించారు మంగళవారం రోజున వారి కుటుంబానికి ఆ యొక్క చెక్కును సెస్ డైరెక్టర్ నారాయణ రావు చేతుల మీదుగా అందజేయడం జరిగింది చెక్కు అందుకున్న లక్ష్మీ సెస్ డైరెక్టర్ తోపాటు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గంభీరావుపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్ గంభీరావుపేట మాజీ ఎంపిటిసి సభ్యులు ఎగదండి స్వామి గోగు




లింగం యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి గంధ్యదపు రాజు మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అబ్దుల్ వహీద్ మండల ఉపాధ్యక్షులు సలీం సీనియర్ నాయకులు భార ధనరాజ్ పాల్గొన్నారు

# గ్రామాల్లో లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తృతంగా అందజేస్తాం

**-లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తోట రాజరం**

మల్లాపూర్ మార్చి 25 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామాల్లో మరిన్ని స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టి సేవలను విస్తృతంగా అందజేస్తామని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తోట రాజారాం అన్నారు. మండలంలోని సిరిపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. మల్లాపూర్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత ఎనిమిది సంవత్సరాలుగా మండల వ్యాప్తంగా 2000కు పైగా ఉచిత కంటి ఆపరేషన్లు చేయించామని గుర్తు చేశారు. గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, లయన్స్ క్లబ్ సభ్యులు, ప్రజల సమిష్టి సహకారంతో మరిన్ని సేవలను అందజేస్తామని పేర్కొన్నారు. అనంతరం ఈ వార్షిక సంవత్సరం ఉత్తమ సేవలందించిన లయన్స్ క్లబ్ పివస్టి లను సభ్యులు ఘనంగా సన్మానించారు. ఇక్కడ కార్యదర్శి



సుతారి రాజేందర్, కోశాధికారి మార్గం రాజేశ్వర్, మాజీ అధ్యక్షులు దేవ మల్లయ్య, రుద్ర రాంప్రసాద్, ఏనుగు రాంరెడ్డి, కనుక సంజీవ్, సభ్యులు తోట శ్రీనివాస్, క్యాతం సురేష్ రెడ్డి, మిట్టపల్లి మహేష్ రెడ్డి, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, దారిశెట్టి చిన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాలో బీసీ కమిషన్ రాక...

**- సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో బీసీ కమిషన్ చైర్మన్, సభ్యుల పర్యటన**

సిరిసిల్ల, మార్చి25,(తెలంగాణ పత్రిక)రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులు జిల్లాలో పర్యటించనున్నారు. బీసీ కమిషన్ చైర్మన్ జీ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, శ్రీమతి రంగు బాలలక్ష్మి బుధవారం ఉదయం 08.00 గంటలకు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి చేరుకొని,స్వామివారిని



GOVERNMENT OF TELANGANA
TELANGANA COMMISSION FOR BACKWARD CLASSES
(4th Floor, Rear Block, HMWSSB Building, Khairatabad, Hyderabad - 500004)

Rc.No. B2/643/2024 Date: 22-03-2025

Tour Programme

To
The Collector & District Magistrate, Rajanna Sircilla/ Jagtial District.
The Commissioner of Police, Rajanna Sircilla/ Jagtial District.
Executive Officer, Sri Rajarajeshwaraswamy vari Devasthanam, Vemulawada.

Inform to
The DBCDO, Rajanna Sircilla/ Jagtial District.
The DPRO, Rajanna Sircilla/ Jagtial District.

Sir,

I wish to inform that, Sri. G. Niranjan, Hon'ble Chairman, Telangana Commission for Backward Classes accompanied by his Members Sri. Rapolu Jayaprakash, Sri. Tirumalagiri Surender and Smt. Bala Laxmi Rangu are visiting Rajanna Sircilla/ Jagtial District from 25.03.2025 to 27.03.2025 to attend the below-mentioned programme.

| | | | |
|---|---|---|---|
| 25.03.2025 (Tuesday) | 03.00 PM | DEP | Departure from Commission's Office, Khairatabad, Hyderabad by road |
| | 07.00 PM | ARR | Arrival to Vemulawada, Rajanna Sircilla district and halt |
| 26.03.2025 (Wednesday) | 08.00 AM | | Visit to Sri Rajarajeshwaraswamy Temple at Vemulawada |
| | 08.30 AM to 12.30 PM | | Field Visit to the localities of Vamsharaj/ Dommara communities in Vemulawada to study their living conditions. |
| | 12.30 PM | | Lunch |
| | 01.30 PM | DEP | Departure from Vemulawada by road. |
| | 02.00 PM | ARR | Arrival to Sircilla, Rajanna Sircilla District. |
| | 02.00 PM to 06.00 PM | | Field Visit to the localities of Vamsharaj/ Dommara communities in Sircilla to study their living conditions. |
| | 06.30 PM | DEP | Departure from Sircilla by road. |
| | 07.45 PM | ARR | Arrival to Jagtial and Halt. |

దర్శించుకుంటారు. అనంతరం వేములవాడలోని వంశరాజ్, దొమ్మర కులాల జీవన స్థితిగతులను అధ్యయనం చేయనున్నారు. భోజన విరామం తర్వాత మధ్యాహ్నం 02.00 గంటలకు సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చేరుకుని వంశరాజ్, దొమ్మర కులాల జీవన స్థితిగతులను సాయంత్రం 06.00 గంటల వరకు అధ్యయనం చేయనున్నారు. అనంతరం రోడ్డు మార్గం ద్వారా జగిత్యాల జిల్లాకు బయలుదేరి వెళ్లనున్నారు.

# విశ్వబ్రాహ్మణ మనమయ సంఘ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం మహోత్సవం

మెట్టుపల్లి., మార్చి, 25, ( తెలంగాణ పత్రిక )విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం నూతన అధ్యక్ష కమిటీ ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. ఉదయం మనుమయ సంఘం భవనంలో ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు అయిలా సత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి సంకోజు వెంకటరమణ హాజరైనారు .జిల్లా నాయకులు నూతన అధ్యక్ష కమిటీని ప్రమాణ స్వీకారం చేయించారు నూతన



విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం అధ్యక్షులుగా కొండ మురళి, ఉపాధ్యక్షులుగా ఎదులాపురం కుమార్ కార్యదర్శిగా ఇంద్రాల ఈశ్వర్, కోశాధికారిగా మద్దెనపల్లి స్వామి, మరియు కార్యవర్గ సభ్యులుగా పలువురు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు అయిలా సత్యం జిల్లా కార్యదర్శి సంకోజు వెంకటరమణ, రాష్ట్ర నాయకులు కొడిమ్యాల వెంకటస్వామి నూతన అధ్యక్షులు కార్యవర్గాన్ని ఘనంగా సన్మానం చేశారు. ముఖ్యఅతిథిగా విశేషణ జిల్లా నాయకులను నూతన కార్యవర్గం ఘనంగా సన్మానం చేసింది. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ నూతన కమిటీకి అభినందనలు తెలుపుతున్నామని రాష్ట్ర ప్రభుత్వం వడ్రంగి కార్మికులకు సబ్సిడీతో కూడిన రుణ సౌకర్యం కల్పించాలని అన్నారు .అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సంఘం సభ్యులు ఘనంగా సన్మానించి అభినందించారు. తమను ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు సుతాహరి గజేంద్ర భీష్మ, మ్యాడపు అశోక్ ,కోడిమ్యాల వెంకటస్వామి, మాజీ కౌన్సిలర్ వజ్జల బుచ్చిరెడ్డి, దేశరాజ్ అంజయ్య, మ్యాడాప్ శ్రీనివాస్ వేణుగోపాల్ మట్టెల గంగాధర్ ,అందే మారుతి , శ్రీనివాస్ లక్ష్మణ్ మాణిక్యం కృష్ణమూర్తి , అందే శ్రీనివాస్, వెంకటేశ్వర్లువిశ్వబ్రాహ్మణ మనుమయ సంగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ సభ్యునికి నివాళులు

మల్లాపూర్ మార్చి 25 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ ముత్యంపేట్ పాలకవర్గ సభ్యుడైన కీ.శే. ఉదిగిరి లింబయ్య కు నివాళులు అర్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో సంఘ



అధ్యక్షులు శ్రీ తక్కల్ల నరేష్ రెడ్డి ఉపాధ్యక్షులు శ్రీ ఉసికెల రాజేందర్ సంఘ పాలకవర్గ సభ్యులు గొడిసెల రాజునర్సయ్య, వాకిటి భూమారెడ్డి, గొడిసెల నర్సయ్య ఎలేటి వెంకటేశ్వర్ తేలు ముత్యంరెడ్డి సుద్దు రాజారెడ్డి వోడ్డం విజయ రవికుమార్ మద%శీ% గంగాధర్ మరియు సంఘ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# న్యాయవాదుల కోర్టు బహిష్కరణ



హుజురాబాద్ మార్చి 25 (తెలంగాణ పత్రిక) హైదరాబాద్ కు చెందిన న్యాయవాది ఇజ్రాయిల్ పై పాశవికంగా దాడి చేసి హత్య చేసిన హంతకున్ని కఠినంగా శిక్షించాలని కోరుతూ హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోస్కుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం విధులను బహిష్కరించి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. న్యాయవాదులపై జరిగే దాడులను అరికట్టేందుకు న్యాయవాదుల పరిరక్షణ చట్టాన్ని వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి మట్టెల తిరుపతి, ఉపాధ్యక్షులు బండి రమేష్, న్యాయవాదులు భగవాన్ రెడ్డి విజయా రెడ్డి, ముక్కెర రాజు, శ్రీధర్ బాబు, లక్ష్మణ మూర్తి, బత్తుల తిరుపతి,విక్రం, ముచ్చ దివ్య, భానుకిరణ్, హరికిషన్, రాజేష్, అనిల్, రవి, కళ్యాణ్, శ్రవణ్, జక్కుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

# నివేషణ స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆర్డీవో..

**- ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా కదిలిన అధికార యంత్రాంగం..**
**- ప్రతి ఒక్క బాధితునికి న్యాయం జరిగేలా చర్యలు చేపడుతాం.ఆర్డీవో...**

హుజురాబాద్ మార్చి 25 (తెలంగాణ పత్రిక)కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 274 /75/76 గల నెంబర్ లలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు నివేషణ స్థలాలు కేటాయించారు. ఇట్టి స్థలంలో స్తోమతగల వారు ఇళ్ళను నిర్మాణం చేపట్టారు. ఇట్టి స్థలాలను తిరిగి ప్రభుత్వం డంపింగ్ యార్డ్ కు అనుమతించడంతో మున్సిపల్ వారు నిరుపేద నివేషణ స్థలాలలో డంపింగ్ యార్డ్ గా మార్చుకొని చెత్తను వేయడం జరుగుతుంది. సదరు బాధితులు గత సంవత్సరం నుండి మున్సిపల్ కార్యాలయం చుట్టూ ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ తిరుగుతూ తమకు కేటాయించిన స్థలాలను వారికి ఇవ్వాలని తమ గోడును వెల్లబుచ్చుకుంటున్నారు. ఇందులో భాగంగా బాధితులు సోమవారం కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా కదిలిన అధికార యంత్రాంగం సర్వేనెంబర్ 274 / 75/ 76 లలో క్షేత్రస్థాయిలో ఆర్డీవో ఎస్ రమేష్ బాబు, విచారణ చేపట్టారు. ఆర్డిఓ పరిశీలనకు





వస్తున్నట్టు తెలుసుకున్న సదరు బాధితులు డంపింగ్ యార్డ్ కు పెద్ద ఎత్తున తరలివచ్చారు.ఆర్డీవో వద్ద తమ గోడును వెల్లబుచుకున్నారు దీనిపై ఆర్డిఓ ఎస్ రమేష్ బాబు స్పందిస్తూ ప్రతి ఒక్క బాధితునికి న్యాయం జరిగేలా చర్యలు చేపడుతామని ఇందులో డంపింగ్ యార్డ్ కు ఎంత భూమిని కేటాయించారో మిగతా వాటికి ఎంత స్థలాన్ని కేటాయించారు క్షుణ్ణంగా పరిశీలించి దీనిపై కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి ప్రతి ఒక్క బాధితునికి శాశ్వత పరిష్కారం చూపుతామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఆర్డిఓ వెంట జమ్మికుంట ఎమ్మార్వో గట్ల రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ ఎండీ ఆయాజ్, రెవిన్యూ అధికారులు టౌన్ ప్లానింగ్ అధికారులు మున్సిపల్ మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. బాధితులు మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం ఇకనైనా స్పందించి డంపింగ్ యార్డ్ ఇక్కడి నుండి తరలించి తమ నివేషణ స్థలాల్లో హద్దులు చూపించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగిశెట్టి వెంకన్న, పిక్కల కమల, ఏ సరిత, కృష్ణవేణి,ఎన్ పద్మ, రాజ్యలక్ష్మి, సతీష్, ఆకుల రాజేందర్, మంద సమ్మయ్య,లతోపాటు సుమారు 100 మంది బాధితులు పాల్గొన్నారు...

# గంగాధర నూతన ఎస్సై వంశీ కృష్ణ కి సన్మానం



గంగాధర (తెలంగాణ పత్రిక మార్చి 25) గంగాధర పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన వంశీకృష్ణ కు సన్మానం చేసిన మున్నూరు కాపు మండల అధ్యక్షులు కోలా అనిల్ కుమార్ దేశెట్టి శ్రీనివాస్ సర్వు శ్రీనివాస్ పాల్గొన్నారు

# పీహెచ్‌సీ, పశువైద్య కేంద్రం, జడ్పీ హై స్కూల్ అంగన్వాడి కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ...

**- వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలి**
**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

సిరిసిల్ల,వేములవాడ రూరల్, మార్చి 25(తెలంగాణ పత్రిక)విద్యార్థులు వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది, ఆరోగ్య కేంద్రానికి వచ్చే పేషెంట్ల వివరాలు ఆరా తీశారు. అటెండెన్స్ రిజిస్టర్, ఆరోగ్య కేంద్రంలోని అన్ని విభాగాలను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అనంతరం ప్రాథమిక పశువైద్య కేంద్రాన్ని తనిఖీ చేసి, అందుబాటులో ఉన్న వ్యాక్సిన్ల వివరాల ఆరా కృత్రిమ గర్భధారణ నెలకు ఎన్ని అవుతున్నాయి అనే అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలని సూచించారు.మధ్యాహ్న భోజనం తయారీ విధానం పరిశీలన హన్మాజిపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం తయారీ విధానం, స్టోర్ రూం, తరగతి గదులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. పరీక్షలకు సన్నద్ధం కావాలని విద్యార్థులకు సూచించారు. వచ్చే సంవత్సరం అడ్మిషన్లు పెంచాలని ఆదేశించారు. అక్కడి నుంచి నేరుగా లింగంపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఎంత మంది పిల్లలు వస్తున్నారు? కేంద్రం పరిధిలో ఎంత మంది గర్భిణులు, బాలింతలు ఉన్నారో ఆరా తీశారు. పిల్లల బరువు, ఎత్తు వివరాలకు సంబంధించిన రిజిస్టర్ ను పరిశీలించిన కలెక్టర్ నాణ్యమైన పోష్టికాహారం అందజేయాలని సూచించారు.తనిఖీలో వైద్యులు, సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవస్థానంలో స్వామి జన్మ నక్షత్రం శ్రవణా నక్షత్రం ప్రత్యేక పూజ....





కొడిమ్యాల : మార్చ్ 25. ( తెలంగాణ పత్రిక)కొడిమ్యాల మండల కేంద్రములోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారి జన్మ నక్షత్రం శ్రవణా నక్షత్రం పురస్కరించుకొని గోపూజ, పుష్పభిషేకం,అర్చన, ఆధ్యాత్మిక పారాయణ భజన బృందం పురాణిపేట్ జగిత్యాల భక్తుల వారిచే విష్ణు సహస్ర నామ పారాయణం భక్తి గీతాలు భజన కార్యక్రమం,పల్లకి సేవ అనంతరం అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది.కార్యక్రమం అర్చకులు నాగరాజు రమేష్, ఆలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో దాతలు, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఆత్మీయ మిత్రులకు స్వామివారి అనేక అనేక మంగళశాసనములు.

# తహసిల్దార్ కార్యాలయం ముందు ఆశా వర్కర్ల ధర్నా





గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 25 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల వారు మండల తహసిల్దార్ కార్యాలయం ముందు సిద్దిపేట కామారెడ్డి ప్రధాన రహదారి పై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు అనంతరం ఆశా వర్కర్స్ జిల్లా అధ్యక్షురాలు కుమ్మర వేణి భారతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మా ఆశా వర్కర్ లపై చిన్నచూపు చూస్తుంది నిన్నటి రోజున మా ఆశ వర్కర్ల ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం మా సహోదరి తోటి ఆశ వర్కర్ నిన్నటి రోజున హైదరాబాదులో తలపెట్టిన ప్రభుత్వ నిరసన కార్యక్రమానికి వెళ్లగా అక్కడ మరణించింది దానికి ప్రభుత్వమే బాధ్యత వహిస్తూ వారి కుటుంబానికి 50 లక్షల ఎక్స్ గ్రేషియా తో పాటు వారి కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించాలని మా ఆశ వర్కర్లకు అధికారంలోకి రాగానే ఇస్తానని చెప్పినా హామీలను ఈ ప్రభుత్వం పట్టించుకోని నెరవేర్చాలని ఆశా వర్కర్ల యొక్క నెలసరి జీతం పెంచాలని మా ఆశ వర్కర్లకు రెగ్యులైజేషన్ తోపాటు ఆరోగ్య భీమా కనిపించాలని ప్రజాస్వామ్యంలో కార్మికులు తమ హక్కుల కోసం మాట్లాడే పరిస్థితి లేకుండా ఈ ప్రభుత్వం అనుసరిస్తూ ఆశ వర్కర్ల యొక్క సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం ముందడుగు వేయాలని లేనిచో రానున్న రోజుల్లో భారీ ఎత్తున మా యొక్క నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు గంభీరావుపేట ఆశా వర్కర్లు ఆర్వరాజు జ్యోతి ఆశయ్య గారి విజయ రోడ్డ లహరి యేల్లె రాణి జెల్ల రాణి రాజమల్లు గారి లత లక్కిరెడ్డి అరుణ జంగిటి జ్యోతి దమన్నపేట భూక్యా పద్మ అంకల శ్రీమతి సిరిగిరి విజయ గుగులోత్ మమత కోల సప్న ముస్తఫా నగర్ కాశ బోయిన సప్న మూల లత పంతం సుమలత మల్లరెడ్డిపేట టి శ్రీవాణి ఆవుల లత పోతుల అరుణ బొడ్డు రాజమణి ఏడబోయిన రజిత రాగుల శారద జె దేవలక్ష్మి తదితరులు ఉన్నారు

# కొత్తపల్లిలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 25 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది కొత్త పెల్లి గ్రామంలో మొత్తం ముఖ్యమంత్రి సహయ నిధి చెక్కులు 203000 పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కొత్తపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మేడ భాస్కర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి ఆజామ్ మాజీ సర్పంచ్ అక్క పెల్లి రాజనర్సింహారెడ్డి మాజీ ఉపసర్పంచ్ కుకునూరు రాజనర్సు కిసాన్ సేల్ జిల్లా ఉపాధ్యక్షులు దమ్మ శ్రీనివాస్ రెడ్డికాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలక రాజు పెద్దూరు గణేష్ గౌడ్ గోపాల్ రెడ్డి అరటి శ్రీకాంత్ తదితరులు పాల్గొని చెక్కులు పంపిణీ చేయడం జరిగింది



# న్యాయవాది ఇజ్రాయిల్ హత్యకు నిరసనగా విధులు బహిష్కరించి న్యాయవాదులు...




కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 25:రంగా రెడ్డి జిల్లా కోర్టు న్యాయవాది ఇజ్రాయిల్ హత్యను నిరసిస్తూ కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం న్యాయవాదులు విధులు బహిష్కరించి కోర్టు ముందు నిరసన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా కోర్టులో న్యాయవాదిగా విధులు నిర్వహిస్తున్న ఇజ్రాయిల్ అనే న్యాయవాది పై దస్తగిరి అనే నిందితుడు తన పై కేసు పెట్టించాడని కక్షపెంచుకొని కత్తితో దాడి చేసి హత్య చేసినందుకు న్యాయవాది హత్య నిరసిస్తూ కరీంనగర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పీవీ రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదుల పై దాడులు తరచూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని, న్యాయం చేస్తున్న న్యాయవాదులకే రక్ష లేకుండా పోయిందని, వెంటనే ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులు స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టం తెచ్చే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు రఘువీర్, కటకం రాజేందర్, బెజ్జంకి శ్రీకాంత్, సీనియర్ న్యాయవాదులు కొరివి వేణుగోపాల్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మల్లాపూర్ మార్చి 25 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల కేంద్రంలో శ్రీకృష్ణ యాదవ కమిటీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మల్లికార్జున స్వామి దేవాలయ వార్షికోత్సవ ఉత్సవాలు భాగంగా మరియు అన్నదాన కార్యక్రమాల్లో కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొన్నారు. వీరు మాట్లాడుతూ సంఘం సభ్యులందరూ ఐకమత్యంతో ఉండాలని ఇలాంటి మంచి కార్యక్రమాలు ఎన్నో చేయాలని దైవభక్తి ఆధ్యాత్మికత చింతన తప్పకుండా పాటించాలని యువత సన్మార్గంలో నడవాలని ఆయన కోరుకున్నారు. వీరితోపాటు మాజీ



జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, తోట శ్రీనివాస్,లింగస్వామి గౌడ్, శరత్ గౌడ్, పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఉలి బాడిసే ఉద్యమానికి తరలి వెళ్లిన విశ్వబ్రాహ్మణులు



కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 25కథలాపూర్ మండలంలోని మండలంలోని పోతారం, సిరికొండ, తండ్రియాల, పోసానిపేట గ్రామాల నుండి విశ్వబ్రాహ్మణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు ఈ సందర్భంగా తమ డిమాండ్లను నెరవేర్చాలని, ఏ ప్రభుత్వం వచ్చిన విశ్వబ్రాహ్మణులను పట్టించుకోవడంలేదని, ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని, ఆయా గ్రామాల విశ్వబ్రాహ్మణ అధ్యక్షులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శంభోజి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు సిహెచ్ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు భూమయ్య ఉపాధ్యక్షులు జి నరేష్ బాబు, ఐ రమేష్, పి గంగాధర్, పి జనార్దన్, పి శ్రీనివాస్, పి తరుణ్, జి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

## బదిలీపై వెళ్తున్న ఫీల్డ్ ఆఫీసర్ కు ఘన వీడ్కోలు



వీర్నపల్లి తెలంగాణ పత్రిక మార్చ్ 25: రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు లో రెండు సంవత్సరాలు పని చేసిన ఫీల్డ్ ఆఫీసర్ రవివర్మ , ఉద్యోగ బదిలీ లో భాగంగా వీర్నపల్లి నుండి ముస్తాబాద్ తెలంగాణ గ్రామీణ బ్యాక్ కు మేనేజర్ గా బదిలీ కావడం జరిగింది. బదిలీ అయిన ఫీల్డ్ ఆఫీసర్ కు తోటి సహెూద్యోగులు సాల్వా కప్పి ఘనంగా వీడ్కోలు చేశారు...ఈ కార్యక్రమంలో మేనేజర్ మథం సంతోష్ , క్యాషియర్ జె శ్రవణ్, అటెండర్ ఎస్ డి షకీల్ ,గోల్డ్ అప్రైసర్ అశోక్, పాల్గొన్నారు.

## జమ్మికుంట పశువుల వార సంత వేలంపాట గురువారానికి వాయిదా..



హుజురాబాద్ మార్చి 25 (తెలంగాణ పత్రిక) కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటిలో 25-03-2025 మంగళవారం రోజున కమిషనర్ ఎండి ఆయాజ్ అధ్యక్షతన పశువుల వారంసంత మరియు త్రై-బజార్ ఫీజులు వసూలు చేసుకొనుటకు బహిరంగ వేలమును నిర్వహించబడింది. ఇట్టి వేలములో 9 మంది మాత్రమే హజరు అయినారు. కావునా సరిఅయిన కోరము పాజరు కాకపోడంతో తిరిగి తేది: 27-03-2025 గురువారం రోజున మధ్యాహ్నం 03.00ని॥లకు వేలము నిర్వహించబడును.కావున ఆసక్తి కలిగిన వారు, వేలములో పాల్గొనదలచిన వారు కమిషనర్, పురపాలక సంఘం-జమ్మికుంట పేరున ఏదైనా జాతీయ బ్యాంకు నుండి రూ 2,00,000/-ల డిపాజిట్ డి.డి. రూపకముగా తేది: 26-03-2025 రోజున సా 4.00 గం॥ల లోగా కార్యాలయములోని పౌర సేవా కేంద్రములో సమర్పించగలరు. అదే విధముగా రూ 20,00,000 ల సాల్వేన్సి సర్టిఫికేట్ మరియు నో-డ్యూ సర్టిఫికేట్లు డి.డి.తో పాటుగా జతపర్చగలరనిజమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలియజేశారు.

# ఎడ్యుకేషనల్ హబ్‌గా కరీంనగర్....

- ఇంజినీరింగ్, లా కాలేజ్ మంజూరుతో విద్యారంగం మరింత అభివృద్ధి..
- విద్యా రంగంలో సీఎం రేవంత్ రెడ్డి విప్లవాత్మక కార్యక్రమాలు..
- దేశంలోనే అత్యుత్తమ గుర్తింపు తెస్తున్న ముఖ్యమంత్రి
- శాతవాహన యూనివర్సిటీకి లా కాలేజీ , హుస్నాబాద్ లో ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, ఇందుకు కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 25ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగంలో చేపడుతున్న విప్లవాత్మక మార్పులతో కరీంనగర్ ఉమ్మడి జిల్లా రాబోయే కాలంలో ఎడ్యుకేషనల్ హబ్ గా మారబోతున్నదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కరీంనగర్ లోని శాతవాహన యూనివర్సిటీకి లా కాలేజీ, హుస్నాబాద్ లో ఇంజినీరింగ్ కాలేజ్ మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇందుకోసం ప్రత్యేకంగా కృషి చేసిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మంగళవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ కి లా కాలేజ్, హుస్నాబాద్ కు ఇంజనీరింగ్ కాలేజ్ మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళాశాలలు ప్రకటించారని, మూడు నెలల లోపే వాటిని మంజూరు చేస్తూ హామీని నిలబెట్టుకోవడం చారిత్రాత్మకమన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల కరీంనగర్ జిల్లాలో విద్యారంగం కుంటుపడిందని తెలిపారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కనీసం కరీంనగర్ కు మెడికల్ కాలేజ్ మంజూరు చేయలేదని మండిపడ్డారు. మెడికల్ కాలేజ్ ఏర్పాటు కోసం గతంలో ప్రస్తుత మంత్రి పొన్నం ప్రభాకర్ అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కరీంనగర్ కు మెడికల్ కళాశాల మంజూరు చేశారని పేర్కొన్నారు. మెడికల్ కళాశాల ఏర్పాటులో మంత్రి పొన్నం ప్రభాకర్ కీలకపాత్ర పోషించారని తెలిపారు. బిఆర్ఎస్ పాలకులు గత పదేళ్ల కాలంలో విద్యారంగాన్ని భ్రష్టు పట్టించారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగ అభివృద్ధికి అనేక విప్లవాత్మకమైన కార్యక్రమాలు చేపడుతున్నారని రాజేందర్ రావు తెలిపారు. ప్రతి ఏటా ప్రభుత్వం బడ్జెట్లో విద్య రంగానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నదని చెప్పారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లోనూ ప్రభుత్వం విద్య శాఖకు ఈ 23,108 కోట్ల రూపాయలు కేటాయిం చిందని రాజేందర్ రావు పేర్కొన్నారు. డా.బి.ఆర్. అంబేద్కర్ దూరదృష్టితో అర్ధ శతాబ్దానికి పూర్వం చెప్పిన ఈ మాటలు నేటికీ మన సమాజానికి వర్తిస్తాయనీ, అందులో భాగంగానే యువతకు శాస్త్ర- సాంకేతిక నైపుణ్యతను పెంపొందించే ఉద్దేశ్యంతో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని హైదరాబాదులో ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. డా.బి.ఆర్.అంబేద్కర్ కలలు కన్న విద్యావ్యవస్థను తయారు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని చెప్పారు. దీనికోసమే రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 58 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణానికి 11, 600కోట్ల రూపాయలు మంజూరు చేసిందని వెల్లడించారు. ముఖ్యమంత్రి తీసుకున్న ఈ నిర్ణయం ఒక చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ప్రతి నియోజక వర్గంలో కనీసం ఒక యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ను ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నదని తెలిపారు. శాతవాహన యూనివర్సిటీ పరిధిలో హుస్నాబాద్లో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో బీటెక్ సీఎస్ఈ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఐటీ, ఈసీఈ బ్రాంచులను ఏర్పాటు చేయనున్నారని తెలిపారు. ఇంజినీరింగ్ కాలేజీ నిర్మాణానికి రూ.44.12 కోట్లు కేటాయించగా అందులో రూ. రూ.29.12 కోట్లు ప్రస్తుతం ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు. శాతావాహన వర్సిటీలో ఏర్పాటు చేయనున్న లా కాలేజీలో మూడేళ్ల కోర్సు, రెండేళ్ల కోర్సు(మేధో సంపత్తి చట్టం)లో అడ్మిషన్లను ఇవ్వనున్నారని తెలిపారు. ఈ కాలేజీ నిర్మాణానికి మొత్తం రూ.22.96 కోట్లు కేటాయించగా.. అందులో ప్రస్తుతం రూ.5 కోట్లు మంజూరు చేశారనీ, మొత్తంగా రూ.67.08 కోట్లను ప్రభుత్వం ఈ రెండు కాలేజీలకు కేటాయించనుందని రాజేందర్రావు పేర్కొన్నారు.

# కరీంనగర్ జిల్లాకు మంజూరైన ఇంజనీరింగ్ కళాశాలని హుస్నాబాద్ కు తరలించడం సరికాదు

- కరీంనగర్ కేంద్రంగా ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలి
- సిపిఐ నగరకార్యదర్శి,సహాయ కార్యదర్శి సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజు కౌన్సిల్ సభ్యులు న్యాలపట్ల రాజు.

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 25: కరీంనగర్ జిల్లాకు మంజురు అయిన ఇంజనీరింగ్ కళాశాలను పొన్నం ప్రభాకర్ తన శాసనసభ నియోజకవర్గంలోని హుస్నాబాద్ కి తరలించడం పట్ల సిపిఐ కరీంనగర్ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు, కౌన్సిల్ సభ్యులు న్యాలపట్ల రాజు విచారం వ్యక్తం చేశారుకరీంనగర్ నగరంలో ఉన్న శాతవాహన యూనివర్సిటీకి అనుబంధంగా ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల నిర్మిస్తే కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రజలకు ఎంతగానో ఉపయోగపడేదని తను జన్మనిచ్చిన ప్రాంతంలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ రావడం పొన్నం కి ఇష్టం లేదా? అని ప్రశ్నించారు. కరీంనగర్ చుట్టుపక్కల ఉన్న అన్ని జిల్లాల్లో ఇంజనీరింగ్ కళాశాలు ఉన్నాయని కరీంనగర్ నగర కేంద్రంగా ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తే విద్య హబ్ గా కరీంనగర్ మారుతుందని పొన్నం ప్రభాకర్ తన వ్యక్తిగత స్వార్థం కోసం కరీంనగర్ కాకుండా సిద్దిపేట జిల్లాహుస్నాబాద్ లో నెలకొల్పడం విడ్డూరంగా ఉందన్నారు. కరీంనగర్ నుండి హుస్నాబాద్ వెళ్లే దారిలో నిర్మించిన ప్రజలు సంతోషించే వారని కానీ తన ఇష్టారాజ్యంగా ఎక్కడో మారుమూల ప్రాంతంలో నిర్మిస్తామనే ఆలోచనను విరమించుకోవాలన్నారు వెంటనే ప్రభుత్వం ఇంజనీరింగ్ కళాశాల కరీంనగర్ జిల్లాలో నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సురేందర్ రెడ్డి,పైడిపల్లి రాజు,న్యాలపట్ల రాజులు ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు.




# బిఆర్ఎస్‌కు ప్రజలు వీఆర్ఎస్ ఇచ్చిన ఇంకా వాళ్ళ బుద్ధి మారడం లేదు..

- బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 26:బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు వి ఆర్ ఎస్ ఇచ్చి గద్దె దించిన ఇంకా ఆ పార్టీ నేతలకు బుద్ధి రావడం లేదని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాస్ విమర్శించారు. మంగళవారం కరీంనగర్ లో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ కరీంనగర్ లో నిర్వహించిన సన్నాహక సమావేశం లో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బిజెపి పై, కేంద్ర మంత్రి బండి సంజయ్, అయోధ్య రామ మందిర అక్షింతలపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ ప్రతి సారి హిందువుల మనోబాలు దెబ్బతినేలా వాక్యలు చేయడం బాధాకరమన్నారు.కేటీఆర్ అయోధ్య నుండి వచ్చినవి అక్షింతలు కావు., రేషన్ బియ్యం తెచ్చి అక్షింతల పేరుతో పంచి ప్రజలను మోసం చేశారని వాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఒక వర్గం ఓట్ల కోసం, మద్దతు కోసం యావత్తు హిందు సమాజాన్ని కించ పరిచేలా కేటీఆర్ వ్యాఖ్యలు చేయడం శోచనీయమన్నారు. కేటీఆర్ మీ వ్యాఖ్యలను హిందూ సమాజం గమనిస్తుందని హిందువుల మనోబాలను కించ పరుస్తే మీ పార్టీకి పుట్టగతులు ఉండవని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఎన్నికల్లో తగిన రీతిలో ప్రజలు బుద్ధి చెప్పినప్పటికీ బిఆర్ఎస్ నాయకుల తీరు మారడం లేదన్నారు. జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ పార్టీ అడ్రస్ లేకపోకుండా పోయిందని , అలాంటి పార్టీ నేతలు బిజెపిపై, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై అనవసర వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన అభివృద్ధి గురించి టిఆర్ఎస్ నేతలకు తెలియకపోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. కరీంనగర్ జిల్లాలో బండి సంజయ్ కుమార్ నాయకత్వం లో చాలా అభివృద్ధి పనులు దిగ్విజయంగా కొనసాగుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో కరీంనగర్ అభివృద్ధి కోసం నిధులు తెచ్చిన ఘనత బండి సంజయ్ కుమార్ కె దక్కుతుందన్నారు. పెద్ద ఎత్తున స్మార్ట్ సిటీ నిధులు వందల కోట్లు తెచ్చి కరీంనగర్ నగరాన్ని పూర్తిగా అభివృద్ధి చేసిన ఘనత బండి సంజయ్ కుమార్ కె దక్కుతుందన్నారు. నగరంలో ప్రజలు ఎదుర్కుంటున్న మంచి నీటి సమస్యలు, రైల్వే ఓవర్ బ్రిడ్జ్ సమస్యలు, నేషనల్ హైవేలు, గ్రామాల్లో అంతర్గత రహదారులు, ఇలా అనేక సమస్యలకు పరిష్కారం చూపిన నాయకులు బండి సంజయ్ అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కరీంనగర్ కు చేసిన అభివృద్ధిపై ఆత్మ విమర్శన చేసుకోవాలన్నారు. కరీంనగర్ నగరానికి కేబుల్ బ్రిడ్జ్ అని తెచ్చి., వేసిన రోడ్లు లేచి పోయి బిగించిన లైట్లు రాకుండ కళావిహీనంగా తయారు చేశారన్నారు.మానేరు రివర్ ఫ్రంట్ అతి గతి లేకుండా పోయిందని విమర్శించారు. బిఆర్ఎస్ వందల కోట్ల రూపాయలతో, కాంట్రాక్టర్లతో కుమ్మక్కై చేపట్టిన నాసిరకం పనులు సజీవ సాక్ష్యాలుగా కనిపిస్తున్నాయన్నారు. ఇది మీ బిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి అనే విషయం గుర్తుంచుకోవాలన్నారు.బండి సంజయ్ హయాంలో నగరంలో జరిగిన రోడ్లు, లైట్లు, పార్కులు, త్రాగు నీరు, లాంటి అభివృద్ధి పనులు ప్రజలకు కనిపిస్తున్నాయన్నారు. ప్రజలకు అంతా తెలుసు ఎవరు ఏం చేస్తున్నారో అన్ని విషయాలు గమనించే బండి సంజయ్ కుమార్ ను పార్లమెంటు ఎన్నికల్లో రెండోసారి భారీ మెజారిటీతో గెలిపించారన్నారు. ఆ గెలుపే ఆయన చేసిన అభివృద్ధి కి నిదర్శనమ్మన్నారు.ఇవన్ని తెలిసి మోడి నాయకత్వం, భారతీయ జనతా పార్టీ ని కేటీఆర్ , బిఆర్ఎస్ నేతలు విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. భారతీయ జనతా పార్టీ ని, నాయకులను చులకన చేసి మాట్లాడం మానుకోవాలని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. భారతీయ జనతా పార్టీ నాయకత్వాన్ని విమర్శిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని, ప్రజలంతా ఒక్కటయ్యే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు..



## డిప్యూటీ సిఎంని సత్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్, కరీంనగర్ జిల్లా ఎమ్మెల్యేలు..

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 25:శాతవాహన యూనివర్సిటీ కి హుస్నాబాద్ లో ఇంజనీరింగ్ కాలేజి, కరీంనగర్ లో లా కాలేజి మంజూరు చేస్తూ ఉత్తర్వులు రావడం పట్ల అసెంబ్లీ లో డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క ని సత్కరించి ధన్యవాదాలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ , మేడిపల్లి సత్యం , శాతవాహన యూనివర్సిటీ వీసీ ఉమేష్ కుమార్..



## ఎంజెపిబీసీ రెసిడెన్షియల్ స్కూళ్లలో ప్రవేశాలకు అప్లై చేసుకోండి..

- యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి..

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మార్చి 25,తెలంగాణ రాష్ట్ర మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సంఘం 2025-26 విద్యా సంవత్సరం 6,7,8,9 వ తరగతుల బ్యాక్ లాక్ సీట్ల కోసం నోటిఫికేషన్ విడుదలైందని తెలియజేస్తూ, యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి మాట్లాడుతూ... ఎం జె పి బిసి రెసిడెన్షియల్ లో ప్రవేశాలకుదరఖాస్తు చివరి తేదీ 31-03-2025, కావున అడ్మిషన్ ప్రవేశ పరీక్ష కోసం ఆధునిక గ్రామ దర్శిని నా కంప్యూటర్ సెంటర్లో ఆన్లైన్లో అప్లికేషన్ ఉచితంగా అప్లై చేయబడును.ప్రస్తుతం 5 నుండి 9 వ తరగతి చదువుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులు ఆన్లైన్లో అప్లై చేసుకోవాలి, ఏప్రిల్ 20 ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు.విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఉచిత నాణ్యమైన మంచి ప్రమాణాల విద్యను అభ్యసించడానికి ఉపయోగపడుతుందన్నారు.

# గోదాముల లో పనిచేస్తున్న ల కార్మికుల సమస్యలను పరిష్కరించండి

**- కరీంనగర్ ఇన్చార్జి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఆఫీసర్ కి మెమోరాండం ఇచ్చిన నాయకులు**

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 25: కరీంనగర్ లో తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లాలో వివిధ గోదాముల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై మంగళవారం కరీంనగర్ ఇన్చార్జి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఆఫీసర్ ను యూనియన్ జనరల్ సెక్రటరీ అన్నేడి వెంకటరెడ్డి,జిల్లా కార్యదర్శి కొమ్ము మధుకర్, కార్యవర్గ సభ్యులైన ఎలకలపల్లి రాజు,నగునూరు గోదాం గట్టయ్య, తిరుపతి,బొమ్మకల్లు గోదాంవారు కలిసి మెమోరండం సమర్పించారు. హమాలీ కార్మిక స్థితిగతులను వారికీ వివరించగా వారు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనిగోదాములన్నిటికి సంబంధించిన వారందరినీ ఒక తేదీ నిర్ణయించి జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేస్తానని సానుకూలంగా వారు చెప్పడం జరిగినది. గోదాము కాంట్రాక్టర్లు, ఓనర్ల అడ్రస్సులతోపాటుమన యూనియన్ తరపున ఉమ్మడి జిల్లాలో ఏఏ గోదాములలో ఎలాంటి మస్యలున్నవో లిఖితపూర్వకముగా రాసి ఇవ్వవలసినదిగా కోరారు. గోదాంలలోని




సమస్యల గురించి వివరంగా సేకరించాలని యూనియన్ నాయకులైన కొమ్ము మధు కి బాధ్యతను అప్పగించారు.ఇన్చార్జ్ రీజినల్ మేనేజర్ స్టేట్ వేర్హౌస్ కార్పోరేషన్ కరీంనగర్ ని కలిసి హమాలి కార్మిక సమస్యల గురించిమెమోరండం ఇచ్చి రీజనల్ మేనేజర్ తో ఫోన్లో మాట్లాడటం జరిగినది.వారు హమాలీ కార్మికుల సమస్యలపై సహకరిస్తానని తెలపారు.జిల్లా కలెక్టర్ ని కలిసి కార్మికుల సమస్యలపై మెమోరండం ఇవ్వనున్నట్లు యూనియన్ నాయకులు తెలిపారు.

# పార్లమెంట్ ముట్టడిలో జమ్మికుంట యూత్ కాంగ్రెస్

**- నిరుద్యోగుల పక్షాన యువజన కాంగ్రెస్ ఐక్యతను చాటుతూ కదం తొక్కిన ఛలో ఢిల్లీ..**
**- జమ్మికుంట యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్.**

హుజురాబాద్ మార్చి 25 (తెలంగాణ పత్రిక)ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ పిలుపు మేరకు చేపట్టిన సంసద్ ఘోరావ్ పార్లమెంట్ ముట్టడి కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల నాయకులు పాల్గొన్నారు.మంగళవారం రోజున ఢిల్లీ జంతర్ మంతర్ లో మార్చ్ ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, నిరుద్యోగుల పక్షాన ఉద్యోగం ఇవ్వండి కానీ సంకెళ్ళు కాదు అంటూ నినాదాలు ఇచ్చి పార్లమెంటు ను ముట్టడి చేశారు. దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం నియంతృత్వం పరిపాలనకు వ్యతిరేకంగా, అన్ని రాష్ట్రాల నుండి యూత్ కాంగ్రెస్ నాయకులు వేలాదిగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మత్తుకు బానిసలుగా మార్చి నిరుద్యోగ జీవితాలతో ఆటలాడుద్దొని హెచ్చరించారు.బీజేపీ నియంతృత్వ పోకడలకి నిరసనగా జాతీయ



యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ మరియు ఇంచార్జి కృష్ణా అల్లవారు ఆదేశాల మేరకి తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి మరియు యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సురభి త్రివేది ఆధ్వర్యంలో ఢిల్లీలో జరగిన సంసద్ ఘోరావ్ పార్లమెంట్ ను ముట్టడి చేసి యువజన కాంగ్రెస్ ఐక్యతను చాటారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ వెంట ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శి యేబుషి అజయ్, కార్తీక్ తదితరులు ఉన్నారు.

# కథలాపూర్ తహసిల్దార్ కార్యాలయం ముందు ఆశా వర్కర్ల ధర్నా



కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 25 జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల వారు మండల తహసిల్దార్ కార్యాలయం ముందు వేములవాడ– కోరుట్ల ప్రధాన రహదారి పై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు ఆశా వర్కర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మా ఆశా వర్కర్ లపై చిన్నచూపు చూస్తుంది నిన్నటి రోజున మా ఆశ వర్కర్ల ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం మా సహోదరి తోటి ఆశ వర్కర్ నిన్నటి రోజున హైదరాబాదులో తలపెట్టిన ప్రభుత్వ నిరసన కార్యక్రమానికి వెళ్లగా అక్కడ మరణించింది దానికి ప్రభుత్వమే బాధ్యత వహిస్తూ వారి కుటుంబానికి 50 లక్షల ఎక్స్ గ్రేషియా తో పాటు వారి కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించాలని కోరారు మా ఆశ వర్కర్లకు అధికారంలోకి రాగానే ఇస్తానని చెప్పినా హామీలను ఈ ప్రభుత్వం పట్టించుకోని నెరవేర్చాలని ఆశా వర్కర్ల యొక్క నెలసరి జీతం పెంచాలని మా ఆశ వర్కర్లకు రెగ్యులైజేషన్ తోపాటు ఆరోగ్య భీమా కనిపించాలని ప్రజాస్వామ్యంలో కార్మికులు తమ హక్కుల కోసం మాట్లాడే పరిస్థితి లేకుండా ఈ ప్రభుత్వం అనుసరిస్తూ ఆశ వర్కర్ల యొక్క సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం ముందడుగు వేయాలని లేనిచో రానున్న రోజుల్లో భారీ ఎత్తున మా యొక్క నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు ఆశా వర్కర్లు పాల్గొన్నారు

# ఆర్ జీ1 ఏరియాలో 29 మందికి కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలు అందజేత...

**- సి అండ్ ఎండి డి ఎన్.బలరాం ఐఆర్ఎస్ చొరవతో ఉత్తర్వులు - ఆర్జీ-1జనరల్ మేనేజర్ లలిత్ కుమార్**

రామగుండం /గోదావరిఖని :మార్చి 25( తెలంగాణ పత్రిక ప్రతినిధి) ఆర్ జీవన్ జిఎం కార్యాలయంలో మెడికల్ ఇన్ వాలిడేషన్ మరియు చనిపోయిన (ఎన్ సి డబ్ల్యూ ఏ) ఉద్యోగుల డిపెండెన్స్ 29 మందిలో 27 మంది పురుషులు ఇద్దరు మహిళలకు కారుణ్య నియామక ఉద్యోగ ఉత్తర్వులు జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా లలిత్ కుమార్ మాట్లాడుతూ సి అండ్ ఎండి బలరాం ఐ ఆర్ ఎస్ ప్రత్యేక చొరవతో కారుణ్య నియామక ఉత్తర్వులు అందించడం జరుగుతుందని మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న వారు వెంటనే ఫిట్ అవ్వడం వెనువెంటనే డిపెండెంట్ కింద పోస్టింగ్ అందించడం జరిగిందని పేర్కొన్నాడు నూతనంగా ఉద్యోగంలో చిరబోవు ఉద్యోగులు కంపెనీ అభివృద్ధికి పాటుపడాలని సింగరేణి భవిష్యత్తు యువ ఉద్యోగుల



చేతుల్లోనే ఉందని ఆర్జీ1 జిఎం లలిత్ కుమార్ పేర్కొన్నాడు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం.గోపాల్ సింగ్ డిజిఎం పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు సి ఎం ఓ ఏ ఐ అధ్యక్షులు బి.మల్లేష్, ఎ ఐ టి యు సి డిప్యూటీ సెక్రటరీ ఎల్లయ్య బ్రాంచ్ సెక్రటరీ ఆరెల్లి పోశం, సీనియర్ పిఒలు శ్రావణ్ కుమార్ హనుమంతరావు,నాయకులు రంగు శ్రీను,సంతోష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి పదవిపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

కాంగ్రెస్ పార్టీ నేత, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవిపై కీలక వ్యాఖ్యలు చేశారు. తనకు మంత్రి పదవి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ, హోంమంత్రిత్వ శాఖ అంటే తనకు ఆసక్తి ఉన్నప్పటికీ, అధిష్ఠానం ఏ బాధ్యతలు అప్పగించినా సమర్థవంతంగా నిర్వహిస్తానని స్పష్టం చేశారు. ప్రజల పక్షాన నిలబడతానని అన్నారు. ప్రస్తుతానికి తనకు ఢిల్లీ నుండి ఎలాంటి సమాచారం అందలేదని వెల్లడించారు.నిన్న ఢిల్లీలోని ఇందిరా భవన్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలతో సమావేశమయ్యారు. మంత్రి వర్గ విస్తరణతో సహా పలు అంశాలపై వారు చర్చించారు. వివిధ సామాజిక వర్గాల నుంచి నలుగురు లేదా ఐదుగురికి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో స్థానం లభించే అవకాశం ఉందని సమాచారం.

# రాంచరణ్ జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంకు హాజరైన పురమల్ల శ్రీనివాస్

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 25:కరీంనగర్ గవర్నమెంట్ హాస్పిటల్లోని బ్లడ్ బ్యాంక్ లో... సినీ నటుడు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వేడుకలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర చిరంజీవి యూత్ త్ పిలుపు మేరకు గాలిపెల్లి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం కార్యక్రమానికి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ పురుమల్ల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరైనారు.సినీ హీరోల అభిమానులను సేవా కార్యక్రమాల వైపు మళ్లించిన ఘనత పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి దేనని, రక్తదానం వల్ల ప్రమాదాల్లో గాయపడ్డ వారిని, అత్యవసర సమయాల్లో క్షతగాత్రుల ప్రాణాలను కాపాడగలిగిన వారిమి అవుతామని ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత కలిగి రక్తదానం చేయాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో తాటిపల్లి ప్రభు, కిమ్ ఫాహద్, గట్టు ప్రశాంత్, మంథని సూరి, గాలి శ్రీను, గసికంటి



గణేష్, కందుకూరి శివ, గుమ్మడి మధు, రుద్రారం వినయ్, ఎల్కటూరి మహేష్ బాబు, నాగరాజు, కరుణాకర్ మరియు పెద్ద సంఖ్యలో మెగా అభిమానులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ ఆపదలో ఉన్న కార్యకర్తలను పరామర్శలు

గంగాధర (తెలంగాణ పత్రిక మార్చి 25)గంగాధర మండలం పలు గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఆపదలో ఉన్న కార్యకర్తలను పరామర్శించారు గర్షకుర్తి గ్రామంలో కోలకాని గణేష్ పక్షవాతంతో బాధపడుతుంటే వెళ్లి పరామర్శించి వారికి ధైర్యం చెప్పారుఅలాగే గర్శకుర్తిలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన తడకమడ్ల వెంకటరెడ్డి కుటుంబ సభ్యులను ను పరామర్శించడం జరిగింది ఆచంపెల్లి గ్రామంలో ఇటీవలే మరణించిన బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త ఆరే లచ్చయ్య కుటుంబంను కలిసి ధైర్యం చెప్పడం జరిగింది రంగారావు పల్లె గ్రామంలో ఇటీవలే మరణించిన ధ్యావ సుభద్ర కుటుంబాన్నికలసి పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆకుల మధుసూదన్ కంకణాల విజేందర్ రెడ్డి ధ్యావ మధుసూధన్ రెడ్డి వేముల దామోదర్ రామిడి సురేందర్ పాశం



కుమార్ తడిగొప్పుల రమేష్ ,కొలిపాక లవకుమార్, కొమురయ్య, మల్లయ్య, మామిడి అఖిల్, బుర్ర అజయ్ తదితరులు పాల్గొన్నారు

# హర్షిత రెడ్డి మరణంతో పోతిరెడ్డిపల్లిలో విషాద ఛాయలు..

**- శోకసముద్రంలో తల్లిదండ్రులు..**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మార్చి 25. వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, రిటైర్డ్ అటవీశాఖ అధికారి పరిపాటి రవీందర్ రెడ్డి – విజయ రెడ్డి దంపతుల కుమార్తె హర్షిత రెడ్డి



అమెరికాలో అనారోగ్య కారణాలతో మంగళవారం మృతి చెందింది. మరణ వార్త తెలియగానే పోతిరెడ్డిపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గ్రామస్తులు మాట్లాడుతూ.. అతి చిన్న వయసులోనే అనారోగ్య కారణాలతో మరణించడం చాలా బాధాకరమని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, భగవంతుని ప్రార్థిస్తామన్నారు.

# అభిమానానికి చిరునామా... కేటీఆర్ టీ స్టాల్

సిరిసిల్ల టౌన్ మార్చి 25 (తెలంగాణ పత్రిక)అభిమాన నాయకుడి పేరిట చేసిన చిరు వ్యాపారం ఛిన్నా భిన్నమై వీధిన పడేయగా...అండగా ఉంటాం అన్న హామీని నమ్ముకున్న నాయకుడు నిలబెట్టగా... సిరిసిల్ల పట్టణ నడిబొడ్డు గాంధీ చౌక్ సాక్షిగా తన అభిమాన నేత "కే టి ఆర్" పేరుతో ఓ "కే టి ఆర్ టీ స్టాల్ " ఠీవి గా నిలబడింది. టీ ప్రియులను రమ్మని ఆహ్వానిస్తుంది.ఓ వీరాభిమాని.. ఓ టీ స్టాల్.. ఆ టీ స్టాల్ కు తన అభి మాన నేత పేరు.. అంతే !!ఓ కలలా బతుకమ్మ ఘాట్లో మాయమై గాంధీ చౌక్ వద్ద రూపు రేఖలు మార్చుకొని, అందరి దృష్టిని తనవైపు లాక్కుంటున్న ఆ టీ స్టాల్ పేరు... "కేటీఆర్ టీ స్టాల్".అతని పేరు బత్తుల శ్రీనివాస్. టి అమ్ముతూ కుటుంబాన్ని పోషించే చిరు వ్యాపారి. బతుకమ్మ ఘాట్ వద్ద టీ కొట్టు నడుపుకుంటున్న శ్రీనివాస్ ఒక్కసారిగా వార్తల్లో వ్యక్తి అయ్యాడు. కేటీఆర్ వీరాభిమాని అయిన శ్రీనివాస్ అతని ఫోటో, పేరు తో టీ కొట్టు నడుపుకుంటూ ఉండగా ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో వివాద రూపు దాల్చింది. ట్రేడ్ లైసెన్స్ లేదన్న కారణంతో మున్సిపల్ అధికారులు టీ కొట్టు తొలగించడం తర్వాత టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగాయి. ఈ నేపథ్యంలో ఉపాధి కోల్పోయిన శ్రీనివాస్ ఆవేదనకు స్పందించిన స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ తాను అండగా నిలబడతానని హామీ ఇచ్చారు. తాను ఇచ్చిన హామీలో భాగంగా ఆదివారం




సిరిసిల్లకు వచ్చిన కేటీఆర్, గాంధీ చౌక్ లో అద్దె గదిలో అన్ని హంగులతో ఏర్పాటు చేసిన కేటీఆర్ టీ స్టాల్ ను ఎమ్మెల్సీ ఎలగందుల రమణతో కలిసి ప్రారంభించారు. పండగ వాతావరణం లో, బీఆర్ఎస్ శ్రేణులతో టీ స్టాల్ ప్రారంభం కాగా ప్రధాన రహదారిపై ఉన్న ఆ టీ స్టాల్ సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ అయింది. అభిమానించిన శ్రీనివాస్ కు అండగా నేనున్నానని కేటీఆర్ ఆసరాగా నిలవగా, అభిమానిని అక్కున చేర్చుకుని తానిచ్చిన హామీని అక్షరాల నిలబెట్టుకున్న తన అభిమాన నేతకు జీవితాంతం తమ కుటుంబం రుణపడి ఉంటుందని కేటీఆర్ టీ స్టాల్ యజమాని బత్తుల శ్రీనివాస్ కృతజ్ఞతా పూర్వకంగాపేర్కొన్నారు.

# బోయిని అశోక్ కుటుంబాన్ని పరామర్శించిన సీపీఐ జాతీయ, రాష్ట్ర నాయకులు చాడ వెంకటరెడ్డి, కలవేన శంకర్

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 25: భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్ మాతృ మూర్తి బోయిని చిలకమ్మ అనారోగ్యంతో మృతిచెందడంతో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ లు అశోక్ తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలోని బోయిని చిలుకమ్మ చిత్రపటానికి పూలమాలవేసి వెంకటరెడ్డి తో పాటు సిపిఐ నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ చిలుకమ్మ కమ్యూనిస్టు పార్టీ సభ్యురాలుగా పార్టీ కోసం పనిచేసిందని, గ్రామంలో ఏ ఎన్నికలు జరిగినా కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసేదని, తాను మొదటిసారి సర్పంచ్ గా ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు చిలుకమ్మ తో పాటు ఆమె భర్త వీరయ్య తనకు అండదండగా నిలిచాడని,గెలుపులో కీలక పాత్ర పోషించాడని, వారి కుమారులైన అశోక్,పటేల్ ఇద్దరూ సిపిఐ లో క్రియాశీలకంగా పనిచేస్తున్నారని, అశోక్ కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా, పటేల్ రేకొండ గ్రామ శాఖ కార్యదర్శిగా కొనసాగుతున్నారని, వీరిద్దరూ పలు బాధ్యతలు నిర్వహిస్తూ గత 30 సంవత్సరాలకు పైగా పార్టీ కోసం పని చేస్తున్నారని, చిలకమ్మ పార్టీకి చేదోడు వాదోడుగా తన కుటుంబ సభ్యులను అర్థం చేసుకొని



ఉండేదని అలాంటి ఆమె అనారోగ్యంతో మృతి చెందడం అత్యంత బాధాకరమని పార్టీ వారి కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని చాడ వెంకటరెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పెద్దపల్లి మంచిర్యాల జిల్లాల కార్యదర్శి తాండ్ర సదానందం రామడుగు లక్ష్మణ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మేకల దాసు గడిపే మల్లేష్ కసిరెడ్డి మణికంఠ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు అందే స్వామి,జాగీరు సత్యనారాయణ, గూడెం లక్ష్మి మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు ముద్ర కోల రాజయ్య బూడిద సదాశివ సీనియర్ నాయకులు తేరాల సత్యనారాయణ లతో పాటు తదితరులు పాల్గొన్నారు

## పార్టీ ఫిరాయింపుల కేసులో
# బిఆర్ఎస్ కు షాక్



మొదటి పేజీ తరువాయి

ఈ విషయాలపై తెలంగాణ హైకోర్టులో కూడా పిటిషన్ దాఖలు చేసినట్టు న్యాయవాది గుర్తు చేశారు. నాలుగు వారాల్లో షెడ్యూల్ ఖరారు చేయాలని సింగిల్ జడ్జి తీర్పు ఇచ్చిన విషయాన్ని న్యాయవాదులు కోర్టులో ప్రస్తావించారు. తగిన సమయం అంటే ఎమ్మెల్యేల పదవీకాలం ముగిసేవరకా అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఫిర్యాదు వచ్చి ఎన్ని రోజులు అవుతుందని ఉన్నత న్యాయస్థానం అడిగింది. నాలుగు వారాలైనా షెడ్యూల్ ఫిక్స్ చేయలేదా.!? అని కోర్టు అడిగింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు ఇవ్వలేదని తెలిపారు. ధర్మాసనం వ్యాఖ్యలను చేసిన తర్వాతే నోటీసు లిచ్చిన విషయాన్ని బిఆర్ఎస్ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. మూడు వారాల్లో సమాధానం ఇవ్వాలని నోటీసులు ఇచ్చారు.

కానీ, నోటీసులు ఎటు వెళ్లాయో తెలియదని కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది తెలిపారు. తాము ఫిర్యాదు చేసి ఏడాదైనా స్పీకర్ ఇంకా షెడ్యూల్ చేయలేదన్నారు. ఈ సమయంలో సుప్రీంకోర్టు జడ్జి గవాయ్ స్పందించారు. పార్టీ ఫిరాయింపులకు వార్షికోత్సవం అయిందా అని వ్యాఖ్యానించారు. అదే సమయంలో పార్టీ ఫిరాయింపు విషయంలో ఎప్పటిలాగా తేల్చాలనే దానిపై గత తీర్పులు స్పష్టంగా చెప్పలేదని, అలాంటప్పుడు ఆ తీర్పులను కాదని ఎలా ముందుకు వెళ్లగలమని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. దీంతో ఎప్పుడెప్పుడు ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటుపడుతుందని ఎదురు చూస్తున్న బిఆర్ఎస్ కు షాక్ తగిలినట్టు అయిందని చెప్పవచ్చు.

## రేషన్ అక్రమ రవాణా
# అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్
## రెండు వేర్వేరు కేసుల్లో 9 మందిపై కేసు నమోదు
### నలుగురు నిందితులు రిమాండ్
### మొత్తం 74 క్వింటాళ్ల రేషన్ బియ్యం,రెండు బొలెరో, లారీ స్వాధీనం
### వివరాలను వెల్లడించిన డీఎస్పీ రాజశేఖర్ రాజు



**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మార్చి 25:** నల్గొండ, సూర్యాపేట జిల్లాలోని పల్లెల్లో ఏజెంట్లను నియమించుకొని... రేషన్ బియ్యం తక్కువ ధరకు కొనుగోలు చేసి... కాకినాడ పోర్టుకు, కోళ్ల ఫారాలకు అధిక ధరలకు విక్రయిస్తున్న అంతరాష్ట్ర అక్రమ రేషన్ రవాణ ముఠా సభ్యులు మిర్యాలగూడ మండల పరిధిలో, నాగార్జునసాగర్ బార్డర్ చెక్ పోస్ట్ వద్ద పట్టుబడగా 9 మందిపై కేసు నమోదు చేసి నలుగురిని రిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక డీఎస్పీ ఆఫీస్ లో చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ రాజశేఖర్ రాజు వివరాలను వెల్లడించారు. ఏపీలోని పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం జమ్మిచెట్టు బజారుకు చెందిన మందపాటి నరేందర్ రేషన్ బియ్యం కొనుగోలు చేసి... ఇదే ప్రాంతానికి చెందిన అప్పారావుతో కలిసి రేషన్ బియ్యాన్ని తెలంగాణలోని సూర్యాపేట, నల్గొండ జిల్లాల నుంచి వాడపల్లి మీదుగా సరిహద్దులు దాటేందుకు పైలట్ గా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ నెల 21న మిర్యాలగూడ మండల పరిధిలోని కొత్తగూడెం వద్ద పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన బొలెరో, లారీని తనిఖీ చేయగా లారీలో (66) క్వింటాళ్ల రేషన్ బియ్యం గుర్తించి స్వాధీనపరుచుకున్నట్లు తెలిపారు. లారీ డ్రైవర్ దేవరకొండ అమ్మోరును కష్టడిలోకి తీసుకోగా రేషన్ అక్రమ రవాణా వెనుక మందపాటి నరేందర్, ఇదే పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం ఇందిరానగర్ కు చెందిన మాదినేటి చంద్రశేఖర్, అప్పారావు ఉన్నట్లు చెప్పారన్నారు.

అదేరోజు అమ్మోరును రిమాండ్ చేయగా చంద్రశేఖర్, అప్పారావును రిమాండ్ చేసినట్లు తెలిపారు. వీరి నుంచి రేషన్ బియ్యంతో పాటు బొలెరో, లారీని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నాగార్జునసాగర్ బార్డర్ చెక్ పోస్ట్ వద్ద మరో రేషన్ అక్రమ రవాణ ముఠా పట్టుబడిందన్నారు. ఏపీలోని రెంటచింతలకు చెందిన నెమలి నాగిరెడ్డి, నారాయణ, ఓంకార్ రెడ్డి, మధు... చలకుర్తికి చెందిన సైదిరెడ్డి, నెల్లికల్ వాసి శ్రీధర్ రెడ్డి తో కలిసి గత కొంతకాలంగా రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్నట్లు తెలిపారు. రెండు వేర్వేరు కేసుల్లో ఏపీలోని దాచేపల్లికి చెందిన మాదినేటి చంద్రశేఖర్, రెంటచింతల మండలం మంచికల్లు విలేజ్ కి చెందిన నెమలి నాగిరెడ్డి, దుమ్మా మధు లను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్టు తెలిపారు. అక్రమ రేషన్ రవాణ ముఠా సభ్యులు, సూత్రధారులుగా వ్యవహరిస్తున్న వారిపై రౌడీ షీట్ తెరిచినట్లు తెలిపారు. రేషన్ అక్రమ రవాణా కేసులో మందపాటి నరేందర్, ఇతరులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ రూరల్ సీఐ పీఎన్డి ప్రసాద్, నాగార్జునసాగర్ సీఐ బీసన్న, ఎస్ఐ లు లక్ష్మయ్య, సంపత్ ఉన్నారు.




## పోలీస్ శాఖ అధ్వర్యంలో
# పోలీస్ ముస్లిం సిబ్బందికి ఇఫ్తార్ విందు
### జిల్లా పోలీస్ శాఖ తరుపున ముస్లిం సోదరులకు, సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు - జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్




తెలంగాణ పత్రిక, నల్లగొండ మార్చి 25: రంజాన్ మాసం పురస్కరించుకొని జిల్లా యస్పి ఆద్వర్యంలో పోలీస్ శాఖలో పని చేస్తున్న ముస్లిం సిబ్బందికి పోలీస్ ఆడిటోరియం నందు ఇఫ్తార్ విందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్ జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్ పాల్గొనీ మాట్లాడుతూ పోలీస్ శాఖ తరుపున ముస్లిం సోదరీ, సోదరులకి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ముస్లిం పోలీస్ సిబ్బంది విధులు నిర్వహిస్తూ ఎంతో భక్తశ్రద్ధలతో నెల రోజుల పాటు ఉపవాసాలు చేస్తూన్నారని,రం జాన్ పండుగ సందర్భంగా ఈ సంవ్సరమంతా వారి వారి కుటుంబ సభ్యులతో సుఖ సంతోషములతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆడిషనల్ ఎస్పీ రమేష్,డియస్పి లు శివరాం రెడ్డి, రాజశేఖర్ రాజు, లక్ష్మి నారాయణ శ్రీనివాసులు,సిఐ లు,ఆర్.ఐలు, ఎస్ఐ లు



పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, ముస్లిం, హిందూ మత పెద్దలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చాక చక్యంగా పేకాట రాయుళ్లను పట్టుకున్న పోలీసులు



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–మార్చి 25:– "నారీశక్తి" కార్యక్రమంలో భాగంగా మంగళవారం మహిళాపోలీసులు బ్లూ కోర్ట్, పెట్రో కార్ విధుల్లో భాగంగా ఖానాపూర్ లో పేకాట ఆడుతున్న 7 గురు వ్యక్తులను చాకచక్యంగా పట్టుకుని వారి వద్దనుండి రూ. 3400 లను స్వాదీనం చేసుకుని వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

# దొంగతనం కేసులో నింధితునికి మూడు సంవత్సరాల జైలు శిక్ష...
## ఆరువేల రూపాయలు జరిమానా




వేములవాడ,మార్చి,25, తెలంగాణ పత్రిక. ఒక వ్యక్తిని మోసం చేసి 50,000/- రూపాయలు దొంగతనం చేసిన కేసులో నింధితునికి మూడు సంవత్సరంల కారాగార జైలు శిక్ష ఆరువేల రూపాయలు జరిమానా విధిస్తూ వేములవాడ ప్రథమశ్రేణి న్యాయమూర్తి జ్యోతిర్మయి గురువారం తీర్పు వెల్లడించినట్లు వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు. కొడిమ్యాల మండలం పుడూర్ గ్రామానికి చెందిన ఎమ్ఎల్ నారాయణ ,తండ్రి అంజయ్య వయసు 50 సంవత్సరాలు వేములవాడ ఆర్టీసీ బస్ డిపో ఏడిసి గా పని చేస్తుండగా రోహిత్ బాబులాల్ కాలే తండ్రి ప్రకాష్ కాలే ఏజ్. 27 సూర్య నగర్ కాలనీ,మచ్చ బొల్లారం, అల్వాల్ అనే వ్యక్తి నారాయణ మోసం చేసి 50,000/- రూపాయల దొంగతనంనకు పాల్పడగా నారాయణ తేదీ. 28.10.2023 కేసులో వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి నిందితున్నీ రిమాండ్ కి తరలించడం జరిగింది. విచారణ అనంతరం విచారణ అధికారి అంజయ్య కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా సి ఎం ఎస్ ఎస్. ఐ రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ సురేష్ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టారు. ప్రాసిక్యూషన్ తరుపున విక్రాంత్ కేసు వాది%శీ%చగా పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి జ్యోతిర్మయి నింధితునికి మూడు సంవత్సరంల కారాగార జైలు శిక్షతో పాటు ఆరువేల రూపాయలు జరిమానా విదించడం జరిగిందని పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా
# మాజీ అధ్యక్షుడు మృతి
### - అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ





యాదగిరి (ఫైల్ ఫోటో)

నంగునూరు, మార్చి 25 (తెలంగాణ పత్రిక): ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షుడు గంధమల్ల యాదగిరి(44) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. దండోరా ఉద్యమంలో భాగంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షునిగా రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన గంధ మల్ల యాదగిరి మరణం నర్మెట్ట గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మంగళవారం నర్మెటలో గంధమల్ల యాదగిరి మృతదేహానికి నివాళులు అర్పించారు. అంత్యక్రియల్లో పాల్గొని యాదగిరి పాడె మోశారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలోని ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో పాల్గొన్న గంధమల్ల యాదగిరి ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షునిగా రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమించారు. వర్గీకరణ కోసం జరిగిన ఉద్యమంలో యాదగిరిపై పోలీస్ నమోదయ్యాయి. దీంతో అరెస్టై జైలు జీవితం గడిపారు. దండోరా ఉద్యమంలో మందకృష్ణ మాదిగ కు ఉమ్మడి మెదక్ జిల్లాలో సన్నిహితునిగా అన్నారు. గత కొంతకాలంగా అనారోగ్యం పాలైన యాదగిరి తన పేదరికం కారణంగా సరైన వైద్యం చేయించుకోలేకపోయారు. అనారోగ్యం కారణంగా కిడ్నీలు పనిచేయకపోవడంతో చనిపోయారు. గ్రామంలో సొంత ఇల్లు కూడా లేని గంధ మల్ల యాదగిరికి వృద్ధులైన తల్లిదండ్రులు గంధంమల్ల రాజవ్వ, నారాయణ, భార్య జ్యోతి, కుమార్తెలు సిరి చందన, లాస్య కుమారుడు అయాన్స్ ఉన్నారు. పెద్ద కుమార్తె సిరి చందన నర్మెట ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివుతోంది. ప్రస్తుతం సిరి చందన రాజగోపాలపేటలోని పదవ తరగతి పరీక్షా కేంద్రంలో పదవ తరగతి పరీక్షలు రాస్తోంది. రెండో కుమార్తె నర్మెట్టలోని ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి చదువుతోంది. చిన్న కుమారుడు స్థానిక అంగన్వాడి పాఠశాలలో చదువుతున్నాడు. యాదగిరి భార్య జ్యోతి గ్రామపంచాయతీ కార్మికురాలిగా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. యాదగిరి కుమార్తె సిరి చందన పదవ తరగతి చదువుతున్న నర్మెట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం యాదగిరి అంత్యక్రియల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు.

నర్మెట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాశాఖ అధికారి తగిరెడ్డి దేశి రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు యాదగిరి మృతదేహానికి నివాళులు అర్పించి డబ్బులను అతని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సిరిచందన ను ఓదార్చారు. యాదగిరి మరణ వార్త తెలుసుకున్న ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన ఎమ్మార్పీఎస్ నేతలు భారీగా నర్మెటకు తరలివచ్చి నివాళులర్పించారు. యాదగిరి మరణ విషయం తెలిసిన వెంటనే రంగారెడ్డి జిల్లా పర్యటనలో ఉన్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హుటాహుటిన నర్మెటకు వచ్చారు. మృత దేహానికి నివాళులు అర్పించి యాదగిరి తల్లిదండ్రులు, అతని భార్య పిల్లలను ఓదార్చారు. అంత్యక్రియలు అయ్యేవరకు అక్కడే ఉండి అంతిమయాత్రలో యాదగిరి పాడె మోసి శ్రద్ధాంజలి ఘటించారు. యాదగిరి అంత్యక్రియల్లో అవని దినపత్రిక సంపాదకులు కూతురు రాజిరెడ్డి, బీఎస్పీ ప్రధాన కార్యదర్శి లింగంపల్లి యాదగిరి, ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ తెలంగాణ జాతీయ అధ్యక్షుడు గుర్రాల శ్రీనివాస్ మాదిగ, టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# భూభాగోతాలకు చెక్..!

వరంగల్: భూ సమస్యల పరిష్కారం, భూముల పరిరక్షణ కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకువ చ్చింది. ఈ పోర్టల్ ద్వారానే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. అయితే ధరణి కారణంగా చాలామంది భూముల నమోదులో పొరపాట్లు జరిగాయి. ఎక్కువ తక్కువ భూములు నమోదయ్యాయి. సాగులో లేని భూములను కూడా సాగు భూములుగా చూపించారు. దీంతో రైతులు అధికారుల చుట్టూ ఏళ్లుగా తిరుగుతున్నారు. సీసీఎల్ఏ కొన్ని సమస్యలు పరిష్కరించినా.. ఇప్పటికీ కలెక్టర్ల వద్ద వేలాది దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇక చాలా ప్రభుత్వ భూములు నాయకుల పేరిట పట్టాలు అయ్యాయి. ఈనేపథ్యంలో భూ అక్రమాలకు చెక్ పెట్టేలా కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా భూ భారతి చట్టం అమలు చేయాలని నిర్ణయించింది. ఇటీవలే అసెంబ్లీ, శాసన మండలిలో బిల్లు ఆమోదం పొందింది. గవర్నర్ ఆమోదం కోసం ప్రభుత్వం పంపించింది. గవర్నర్ ఆమోదించగానే చట్టంగా మారుతుంది.అయితే కొందరు అధికారుల తీరుతో భూరికార్డుల్లో తప్పులు జరుగుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. లంచాలకు ఆశపడి, ప్రభుత్వ పెద్దల మాటలు విని, బెదిరింపులకు భయపడి ఇతర కారణాలతో కొందరు అధికారులు రికార్డులు మారుస్తున్నా రు. ఈ క్రమంలో భూ వివాదాలు పెరుగుతున్నాయి. ఈ తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త చట్టంతో భూ సమస్యలకు చెక్ పెట్టాలని భావిస్తోంది.భూ భారతి చట్టాని రాష్ట్ర రెవెన్యూ అధికారులు వ్యతిరేకిస్తున్నారు. అయినా ప్రభుత్వం ముందుకు వెళ్తోంది.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## మగ శిశువును సంరక్షించిన

# పోలీస్ సిబ్బందిని అభినందించిన ఎస్పీ



కామారెడ్డి, మార్చి 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) విధులు నిర్వహిస్తూ స్పందించి మగ శిశువును సంరక్షించిన పెట్రో కార్, బ్లూ కోర్ట్ పోలీస్ సిబ్బందిని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మంగళవారం పోలీస్ క్యాంప్ కార్యాలయంలో అభినందించారు. సోమవారం కామారెడ్డి పట్టణంలో గల వీక్లీ మార్కెట్ సమీపంలో కొందరు వ్యక్తులు ఏదో విషయానికి గొడవ పడుతున్నారని సమాచారం అందుకొని పట్టణ పోలీస్ స్టేషన్ లో పెట్రోల్ కార్ లో డ్యూటీ చేస్తున్న ఏఎస్ఐ రంగారావు బీసీ వెంకటేష్ సిబ్బంది వెంటనే ఆ ప్రాంతానికి వెళ్లి విచారణ చేపట్టారు వారిలో ఒకరికి పుట్టిన మగ శిష్యులు వేరే వారికి అమ్మగా వచ్చిన డబ్బుల విషయంలో గొడవ జరుగుతుందని తెలుసుకుని వెంటనే అయిపోయింది పై అధికారులకు తెలిపారు.

కామారెడ్డి డిసిపిఓ కామారెడ్డి కు తెలుపగా వచ్చి విచారణ చేపట్టారు విచారణలో భాగంగా వ్యాసం పల్లి గ్రామానికి చెందిన భార్యాభర్తలకు జన్మించిన మగ శిశువును వేరే వారికి 55 వేలకు మధ్యవర్తుల ద్వారా విక్రయించినట్లు కనుగొని ఆ శిశువును స్వాధీనం చేసుకొని డి సి పి ఓ కామారెడ్డి పోలీస్ స్టేషన్లో విచారణ చేసి పుట్టిన బాబును అక్రమంగా కొనుగోలు చేసిన వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్నారు తదుపరి చర్యల నిమిత్తమై అప్పగించారు చిన్నబాబు నామిన వారిపై మధ్యవర్తులపై పుట్టిన బాబు దయచేసి నమోదు చేశారు కేసు విషయంలో చాకచక్యంగా వ్యవహరించి పుట్టిన బాబును సంరక్షించిన ఏఎస్ఐ రంగారావు కానిస్టేబుళ్ల వెంకటేష్ బాలరాజ్ లక్ష్మణులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభ్యర్థించారు పట్టణంలో జిల్లా వ్యాప్తంగా ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెట్టాలని పార్టీలు పార్టీలు 24 గంటలు డ్యూటీలు నిర్వహిస్తున్నారు అన్నారు ఎవరైనా చిన్న పిల్లల అమ్మడం కానీ కొనడం కానీ సమాచారాన్ని తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అభ్యర్థులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ హెచ్ ఓ చంద్రశేఖర్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పిడిఎస్యు దేవేందర్ నిజాయితీకి కృతజ్ఞతలు తెలిపిన రైతులు



డోర్నకల్, మార్చి 25 (తెలంగాణ పత్రిక) :మహబూబాబాద్: రైతుల పట్ల సహాయహస్తంగా మారిన సంఘటన కొరవి మండలం బంచరాయి తండ బ్రిడ్జ్ వద్ద చోటుచేసుకుంది. రైతులు ఎంత శ్రమించి పండించిన పంట అయినా, చిన్న తప్పిదంతో నష్టపోతే వారి జీవితంలో పెద్ద దెబ్బ అవుతుంది. అలాంటి సంక్షోభ సమయంలో పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ తన మానవత్వాన్ని చాటుకున్నారు. రాత్రివేళ రహదారిపై మిర్చి బస్తాలు పడిపోయిన సంఘటన సోమవారం రాత్రి టీయస్ 26 టిఎ 1611 నంబరు గల వాహనం గార్ల మండలం పోచారం గ్రామం నుండి బయ్యారం మీదుగా మహబూబాబాద్ వెళ్తుండగా, కొరవి మండలం బంచరాయితండ బ్రిడ్జ్ వద్ద ప్రమాదవశాత్తూ మూడు మిర్చి బస్తాలు రహదారిపై పడిపోయాయి. ఈ మిర్చి బస్తాలు రైతు సుఖారా వెంకటేశ్వర్లు ఎంత శ్రమించి పండించారో తెలుసుకుని బానోత్ దేవేందర్ వెంటనే స్పందించారు. రైతు నష్టం జరగకుండా తీసుకున్న అపూర్వ నిర్ణయం అంత రాత్రి ఎవరు సాయం చేయకపోయినా, బానోత్ దేవేందర్ ఒంటరిగా రహదారిపై పడి ఉన్న బస్తాలను భద్రపరిచారు. వాహనంలో తీసుకొని కానిస్టేబుల్ రమేష్‌కు సమాచారం అందించారు. దీనికి స్పందించిన కానిస్టేబుల్ రమేష్ సంఘటనా స్థలానికి చేరుకుని, రైతుకు న్యాయం జరిగేలా చూసారు.రైతుకు తిరిగి అప్పగించిన పంట మానవత్వం చూపిన నేత, పోలీస్ అధికారి. ఈ సమాచారం తెలుసుకున్న రైతు వెంకటేశ్వర్లు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని తన బస్తాల గురించి వివరించగా, పూర్తిగా విచారణ జరిపిన బానోత్ దేవేందర్, కానిస్టేబుల్ రమేష్, మిర్చి బస్తాలను రైతుకు అప్పగించారు. రైతు ఆనందంతో వీరికి కృతజ్ఞతలు తెలిపాడు. నిజమైన నాయకత్వానికి నిదర్శనం. ఈ సంఘటనలో బానోత్ దేవేందర్ చూపిన సహాయభావం, బాధ్యతాయుతమైన తీరు ప్రశంసనీయమైనది. రైతులు దేశానికి వెన్నెముక అయితే, ఆ రైతులను కాపాడే దేవేందర్ లాంటి నాయకులు, రమేష్ లాంటి పోలీస్ అధికారులు సమాజానికి వెలుగులా ఉంటారు. ఇలాంటి సేవా గుణం ప్రతి ఒక్కరిలో నెలకొంటే, మన దేశ రైతులకు మరింత భరోసా లభిస్తుంది!

# మొక్కల పెంపకంలో జాగ్రత్తలు తీసుకోవాలి

## మండల ప్రత్యేక అధికారినీ జ్యోతి



కామారెడ్డి, మార్చి 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):కామారెడ్డి జిల్లా దోమకొండమండల ప్రత్యేక అధికారి ఎం జ్యోతి ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ కలిసి మంగళవారందోమకొండ గ్రామపంచాయతీ రోజువారి సంత వేలంలో పాల్గొన్నారు జరిగింది తర్వాత ముత్యంపేట గ్రామ నీ సందర్శించారు ఇందులో భాగంగా నర్సరీలోని మొక్కల జెర్మినేషన్ 100% రాలేదని పరిశీలించి సంబంధిత ప.కా.కి యప్ . ఏ కు సూచనలు జారీచేయడం జరిగింది తరువాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను కూడా సందర్శించడం జరిగింది తరువాత మండలంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణం జరుగుతున్న ఇల్లును పరిశీలించడం నాణ్యతతో కూడిన నిర్మాణం చేయాలని సంబంధిత వారికి తెలపడం జరిగింది మండలంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను పర్యవేక్షించాలని సంబంధిత ఉపాధి హామీ సిబ్బంది తొను పంచాయతీ కార్యదర్శులతోను సమావేశం నిర్వహించి ముఖ్యంగా గ్రామాలలో త్రాగునీటి సమస్య ఎక్కడ రాకుండా ప్రజలతో మమేకమై త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని ఎలాంటి సమస్య ఉన్న మండల స్థాయి అధికారులకు సమాచారం తెలపాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలను సక్రమంగా పాటించాలని తెలపడం జరిగింది తర్వాత గ్రామపంచాయతీ ప్రాపర్టీ టాక్స్ పన్ను వసూలు 100% ఈనెల ఆఖరి వరకు వసూలు చేసి సంబంధిత ఖాతాలో జమ చేయాలని ఆదేశించడం జరిగింది ఉపాధి హామీ పనులలో జరుగుతున్న వాటిని సక్రమంగా పర్యవేక్షించి ఉపాధి కూలీలకు ఎక్కువ మొత్తంలో కూలీ కల్పించాలని ఉపాధి హామీ సిబ్బంది కి ఆదేశాలు జారీ చేశారు.

# కొత్తగూడెం సింగరేణి ఏరియాలో గల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు పెయింటింగ్ మరియు మరమ్మతులు చేయించాలి

## పూల. రవీందర్ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు



కొత్తగూడెం ఆర్ సి మార్చి 25 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవం ఉన్న కారణంగా కొత్తగూడెం సింగరేణి ఏరియాలో గల గౌతంపూర్, రుద్రంపూర్, ధన్బాద్,త్రీ ఇంక్లైన్,రామవరం, పెనగడప ఏరియాలలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,విగ్రహాల కు ఏమైనా మరమ్మతులు ఉంటే చేయించి పెయింటింగ్ లు కూడా సింగరేణి ఆధ్వర్యంలో వేయించి ఇయ్యాలని కొత్తగూడెం సింగరేణి ఏరియా జిఎం. ఎం. సాలెం రాజు గారిని ఎస్.ఓ. టు. జిఎం కోటిరెడ్డి ని కలిసి మెమొరాండం అందజేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు పూల.రవీందర్. ఈ సందర్భంగా పూల. రవీందర్ మాట్లాడుతూ వచ్చే నెల ఏప్రిల్ 14వ తారీఖున రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జయంతి ఊరు రా ఒక పండగ వాతావరణం లో జరుపుకోవాలని అందుకుగాను సింగరేణి వారు తమ వంతు సహకారంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, విగ్రహాలకు పెయింటింగ్ మరియు మరమ్మతులు చేయించి ఆయా గ్రామస్తులకు సకాలంలో అందజేయాలని, మరి ముఖ్యంగా ధన్బాద్ గ్రామపంచాయతీలో గల ప్రధాన రహదారిని అనుకొని ఉన్నటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, విగ్రహం చుట్టూ చెత్తాచెదారం పేరుకుపోయి ఆ పార్కు మొత్తం ఫెన్సింగ్ లేక లైటింగ్ లేక చాలా అధ్వానంగా తయారైందని వచ్చేనెల ఆ మహనీయుని జయంతి ఉన్న కారణంగా ఇప్పటికైనా ఆ విగ్రహం చుట్టూ ఫెన్సింగ్ వేసి పార్కు తయారు చేసి, లైటింగ్ ఏర్పాటు చేసి పూర్వ వైభవం తీసుకురావాలని కోరడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందించిన ఏరియా జిఎం, తప్పకుండా చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ఆనందరావు, బాచిరెడ్డి,శ్రీకాంత్ సునీల్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీనారాయణ గీతమ్మ దంపతులకు ఆత్మీయ వీడుకోలు

పరకాల మార్చి 25 (తెలంగాణ పత్రిక) అమెరికా పర్యటనకు వెళుతున్న గీసుకొండ గ్రామ శ్రీమంతుడు పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ-గీతమ్మ దంపతులకు ఆత్మీయ వీడ్కోలు గీసుకొండ గ్రామాభివృద్ధి కోసం లక్షలాది రూపాయలు వెచ్చించి పలు అభివృద్ధి పనులు పూర్తి చేసి గీసుకొండ గ్రామ శ్రీమంతుడుగా గుర్తింపు పొందిన రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ-గీతమ్మ దంపతులు, అమెరికా పర్యటనకు వెళుతున్న సందర్భంగా గీసుకొండ గ్రామానికి చెందిన పలువురు రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈకార్యక్రమంలో గీసుకొండ తాజా మాజీ సర్పంచ్ దౌడు బాబు, గీసుకొండ సోషల్ సర్వీస్ టీం సభ్యులు కర్ణకంటి రాంమూర్తి, ముల్క సత్యనారాయణ, కత్తి వెంకటేశ్వర్లు, పసుల రాజేందర్, సంపత్ కురిమిళ్ల వేణు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి హరీష్ రావు

# సీఎంపై చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటు

### - గజ్వేల్ పై ఎవరు సవతితల్లి ప్రేమను చూపారో ఈప్రాంత ప్రజలకు తెలుసు- మాజీ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి



గజ్వేల్ ప్రతినిధి, మార్చి 25, (తెలంగాణ పత్రిక) : గజ్వేల్ పై సీఎం రేవంత్ రెడ్డి సవతి తల్లి ప్రేమ చూపుతున్నట్లు మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించడం సిగ్గుచేటని, గజ్వేల్ పై ఎవరు సవతి తల్లి ప్రేమను చూపారో.!? ఈ ప్రాంత ప్రజలకు బాగా తెలుసని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఆయన గజ్వేల్ లో విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నియోజకవర్గంలో ఎన్ని వేల కోట్ల అభివృద్ధి జరిగిందని, రాష్ట్ర మంత్రిగా ఉన్న నీ సిద్దిపేట నియోజకవర్గంలో ఎన్ని వేల కోట్లు జరిగిందో.!? చెప్పాల్సిన అవసరం ఉందని మీపై ఉందని హరీష్ రావును ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా తాను అందుబాటులో ఉండకపోయినా గజ్వేల్ ప్రజలకు 24 గంటలు హరీష్ రావు అందుబాటులో ఉంటారని కేసీఆర్ చెబితే హరీష్ రావు ఏనాడు కూడా ఇక్కడి ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. సిద్దిపేటలో ఉన్న బస్టాండ్ ను కూల్చివేసి దానిని ఆరు నెలల్లో నిర్మాణం చేస్తే గజ్వేల్ బస్టాండ్ నిర్మాణం 9 ఏళ్లు పూర్తయిన నేటికీ బస్టాండ్ అందుబాటులోకి రాలేదని దీనికి కారణం హరీష్ రావు కాదా.!? అని నిలదీశారు. పదేపదే పాండవుల చెరువును అభివృద్ధి చేశామని చెబుతున్న హరీష్ రావు మీ కోమటి చెరువు మాదిరిగా మా పాండవుల చెరువును ఎందుకు అభివృద్ధి చేయలేదని.!? ప్రశ్నించారు. సిద్దిపేటలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు గజ్వేల్ లో ఎందుకు జరగలేదని సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గజ్వేల్‌లో ఐదు వేల మందికి డబల్ బెడ్ రూమ్ ఇస్తానని చెప్పి మోసం చేసింది మీరు కాదా అని, గజ్వేల్ డబల్ బెడ్ రూమ్ లపై చాటలో తవుడు పోసి కుక్కల కొట్లాట పెట్టినట్లు చేశారని ధ్వజమెత్తారు. సిద్దిపేట మాదిరిగా ఇక్కడ ఎందుకు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు చెప్పండి హరీష్ రావు ఎవరు గజ్వేల్ పై సవతి తల్లి ప్రేమ చూపించారో అని, మీరే ఆత్మ పరిశీలన చేసుకోండని హితవు పలికారు. మల్లన్న సాగర్ భూ నిర్వాసితులను ఆదుకునేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, వారికి తగిన న్యాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ చెప్పింది చేసేందుకు, అన్ని వర్గాల ప్రజలను ఆదుకునేందుకు, ముఖ్యంగా మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ప్రజలకు న్యాయం చేసేందుకు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులు

# సమయపాలన పాటించాలి

### - కేజీబీవీ వసతి గృహంలో విద్యార్థినిలకు మెనూను పక్కాగా అమలు చేయాలి- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ జిల్లా ప్రతినిధి, మార్చి 25, (తెలంగాణ పత్రిక): శివ్వంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానాల్లో ప్రసవాలు పెంచేందుకు వైద్యులు వైద్య సిబ్బందిని రోజువారి మెనూను పక్కాగా అమలు చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. శివంపేట మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా శివ్వంపేట మండలంలో దవాఖానలోని ఓపీ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ప్రతి నెలా ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్ లలో అవుతున్న ప్రసవాలపై వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గర్భిణులు ప్రభుత్వ దవాఖానలకు వచ్చేలా అవగాహన కల్పించాలని వివరించారు. ఆసుపత్రిని ఎల్లవేళల పరిశుభ్రంగా ఉంచాలని వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అందుబాటులో ఉండాలన్నారు. పురుషుల వార్డ్ లను కలెక్టర్ సందర్శించి రోగులను పలకరించారు. ఎలా ఉన్నారు, ఎక్కడినుండి వచ్చారు, వైద్యం అందుతున్నదా, డాక్టర్ లు వస్తున్నారా, రోజులో ఎన్ని సార్లు వస్తున్నారు, ఆసుపత్రిని ఎల్లవేళల పరిశుభ్రంగా ఉంచాలని వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అందుబాటులోఉండాలన్నారు. అనంతరం మండలంలో కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు ముందుగా విద్యార్థులకు అందుతున్న మెనూ పరిశీలించి స్టోర్ రూమ్ లో పప్పు దినుసులు, కూరగాయలు నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేయాలని నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా అనుసరించాలని, సమయానుగుణంగా రుచికరమైన పోషకాహారాన్ని విద్యార్థినిలకు ఇవ్వాలని ఉపాధ్యాయులుసిబ్బంది హాజరు రిజిస్టర్ లను తనిఖీ చేసి సమయపాలన ఖచ్చితంగా పాటించాలని సూచించారు. అనంతరం తరగతి గదులలో విద్యార్థినిల విద్య సామర్థ్యాలను ప్రశ్నలతో జవాబులతో పరీక్షించారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, విద్యకు ప్రాధాన్యత ఇవ్వడంతో సమాజం బాగుపడుతుందని తెలిపారు. ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు గుణాత్మక విద్యతోపాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. కస్తూరిబా గాంధీ విద్యాలయం పరిశుభ్రతకు విద్యార్థుల భద్రతకు అధిక ప్రాధాన్యత పై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు సాయి సౌమ్య, కస్తూరిబా గాంధీ విద్యాలయం ప్రిన్సిపాల్ మంజుల సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కొమ్మాల లక్ష్మీనరసింహుడి హుండీల లెక్కింపు

# గత సంవత్సరం కంటే భారీగా పెరిగిన హుండీ ఆదాయం





వరంగల్ జిల్లా మార్చి 25 (తెలంగాణ పత్రిక) ఉమ్మడి వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని కొమ్మల గ్రామంసమీపాన కొండపై కొలువుదీరిన సుప్రసిద్ధ కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర హుండీ లెక్కింపు శ్రీ కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి ఆలయ కార్యనిర్వాహణ అధికారి అద్దంకి నాగేశ్వరరావు అధ్యక్షతన వరంగల్ సహాయ కమిషన్ దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయ పరిశీలకులు డి. అనిల్ కుమార్ సమక్షంలో శ్రీ వెంకటేశ్వర స్వామి సేవా సమితి మహబూబాబాద్ ఆధ్వర్యంలో మంగళవారం ఆలయ ప్రాంగణంలో హుండీల లెక్కించారు. ఆలయ కార్యనిర్వాహణ అధికారి అద్దంకి నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం గత సంవత్సరం 2024లో కొమ్మాల జాతర మార్చి మాసం 31 రోజులకు గాను ఆదాయం రూ. 27.45.388 పై చిలుకు వచ్చిందనీ తెలిపారు. ఈసారి 2025 సంవత్సరం మార్చి మాసం 25 రోజులు కు గాను వేలం పాటలు, హుండీల ఆదాయాలు కలుపుకొని రూ. 49.11.096 రావడం జరిగిందని గతంలో కంటే ఈ సంవత్సరము రూపాయలు 21 65,708 రూపాయలు ఆదాయం పెరిగిందని ,ఈ ఏడాది దాదాపు 6 లక్షల మందిపై చిలుకు భక్తులు శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారని ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు రామాచార్యులు పోలీస్ శాఖ , ఆలయ ఉత్సవకమిటీ సభ్యులు ఆలయ కమిటీ మాజీ చైర్మన్ వీరాటి రవీందర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సాయిలి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు .

## వర్కింగ్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో

# సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



నర్సంపేట మార్చి 25 (తెలంగాణ పత్రిక) నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు సారధ్యంలో దుగ్గొండి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగరావు ఆధ్వర్యంలో రేకంపల్లి గ్రామంలో సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.రేకంపల్లి గ్రామానికి చెందిన ఇజ్జగిరి రాంబాబు 60000? ఇమ్మడి కుమారస్వామి 60000? సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి గొప్పల నరసింహ స్వామి ఆశాల ఐలయ్య వలిగ సురేష్ సోమిడి బిక్షపతి పింగిలి రవి ఆ సాలా రవి వలిగే రాజేశ్వరావు కట్టయ్య రాజు రాజాలు జనార్ధన్ రాజేష్ యూత్ ప్రెసిడెంట్ పొన్నం మమ్ముటి మహబూబ్ మంద అజయ్ కొలుగూరి సుమంత్ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి కూలీలకు తగిన వసతులు కల్పించాలి



డోర్నకల్ మార్చి 25(తెలంగాణ పత్రిక):సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తోరూర్ డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న నరసింహుల పేట మండలం పరిధిలో బొజ్జన్నపేట.గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న దంతాలపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి.చిర్రయాకన్న పరిశీలించారు ఈ సందర్భంగా ఊడుగుల లింగన్న చిర్ర, యాకన్న మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ నిధులను తగ్గిస్తూ పథకాన్ని రద్దు చేసే కుట్ర చేస్తుందన్నారు. కూలీలకు కనీస వేతనం కింద 600 రూపాయలు పని ప్రదేశంలో తాగునీరు మెడికల్ కిట్ నీడ వసతి ఏర్పాటు చేయాలని సూచించారు ప్రతి గ్రూపుకు ఒక మేట్ ని ఏర్పాటు చేయాలని జాబ్ కార్డు లేని ప్రతి ఒక్కరికి తక్షణమే కార్డులు మంజూరు చేయాలని కనీస ఉపాధి హామీ రోజులను వంద నుండి 200 రోజులకి పెంచాలని డిమాండ్ చేశారు వేసవిలో ఎండలను దృష్టిలో పెట్టుకొని కొలతలతో సంబంధం లేకుండా కనీసం 500 రూపాయలు చెల్లించాలని ప్రమాదవశాత్తు కూలీలకు ప్రమాదం సంభవిస్తే వారికి ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు పని ప్రదేశంలో మరణిస్తే మరణించిన వ్యక్తి కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని వారం వారం క్రమం తప్పకుండా మాస్టర్ స్లిప్ లు అందించాలని రెండు వారాలకు ఒకసారి డబ్బులు పడేవిధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతుకూలీ సంఘ ఉమ్మడి నరసింహుల పేట. మండలం అధ్యక్షులు ఎస్ కే సాజన్ డివిజన్ నాయకులు నాగలి శ్రీను ,ముఖేష్, బేతమల్ల యాకయ్య, వెంకటయ్య, అంజలు , వెంకయ్య, సత్తమ్మ, ఉప్పలమ్మ, వెంకటయ్య, మెరుగు సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు..

## సజావుగా ధాన్యం కొనుగోలు జరిగేలా

# పటిష్ట కార్యాచరణ రూపొందించాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్:



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చ్ 25): సన్న, దొడ్డు రకం దాన్యం కొనుగోలుకు వేర్వేరు కేంద్రాలు ఏర్పాటు గ్రామాలలోనే తేమ శాతం పరిశీలించి నాణ్యమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చేలా చర్యలు కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతుల కల్పన సన్న రకం ధాన్యాన్ని వ్యవసాయ అధికారులు పక్కాగా ధ్రువీకరించాలి ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేయాలి ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో ఖమ్మం జిల్లాలో సజావుగా ధాన్యం కొనుగోలు జరిగేలా పటిష్ట కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం భక్త రామదాసు కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో ధాన్యం కొనుగోలు ఖమ్మం జిల్లాలో విజయవంతంగా జరిగిందని అభినందించారు. రైతు కోసం పనిచేస్తున్నామనే అంశాన్ని ప్రతి ఒక్కరు జ్ఞాపకం పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. రైతులు పండించిన వరి పంట విస్తీర్ణం, పంట కోతల సమయం, కొనుగోలు కేంద్రాలకు ఎప్పుడు పంటలు తీసుకుని వస్తారనే అంశం వ్యవసాయ శాఖ ప్రణాళిక బద్ధంగా షెడ్యూల్ చేయాలని అన్నారు. సన్న రకం, దొడ్డు రకం దాన్యం కొనుగోలుకు వేర్వేరు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వచ్చే ధాన్యం అంచనా ప్రకారం అవసరమైన వెయింగ్, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్, టార్ఫాలిన్, గన్ని సంచులు మొదలైన మౌళిక వసతులు ఉండేలా చూడాలని అన్నారు.వేయింగ్ యంత్రాలను, తేమ యంత్రాల పని తీరు చెక్ చేసి సర్టిఫై చేయాలని అన్నారు. త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వేసవి దృష్ట్యా త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని, చల్లని త్రాగు నీరు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకెట్లు పెట్టుకోవాలని అన్నారు. వడదెబ్బ తగిలితే వారికి ప్రాథమిక చికిత్స అందించే ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టెంట్లను ఏర్పాటు చేయాలని అన్నారు. రైతులు పండించిన సన్న రకం ధాన్యాన్ని వ్యవసాయ విస్తరణ అధికారులు సర్టిఫై చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలోనే తేమ యంత్రాలు అందుబాటులో పెట్టి, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ముందుగా రైతులకు బస్తాలు ఇవ్వడానికి వీలు లేదని అన్నారు. కొనుగోలు సమయంలో మాత్రమే రైతులకు బస్తాలు ఇవ్వాలని అన్నారు. కొనుగోలు కేంద్రంలో అందుబాటులో ఉన్న బస్తాల వివరాలను ఎప్పటికప్పుడు నోటీసు బోర్డులో అప్ డేట్ చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వెంటనే వివరాలను ట్యాబ్ ఎంట్రీ చేసేలా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలకు నూతన సిమ్ కార్డులను అందించి డేటా ఎంట్రీ సత్వరం జరిగేలా చూడాలని అన్నారు. రైతులకు 48 గంటల వ్యవధిలో డబ్బులు జమ అయ్యేలా చూడాలని అన్నారు. రైస్ మిల్లులో ఎట్టి పరిస్థితుల్లోనూ తాళ్ళు కట్ చేయడానికి వీలు లేదని, నాణ్యతను



కొనుగోలు కేంద్రాల దగ్గరే పరిశీలించి పంపాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద, రైస్ మిల్లుల వద్ద ఎక్కడ హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ఒకేసారి జరుగుతున్న నేపథ్యంలో రవాణా వాహనాలకు ఇబ్బందులు రాకుండా మందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా పటిష్ట వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సరిహద్దు ప్రాంతాలలో ఇతర రాష్ట్రాల నుంచి సన్న రకం ధాన్యం రాకుండా చూడాలని అన్నారు. అనంతరం వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ద్వారా రైతులందరికీ విజ్ఞప్తి పేరున రబీ వ్యవసాయ మార్కెటింగ్ సీజన్ కు సంబంధించిన కనీస మద్దతు ధరలు తెలిపే కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా సహకార అధికారి గంగాధర్, ప్రత్యేక అధికారులు, సెంటర్ ఇన్చార్జి లు ఐ.కె.పి., సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన కమిటీ హాల్ ప్రారంభోత్సవము



వాజేడు తెలంగాణ పత్రిక మార్చి 24. వాజేడు మండల కేంద్రంలోని దూల పురం, సుందరయ్య కాలనీ గ్రామంలో కాపేడు స్వచ్ఛంద సంస్థ సహకారాలతో ఈరోజు నూతనంగా కమిటీ హాల్ ఓపెనింగ్ చేయడం జరిగింది. ఈ కమిటీ హాలు ముఖ్య అతిథులుగా కాపేడు స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లుద్ రాజ్ హాజరు కావడం జరిగింది. దూలాపురం సుందరయ్య కాలనీ గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన కమిటీ హాల్ ను. ఆ గ్రామ పెద్దలతో ఓపెనింగ్ చేయించడం జరిగింది. కమిటీ హాలు అనేది మన గ్రామంలో. ఒక రచ్చబండ లాంటిది అని ఆ కమిటీహాలను మన గ్రామంలో మహిళా సంఘాల సమావేశాలు గాని కుల పెద్దల సమావేశాలు కానీ కుల ఆచారాల పండుగలు గానీ యొక్క కమిటీ హాల్ లో మాట్లాడుకునే అవకాశం ఉంటుందని కాపేడు సంస్థ డైరెక్టర్ లూద్ రాజు గారు చెప్పడం జరిగింది.ఈ ఈ కార్యక్రమంలో ముందుగ దూలాపురం గ్రామంలో 93 కుటుంబాలకు రెండు వేల రూపాయల విలువ చేసే నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. సుందరయ్య కాలనీ గ్రామంలో కూడా 80 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. యొక్క నిత్యావసర సరుకులు ప్రతి కుటుంబంలో ఉపయోగించుకోవాలని వివరించడం జరిగింది.యొక్క కమిటీ హాల్ ను యూత్ గ్రామ పెద్దలు మహిళా సంఘాలు అనేక రకమైన విధానములుగా ఉపయోగించుకోవచ్చని చెప్పడం జరిగింది. అదేవిధంగా. ఈ కమిటీ హాల్ అనేది, మాది అనే ఒక భావన కలిగి ప్రతి ఒక్కరికి ఉండాలని చెప్పడం జరిగింది .ఈ కార్యక్రమానికి వాజేడు మండల కోఆర్డినేటర్ గొంది కామేష్, వెంకటాపూర్ మండల కోఆర్డినేటర్ హనుమంత్, వాజేడు, వెంకటాపురం యానిమేటర్ సిహెచ్ భాస్కర్, సిహెచ్ రమాదేవి, పి స్వరూప, ప్రసాదు సుజల, ఇందిరా, ఉషా. మహిళా సంఘాలు ఐకెపి సీసీ సత్యనారాయణ గారు. వివో ఏ , గ్రామ పెద్దలు యూత్ పాల్గొనడం జరిగింది.

## ఐ.ఎన్.టి.యు.సి లో యువతకు ప్రాధాన్యం

### - వైస్ ప్రెసిడెంట్ రజాక్



కొత్తగూడెం టౌన్ మార్చి 25 ( తెలంగాణ పత్రిక):సత్తుపల్లి జే.వి.యర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ మినిమం వేజెస్ అడ్వసరీ బోర్డ్ చైర్మన్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఐఎన్టీయూసీ నూతన కమిటీలలో యువతకు ప్రాధాన్యమిస్తూ ఐఎన్టియుసి యూనియన్ బలోపేతానికి కృషి చేస్తున్నటువంటి కార్యకర్తలకు నియామక పత్రాలు అందజేశారు. వైస్ ప్రెసిడెంట్ రజాక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఐఎన్టియుసి యూనియన్ ద్వారా మాత్రమే సింగరేణి భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో , జనక్ ప్రసాద్ నాయకత్వంలో సింగరేణిలో నూతనంగా బొగ్గు బావులు సాధిస్తామని , సింగరేణి కార్మికుల చిరకాల కోరిక అయినటువంటి సొంత ఇంటి కల , కార్మికుల పెర్క్స్ పై ఆదాయపన్ను రద్దు చేసే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు. అదేవిధంగా 136 సంవత్సరాల చరిత్రలో సింగరేణిలో కాంట్రాక్టు ఉద్యోగులకు 5000 రూపాయలు ఇప్పించిన ఘనత ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ సాధించామని తెలియజేశారు. ఐఎన్టీయూసీ యూనియన్ సింగరేణి సంస్థ పరిరక్షణ , ఉద్యోగుల సంక్షేమం , ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలను కాపాడడం , నూతన హక్కుల సాధన విషయంలో ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని తెలియజేశారు. నూతనంగా కమిటీలో నియమితులైన మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ కాజా మొయినుద్దీన్ , ఓల్డ్ సిహెచ్పి ఇన్చార్జి చంద్రమౌళి , మైన్స్ కమిటీలో సభ్యునిగా దావూద్ అలీ , ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా జనగామ శ్రీనివాస్ , నాగేంద్రరావు మరియు ఇతర నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ , జాయింట్ సెక్రెటరీ నాగ ప్రకాష్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ కాసర్ల సమ్మయ్య , సెంట్రల్ కమిటీ నాయకులు సకినాల సమ్మయ్య , రామారావు ( ఫిట్ సెక్రెటరీ , జె.వి.ఆర్ ఓసి ) , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ) , నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ సి.హెచ్.పి ) , జే.వి.ఆర్ ఓసి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , ఐ వి రెడ్డి , రామచందర్ , దావూద్ , నరేందర్ , ఖాజా మొయినుద్దీన్ , రత్నాకర్ , కలవల శ్రీనివాస్ , పొట్టి కిరణ్ , మురళి , వెంకటస్వామి , జనగామ శ్రీనివాస్ , షట్రక్ బాబు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా దొంతి అవియుక్త్ రెడ్డి జన్మదిన వేడుకలు

నల్లబెల్లి మార్చి 25 (తెలంగాణ పత్రిక) నర్సంపేట నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి తనయుడు దొంతి అవియుక్త్ రెడ్డి జన్మదిన వేడుకలు నల్లబెల్లి మండలం కాంగ్రెస్ పార్టీఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు అనంతరం స్వీట్స్ పంపిణీ చేసినారు ఈ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు వైనాలఅశోక్ ఇస్తారు శేఖర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి చార్ల శివా రెడ్డి యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షులు పురషోత్తం సురేష్ ఎస్టి సెల్ మండలం అధ్యక్షులు బౌ సింగ్ కాంగ్రెస్ పార్టీ మండలకార్యదర్శి జెట్టి రామూర్తి మామిండ్ల కొమురల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీపతి సుమన్ గౌడ్ జంగిలి మోహన్ వెంగళదాసు రమేష్ బెరి వెంకటేశ్వర్లు తోట రాజు మామిండ్ల పోశాలు నాయకులు బత్తిని మల్లయ్య పోగుల కుమారస్వామి చిట్యాల ఉపేందర్ రెడ్డి ముస్కుపోషలు



వైనాలపవన్ ఇమ్మడి కుమారస్వామి అర్షం యాకయ్య గదం రమేష్ ఐరవేణి శ్రీకాంత్ బొడ్డుపెల్లి అనిల్ మచ్చిక మహేష్ అంగోత్ రఘు వడ్లురి రాజేష్ అత్తె నవీన్ భూక్యా నాగరాజు బేరి రమేష్ కాదురు దామోదర్ ఆకుల సతీష్ ఈశ్వర్ గాజుల పడు శ్రీను మాట్లా శ్రీకాంత్ పాల్గొన్నారు

## ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పి ఆధ్వర్యంలో విజయోత్సవాలు

ధర్మసాగర్ మార్చి 25 (తెలంగాణ పత్రిక):30 సంవత్సరాల ఆకాంక్ష నెరవేరిన సందర్భంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మరో అభినవ అంబేద్కర్ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అలుపెరుగని పోరాటం చేసి షెడ్యూల్ కులాల వర్గీకరణను సాధించుకోవడం వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసిన సందర్భంగా హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ధర్మపురం గ్రామంలో సోంపెల్లి అన్వేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి పాల్గొని మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం మాట్లాడుతూ షెడ్యూల్ కులాల రిజర్వేషన్లు అట్టడుగు వర్గాల వారికి చేరుతలేవు అనే ఉద్దేశంతో ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని 30 సంవత్సరాలుగా మొక్కవోని పట్టుదలతో ఉద్యమాన్ని నడిపి వర్గీకరణను సాధించి మాదిగల మన్ననలను పొందడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మట్టెడ



బాలస్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు చిలుక రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బైరపాక అరుణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ గ్రామ ఉప అధ్యక్షులు ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పి నాయకులు బైరపాక అన్వేష్ మాదిగ, బైరాపాక సన్నీ మాదిగ బైరపాక ప్రశాంత్ మాదిగభరీగల వినోద్ మాదిగ భరీగల సంగీత్ మాదిగ బైరపాక అనిల్ మాదిగ భరీగల చంటి మాదిగ, బైరపాక నిరంజన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

## వడ గండ్ల వర్షం నష్టపోయిన పంటలను పరిశీలించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి-జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్



వనపర్తి జిల్లా ప్రతినిధి మార్చ్ 25 తెలంగాణ పత్రిక: ఇటీవల కురిసిన అకాల వర్షం, వడగండ్ల కారణంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకునే విధంగా ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కొత్తకోట మండల పరిధిలోని సంకిరెడ్డిపల్లి గ్రామంలో అకాల వర్షం కారణంగా నష్టపోయిన వరి పంటలను కలెక్టర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్ తో కలిసి పరిశీలించారు. వెంకట్ రాములు అనే వరి రైతు పొలాన్ని సందర్శించి రైతుతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. సంకిరెడ్డిపల్లి లో మొత్తం ఎన్ని ఎకరాల్లో పంట డామేజ్ అయిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆరా తీయగా, వ్యవసాయ శాఖ సర్వే చేసిన ప్రకారం 170 ఎకరాల్లో పంట డామేజ్ అయిందని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వడగండ్లు, అకాల వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకునే విధంగా ప్రభుత్వానికి పూర్తి వివరాలు నివేదిస్తామని తెలిపారు. కొత్తకోట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇల్లు మోడల్ హౌస్ ను కలెక్టర్ సందర్శించారు. వేగంగా పూర్తి చేయాలని హౌసింగ్ అధికారులకు ఆదేశించారు. ఇంకా మోడల్ హౌస్ నిర్మాణం ప్రారంభం కాని మండలాల్లో వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ అధికారి గోవిందు నాయక్, హౌసింగ్ పీడీ పర్వతలు, డి ఈ విటోభా, ఉద్యాన శాఖ అధికారి అక్బర్, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



## ఘనంగా యువనేత డైనమిక్ లీడర్ దొంతి అవియుక్త్ రెడ్డి జన్మదిన వేడుకలు

నర్సంపేట మార్చి 25 (తెలంగాణ పత్రిక) నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత జనహృదయ నేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన ప్రియతమ నాయకులు కాంగ్రెస్ పార్టీ టైగర్ నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు పెద్దలు యువ నాయకుడు యంగ్ డైనమిక్ లీడర్ దొంతి అవియుక్త్ రెడ్డి జన్మదిన సందర్భంగా నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో బాణాసంచా పేల్చి కేక్ కటింగ్ చేసిన నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ , నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్ ..ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లాగౌడ్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబీ వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి జన్ను మురళీ, నర్సంపేట పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కె షఫీక్, నర్సంపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, జిల్లా ఎన్ ఎస్ యు ఐ కోఆర్డినేటర్ అల్లి అనిల్, నర్సంపేట పట్టణ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడబోయిన కుమార్, నర్సంపేట పట్టణ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎండీ సలీం, నర్సంపేట పట్టణ యువజన కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి గద్ద అఖిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపు మహేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు మాదారపు చరణ్, చిట్టీ ప్రశాంత్, మచ్చకంటి మనోజ్ కుమార్, దేవా, సురేందర్, తదితరులు పాల్గొన్నారు..



## సివిల్ సర్వీసెస్ పరీక్షలు సులభంగా పాస్ కావచ్చు..!

### పట్టుదల, స్పష్టమైన లక్ష్యం, నిర్దిష్టమైన ప్రణాళికతో కృషి చేయాలి

### -జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి





సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 25 (తెలంగాణ పత్రిక): పట్టుదల, స్పష్టమైన లక్ష్యం, నిర్దిష్టమైన ప్రణాళికతో కృషి చేస్తే సివిల్ సర్వీసెస్ పరీక్షలు సులభంగా పాస్ కావచ్చు అని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిద్దిపేట లోని తెలంగాణ స్కిల్ అండ్ నాలెడ్జ్ సెంటర్ మరియు కెరీర్ అండ్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొని సివిల్ సర్వీస్ ప్రిలిమినరి పరీక్ష, మెయిన్స్ పరీక్షలలో ఉండే పేపర్లు మార్కుల విధానము, ఇంటర్వ్యూ కు ఎలా సిద్ధం అవ్వాలి, రిఫరెన్స్ పుస్తకాలుగా ఏమీ ఉపయోగపడతాయని, నోట్స్ తయారు చేసుకునే విధానం గురించి సుమారు రెండు గంటలపాటు సమగ్రంగా వివరించారు. పట్టుదల, స్పష్టమైన లక్ష్యం, నిర్దిష్టమైన ప్రణాళికతో కృషి చేస్తే సివిల్ సర్వీసెస్ పరీక్షలు సులభంగా పాస్ కావచ్చు అని అన్నారు. డిగ్రీ తర్వాత విద్యార్థులకు ఎలాంటి కెరీర్ ఎంచుకోవాలో కొంత గంధగోళంగా ఉంటదని ఇప్పుడే స్పష్టమైన ఆలోచనతో కెరీర్ ప్లాన్ చేసుకోవాలన్నారు. యూపిఎస్సి సివిల్ సర్వీస్ పరీక్షలకు కు సిద్ధం అవలేకునేవారు. ప్రిలిమ్స్, మెయిన్స్ మరియు ఇంటర్వ్యూ 3 స్టేజ్ లకు ప్రిపేర్ కావాలన్నారు. పరీక్షా విధానం పై పూర్తిగా అవగాహన తెచ్చుకో ప్రిపరేషన్ ప్రారంభించాలన్నారు. వీలైతే కోచింగ్ తీసుకోవడం లేకపోతె సొంతగా ప్రిపేర్ కావాలన్నారు. బట్టీ పద్దతిలో కాకుండా విషయ పరిజ్ఞానం పెంచుకొని దానిని పరీక్షలలో ఎలా రాయాలో ప్రాక్టీస్ చేయాలన్నారు. సబ్జెక్ట్ పరిజ్ఞానం, భాష పైన పట్టు తెచ్చుకుంటే తెలుగులో నైన మెయిన్స్ మరియు ఇంటర్వ్యూ లో రానించవచ్చని అన్నారు. ప్రతీ రోజు వార్త పత్రికలు చదువాలని, సోషల్ మీడియా కు దూరంగా ఉండాలని, తప్పులు లేకుండా అక్షరాలను స్పష్టంగా రాయడం ప్రాక్టీస్ చెయ్యాలని, ఇప్పటికే విజయం సాధించిన వారి సక్సెస్ స్టోరీస్ చదువాలని, ప్రామాణిక పుస్తకాలను చదువాలని అన్నారు. స్వయంగా తాను సివిల్స్ పరీక్షకు ఎలా ప్రిపేరై మొదటిసారే ఎలా విజయం సాధించింది విద్యార్థులను ఆకట్టుకునేలా వివరించి వారిలో స్ఫూర్తిని నింపారు. అలాగే డిగ్రీ కాలేజ్ విద్యార్థుల కొరకు సివిల్ సర్వీస్ ప్రిపేర్ అవడానికి అవుసరమైన బుక్స్ ను అందిస్తానని తెలిపారు. అనంతరం విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. డిగ్రీ విద్యార్థుల కోసం అమూల్యమైన సమయాన్ని కేటాయించి సివిల్ సర్వీసెస్ పై అవగాహన కల్పించినందుకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.సునీత మరియు అధ్యాపకులు జిల్లా కలెక్టర్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కెరీర్ అండ్ గైడెన్స్ సెల్ మరియు టీ.ఎస్.కే.సి కోఆర్డినేటర్ డాక్టర్ జె. ఉమామహేశ్వరి , కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.అయోధ్య రెడ్డి, డాక్టర్ గోపాల సుదర్శనం, డాక్టర్ సి.హెచ్ మధుసూదన్, పరిపాలన అధికారి సులేమాన్, పిట్ల దాసు, డా.లీలావతి, మహేష్ తో పాటు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టణంలో పర్యటించిన మున్సిపల్ కమిషనర్

### - అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కనెక్షన్ కి అనుమతి తప్పనిసరి - చికెన్ వ్యర్థాలను నేరుగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీలో వేసినందుకు జరిమానా విధించిన కమిషనర్





సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 25 (తెలంగాణ పత్రిక): పట్టణంలోని పలు ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ మంగళవారం పర్యటించారు. సిద్దిపేట పట్టణంలోని పాత మార్కెట్లో కూరగాయల విక్రయదారులతో మాట్లాడారు. ప్రతిరోజు తమ దుకాణాల వద్ద వెలుపడే చెత్తను రోడ్డుపైన బహిరంగ ప్రాంతాల్లో వేయకూడదని సూచించారు. ప్రతిరోజు ఉదయాన్నే పాత మార్కెట్లోకి మున్సిపల్ వారి చెత్త వాహనం వస్తుందని అటు చెత్త వాహనానికి మాత్రమే కూరగాయల వ్యర్థాలను అందజేయాలని సూచించారు. కూరగాయల విక్రయదారులకు మరియు కూరగాయలు కొనుగోలు చేయుటకు వచ్చినటువంటి పట్టణ ప్రజల కొరకు ఏర్పాటు చేసినటువంటి పబ్లిక్ టాయిలెట్లు గత కొద్ది రోజులుగా అందుబాటులో లేవని కమిషనర్ దృష్టికి తీసుకురాగా వెంటనే అట్టి పబ్లిక్ టాయిలెట్ యొక్క నిర్వాహకుడు పిలిచి వెంటనే మూత్రశాలలను మరమ్మతులు చేయించి త్వరితగతిన తిరిగి ప్రజల సౌకర్యార్థం వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. 34 వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను సిబ్బందితో వెళ్లి పరిశీలించడం జరిగింది. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఛాంబర్ తెరిచి చూడగా అందులో ప్లాస్టిక్ కవర్లు, శానిటరీ ప్యాడ్స్ ఉండడం గమనించి చుట్టుపక్కల ప్రజలను పిలిచి ప్లాస్టిక్ కవర్లు, శానిటరీ ప్యాడ్స్ మున్సిపల్ చెత్త వాహనానికి అందజేయాలని ఎవరు కూడా బాత్రూంలో వేయకూడదని అలా చేయడం వలన ఛాంబర్ బ్లాక్ అయిపోయి నీటి సరఫరా ఆగిపోయి సమస్యలు తలెత్తుతాయని అవగాహన కల్పించారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో సైతం వెలువడి కూరగాయల వ్యర్థాలను వేరు చేయాలని ఎవరైనా అట్టి వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేసినట్లయితే వారికి జరిమానా తప్పదన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో ఉన్నటువంటి శౌచాలయాలశ నిర్వహణను పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కి కూరగాయలు కొనుగోలు చేయుటకు ఎంతో మంది వస్తుంటారని కావున ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. 21 వ వార్డులో టిఫిన్ సెంటర్ భవనం యొక్క అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కనెక్షన్ మున్సిపల్ వారి అనుమతి లేకుండా తీసుకోవడం గమనించి... వారికి రూ.15వేల జరిమానా విధించాలని కమిషనర్ ఆదేశించారు. పట్టణంలో ఎక్కడైనా అనుమతులు లేకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కనెక్షన్ తీసుకున్నట్లయితే వారు తప్పనిసరిగా అనుమతులకు దరఖాస్తు చేసుకోవాలని దానికి సంబంధించిన రుసుము చెల్లించాలనీ లేనిపక్షంలో భారీ జరిమానాలు తప్పవన్నారు. మరియు కాంచిట్ చౌరస్తా వద్ద ఏ1 చికెన్ సెంటర్ వారు చికెన్ వ్యర్థాలను నేరుగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీలోకి వేస్తున్నారని గమనించి... వారికి రూ.1500 జరిమానా మరియు జమూన్ చికెన్ సెంటర్ వారికి రూ.1000 జరిమానా విధించడం జరిగింది.

## ఒకే దేశం ఒకే ఎన్నిక అవసరం



### -మాజీ మంత్రి గుండె విజయరామరావు

ధర్మసాగర్ మార్చి 25 (తెలంగాణ పత్రిక): ఒకే దేశంలో ఒకే ఎన్నిక అవ సరమని మాజీ మంత్రి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండె విజయరామారావు అన్నారు. మంగళవారం ధర్మసాగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలోని రాష్ట్రాలలో పలుమార్లు ఎన్నికలు నిర్వహించడం ప్రభుత్వాలకు వ్యయంతో కూడిన పని అని దానిని నివారించాలని ఉద్దేశంతో ఒకే దేశం ఒకే ఎన్నిక నినాదాన్ని ముందుకు తీసుకొస్తున్నామని ఓట్లను నోట్లకు అమ్ముకోవడం కాదని దానిని నిర్మూలించే దిశగా అందరూ పనిచేయాలని ధర్మసాగర్ మండలంలోని బిజెపి కార్యకర్తలకు యువ నాయకులకు సూచించారు. కల్లబొల్లి మాటలతో ప్రాంతీయ పార్టీలు మోసం చేస్తున్నారని మిగతా పార్టీల నాయకులు కేవలం సంపాదనకు మాత్రమే మరిగారని సంపాదన కోసం కాదు పేదలకు సేవ చేయడానికి రాజకీయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ నాయకులు అంజిరెడ్డి జనగాం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి మండల నాయకులు నాగవెల్లి యుగంధర్ నోముల సుదర్శన్ రెడ్డి సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి శ్రీరాముల విజయ్ కుమార్ యువ నాయకులు శ్యామ్ మజ్జిగ లింగం తదితరులు పాల్గొన్నారు

## శ్రావణ నక్షత్రం సందర్భంగా స్వర్ణగిరిలో గిరి ప్రదక్షణ..

### భక్తులకు ఏకాదశి శుభాకాంక్షలు తెలిపిన ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు







యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 25యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని మంగళవారం రోజు ఉదయం ఆలయ ప్రధాన ద్వారం అనంతరం స్వామివారి పాదాల వద్ద ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి శ్రవణా నక్షత్రం సందర్భంగా సుమారు 350 మంది భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నామాలను పటిస్తూ గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ప్రత్యేక క్యూ లైన్ ల ద్వారా భక్తులకు దర్శన భాగ్యాన్ని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు,చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణల ఆదేశాల మేరకు ఆలయ సిబ్బంది కల్పించారు. గిరి ప్రదక్షణలో పాల్గొనుచున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా మంచినీటి సదుపాయాలు మజ్జిగ వంటివి పంపిణీ చేశారు.ఎండల దృశ భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లను ఏర్పాటు చేసినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్నాకర్త మానేపల్లి రామారావు తెలిపారు. భక్తుల దర్శనం అనంతరం స్వామి వారి ఏకాదశి సందర్భంగా లడ్డూ ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

## న్యాయవాది ఇజ్రాయిల్ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం

### - న్యాయవాద రక్షణ చట్టాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి

### -ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 25 చంపాపేటలో జరిగిన న్యాయవాది ఇజ్రాయిల్ హత్యను తీవ్రంగా ఖండిస్తు, న్యాయవాద రక్షణ చట్టాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐ లు) రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు.భువనగిరిలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ న్యాయవాది కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.హత్యలకు పాల్పడుతున్న హంతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ మధ్యకాలంలో అనేక మంది న్యాయవాదులు హత్యలకు గురవుతుండడం శోచనీయమని,ఈ విషయంలో ప్రభుత్వాలు సరైన చొరవ చూపకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని తెలిపారు.న్యాయవాదులందరూ ఐక్యంగా నిలబడి న్యాయవాదుల రక్షణ చట్టం కొరకు పోరాడాలని పిలుపునిచ్చారు.సమస్యలను న్యాయపరంగా ఎదుర్కోవాలని హత్యలు చేయడం పరిష్కారం కాదని పేర్కొన్నారు.న్యాయవాదుల రక్షణ చట్టం కోసం జరిగే పోరాటంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐ లు సంపూర్ణ మద్దతును ప్రకటిస్తుందని తెలిపారు.మంగళవారం రోజు జిల్లా వ్యాప్తంగా భువనగిరి, రామన్నపేట,చౌటుప్పల్,ఆలేరు,గుట్ట, బార్ అసోసియేషన్ తమ విధులను బహిష్కరించి నిరసన లు తెలియజేయడం జరిగిందని వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఐ లు జిల్లా సహాయ కార్యదర్శి,బొల్లేపల్లి కుమార్,సీసా శ్రీనివాస్,సీనియర్ న్యాయవాది జగన్మోహన్ రెడ్డి బొడ్డు కిషన్,సిద్ధి రాములు, విద్యాసాగర్ ఎండి నేహాల్, ముద్దసాని చంద్రశేఖర్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపురం గ్రామపంచాయతీ రికార్డులు స్వాధీనం చేసుకున్న డిపిఓ

### వారంలోగా కలెక్టర్ కు నివేదిక సమర్పిస్తానన్న సునంద



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 25 రాజాపేట మండలం రఘునాథపురం గ్రామపంచాయతీ రికార్డులను డిపిఓ సునంద స్వాధీనం చేసుకున్నారు.మంగళవారం రఘునాథపురం గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చిన డిపిఓ ఉపాధి హామీ పనులు, గ్రామపంచాయతీ పనుల పూర్తిస్థాయి పరిశీలన కోసం రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనుల కోసం, అభివృద్ధి పనులు చేపట్టగా సుమారు 10 లక్షల రూపాయల బిల్లులు బకాయి ఉన్నాయని,ఈనెల 13వ, తేదీన జిల్లా కలెక్టర్ కు తాజా మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్ కుమార్ ఫిర్యాదు చేసి, విచారణ చేసి న్యాయం చేయాలని లిఖితపూర్వకంగా కోరగా,కలెక్టర్ ఆదేశాల మేరకు విచారించి ఎందుకు వచ్చినట్లు డిపిఓ చెప్పారు. బి. వి. పి., రైతు వేదిక వరకు రోడ్డు చదును చేసి మొరం పోసినట్లు, మొక్కల పెంపకం కోసం ట్యాంకర్ల ద్వారా నీటిని అందించిన బిల్లు, ఇతర అభివృద్ధి పనుల డబ్బులు బకాయి ఉన్నట్లు ఫిర్యాదులో గాడిపల్లి శ్రవణ్ పేర్కొన్నట్లు డిపిఓ చెప్పారు. వారంలోగా పూర్తిస్థాయి నివేదికను కలెక్టర్ కు సమర్పించి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు ఉంటాయని సునంద తెలిపారు.ఈ విషయంపై తాజా మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్ ఫోన్ ద్వారా విలేకరుల తో మాట్లాడుతూ బుధవారం విచారణకు వస్తానని డిపిఓ తెలిపి మంగళ వారం తాను అందుబాటులో లేని సమయంలో విచారణకు వచ్చినట్లు తెలిపారు.అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో ఉన్న గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న చలివేంద్రాన్ని డిపివో పరిశీలించి సంతృప్తి చెందారు. బాటసారిలకు, గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చే ప్రజలకు స్వచ్ఛమైన చల్లని నీటిని అందించడం అభినందనీయమని కితాబిచ్చారు.ఈ సందర్భంగా డిపిఓ సునంద మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇప్పటి వరకు పలు గ్రామాల్లో 15 రైతుల బోర్లను అద్దెకు తీసుకొని ప్రజలకు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.మరికొన్ని గ్రామాల్లో కూడా అద్దె బోర్ల కోసం దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. రాజపేట మండలం పుట్టగూడెం గ్రామంలో రైతు బోరును అద్దెకు తీసుకున్నట్లు చెప్పారు.జిల్లాలో 30 గ్రామాలలో గ్రామపంచాయతీలలో సెక్రటరీల పోస్టులు ఖాళీ ఉన్నట్లు డిపిఓ సునంద తెలిపారు.గ్రామంలో ప్రజల గ్రామ సమస్యల పరిష్కారం కోసం సెక్రటరీలు సొంత డబ్బులు ఖర్చు చేస్తున్న విషయం నిజమేనని,ఇట్టి విషయం ప్రభుత్వ దృష్టికి కూడా వెళ్లినట్లు,త్వరలోనే సమస్య పరిష్కారం కానున్నట్లు తెలిపారు.డిపిఓ సునంద వెంట డి ఎల్ పి ఓ శ్రీకాంత్ రెడ్డి,ఎంపీడీవో నాగవేణి,ఎంపీ ఓ ఆవుల కిషన్, రఘునాథపురం గ్రామపంచాయతీ కార్యదర్శి పవన్, కారోబార్ రాజు తదితరులు ఉన్నారు.

## ఎంపీడీవో,కార్యదర్శి లు కుమ్మక్కై డబ్బులు డ్రా చేశారని ఆరోపణ

### డబ్బులు రికవరీ చేసి, చర్యలు తీసుకుని,తనకు ఇప్పించాలని కోరిన శ్రవణ్



యాదాద్రి భువన జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 25 : ఎంపీడీవో నాగవేణి, గ్రామపంచాయతీ కార్యదర్శి పవన్ లు కుమ్మక్కై తనకు రావలసిన 10 లక్షల రూపాయల బకాయి డబ్బులను కాజేసారని రఘునాథపురం తాజా మాజీ సర్పంచి గాడి పల్లి శ్రవణ్ ఆరోపించారు.

మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో బృహత్ పల్లె ప్రకృతి వనం ( ఉపాధి హామీ పథకం) లో ఏర్పాటు చేయుటకు ఖర్చుపెట్టిన డబ్బులు ఎంబిల రికార్డ్ ప్రకారం బ్యాంకులో జమ కాగా తనకి డబ్బులు ఇవ్వకుండా గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ అయిన ఎం. డి. ఓ. నాగవేణి గ్రామ పంచాయతీ కార్యదర్శి పవన్ వీరిద్దరూ కుమ్మక్కై బ్యాంకు నుండి సుమారు 10 లక్షల రూపాయలు డబ్బులు డ్రా చేసుకున్నారన్నారు. ఈ విషయంపై గ్రీవెన్స్ డే రోజు కలెక్టర్ కి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.ఈ విషయంపై కలెక్టర్ విచారణ అధికారిగా డిపిఓ నియమించగా విచారణ జరుపుటకు ఈనెల 26వ తేదీ బుధవారం రోజున రఘునాథపురం గ్రామపంచాయతీ వద్దకు వచ్చి విచారణ చేపడతానని చెప్పిన డిపివో ఎలాంటి సమాచారం తెలపకుండా ఒకరోజు ముందుగానే విచారణ అధికారి గ్రామపంచాయతీ వద్దకు వచ్చి తనకి ఎంపీ ఓ తో ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. అప్పటికే తాను ఆస్పత్రికి వెళ్లినందున విచారణకు హాజరు కాలేదని తెలియపరిచినట్లు, గ్రామపంచాయతీ కార్యాలయం ముందు అఖిలపక్ష నాయకులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు ఎంబి రికార్ల ప్రకారం తన కి రావాల్సిన డబ్బులను ఇవ్వాలని,లేని యెడల అఖిలపక్ష నాయకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా ఆందోళన చేస్తానని హెచ్చరించారు. అవసరమైతే నిరాహార దీక్ష చేస్తామని తెలిపినారు.రావలసినరికవరీ చేసి ఇవ్వాల్సిందిగా, డబ్బులు డ్రా చేసిన ఇద్దరు అధికారులపై వెంటనే చర్య తీసుకోవాలని సస్పెండ్ చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నట్లు శ్రవణ్ చెప్పారు.

## తాడిచెట్టు పైనుండి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు



యాదాద్రి భువన జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 25 రాజపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన గీత కార్మికుడు ప్యాట కిష్టయ్య మంగళవారం సాయంత్రం తాటిచెట్టు పై నుండి పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. ఎప్పటిలాగే కళ్ళు గీసేందుకు చెట్టు ఎక్కిన కిష్టయ్య ప్రమాదవశాత్తు జారిపడ్డాడు. చికిత్స కోసం రాజపేట ఆసుపత్రికి తరలించగా భువనగిరి ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు కుటుంబ సభ్యులు గ్రామస్తులు చెప్పారు.పేద కుటుంబానికి చెందిన గీత కార్మికుడు పేట కిష్టయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## సబ్సిడిపై వ్యవసాయ పనిముట్లు.. చివరి తేదీ 27: ఎంఎఓ మహేందర్



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి మార్చి 25: వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2024-25 కు వివిధ వ్యవసాయ పనిముట్లు సబ్సిడీపై పొందడానికి మండలంలోని మహిళా రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి బి.మహేందర్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. సన్న కారు చిన్న కారు మహిళా రైతులకు ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు.మండలానికి 10 పనిముట్లు మంజూరు కాగా వీటిలో 3 పవర్ స్ప్రేయర్లు (జనరల్ కేటగిరి 2, ఎస్సీ కేటగిరి 1),3బ్యాటరీ స్ప్రేయర్లు(జనరల్ 2 ఎస్టీ1), 2 ట్రాక్టర్ రోటవేటర్స్ ( జనరల్ 2),2ట్రాక్టర్ తో నడిచే పనిముట్లు. కల్టివేటర్లు ఎంబి ప్లవ్,డిస్క హారో (జనరల్ 2)లు. వీటికి 50% సబ్సిడీ లభిస్తుందన్నారు.అవసరమైన మహిళా రైతులు పట్టా పాసు పుస్తకం,ఆధార్ కార్డు జిరాక్సులు, ట్రాక్టర్ పనిముట్ల కోసమైతే ట్రాక్టర్ ఆర్ సి ఉండాలని వివరించారు.పనిముట్ల సబ్సిడీ రూ.1లక్ష 63,90 అని పేర్కొన్నారు. దరఖాస్తు ఫా రంలను ఫిలప్ చేసి ఇనుగుర్తి రైతు వేదికలో ఈ నెల 27 వరకు అందజేయాలన్నారు.

## విద్యుత్ శాఖ నిర్లక్ష్యం..షాక్ తో రూ.60 విలువ గల గేదె మృతి..



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 25: విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో కరెంటు షాక్ కు గుర్రై గేదె మృతి చెందిన ఘటన మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మేచరాజపల్లి లో చోటుచేసుకుంది. బాధితుడు కోటగిరి కిరణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని మజీద్ సమీపంలో సింగల్ ఫేస్ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ బిగించిన స్తంభానికి చెందిన ఎర్త్ వైర్ కు కరెంట్ పాస్ అయింది. యధావిధిగా మేతకు వెళ్లిన తన రూ. 60 వేల విలువగల గేదే అటువైపు వెళ్లి మేస్తున్న క్రమంలో వైరుకుతాకింది.దీంతో కరెంటు షాక్ గుర్రై గేదె అక్కడికక్కడే మృతి చెందిందని కన్నీటి పర్యంతమయ్యాడు.కరెంటు శాఖ నిర్లక్ష్యం వల్లనే గేదె మృతి చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు.అప్పు చేసి తీసుకున్న గేదే మృతి చెందడంతో దిక్కు తోచని పరిస్థితి నెలకొందని పరిహారం చెల్లించాలని కోరారు.

## ధనవంతుడైన ప్రతి ముస్లిం జకాత్ ను చెల్లించాలి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 25 :ధనవంతుడైన ప్రతి ముస్లిం తన సంపాదన నుంచి జకాతు విధిగా,చెల్లిం చాలని యాదాద్రి భువనగిరి జిల్లా మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్ పేర్కొన్నారు.పవిత్ర రంజాన్ మాసంలో, ఫిత్రాలు,జకాత్ ను ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ కంటే ముందే,చెల్లించాల్సి ఉంటుందని అన్నారు.జకాత్ చెల్లించడం వల్ల మన వద్ద ఉన్న ధనం తరిగిపోదని, వృద్ధి చెందుతుందని అల్లాహ్ పై నమ్మకం ఉంచాలని ముస్లిం సోదరులకు సూచించారు.

## సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీ బిల్లు ఆమోదించడం హర్షించదగ్గ విషయం .



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చి 25. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు కనకాచారి మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం అభినందనీయమని బీసీలకు విద్యా ఉద్యోగాలు స్థానిక సంస్థలలో ఎన్నికలలో రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ విలువ ఏకగ్రీవంగా ఆమోదం పొందడంపై హర్షం వ్యక్తం చేసినారు, ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

## పి ఆర్ టి యు ఆధ్వర్యంలో ఎమ్మార్వో సైదులు గౌడ్ కి 2025 నూతన సంవత్సరం డైరీ బహుకరణ

నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మార్చి 25 నేరేడుచర్ల పి ఆర్ టి యు మండల శాఖ ప్రధాన కార్యదర్శి మాతాంగి సైదులు ఆధ్వర్యంలో నేరేడుచర్ల ఎమ్మార్వో ఎస్ సైదులు గౌడ్ కి 2025 నూతన సంవత్సర డైరీ ని అందించారు పిఆర్టియు నూతన డైరీని స్వీకరించిన తర్వాత మాట్లాడుతూ పిఆర్టియు సంఘం ఉపాధ్యాయుల సంక్షేమం కోసం మరియు సమస్యల సాధన కోసం బాగా కృషి చేస్తుందని తెలియజేశారు అదేవిధంగా డైరీ ని నాకు అందించినందుకు మండల శాఖ నాయకుల కృతజ్ఞత తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పిఆర్టియు సంఘం నిరంతరం ఉపాధ్యాయుల సమస్యల సాధనలో ముందుంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కట్టా శ్రీనివాస్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షు లు కీసర ప్రసాద్ మండల నాయకులు మూలగుండ్ల వెంకటరెడ్డి పాల్గొన్నారు.



# ఆత్మకూరులో ఆయిల్ పామ్ వ్యవసాయ క్షేత్రం సందర్శన

# ఆయిల్ పామ్ సాగుతో రైతులు అత్యధిక లాభాలు

## - వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక: ఇతర పంటలతో పోలిస్తే ఆయిల్ పామ్ సాగుతో రైతులు అత్యధిక లాభాలు గడించవచ్చని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం అమరచింత మండల పరిధిలోని నాగల్ కడుముల్ గ్రామ రైతు వేదికలో జిల్లా వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖల ఆధ్వర్యంలో స్థానిక రైతులతో ఆయిల్ పామ్ పంట సాగు గురించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట సాగుతో రైతులు అత్యధిక లాభాలు గడించవచ్చని చెప్పారు. ఎక్కువ కాలం ఒకే పంట వేసే పద్ధతికి స్వస్తి చెప్పి పంట మార్పిడికి శ్రీకారం చుట్టాలన్నారు. రైతులు ఎటువంటి అపోహలకు గురి కావద్దని, మన వద్ద కూడా ఆయిల్ పామ్ అద్భుతంగా పండుతుందని పేర్కొన్నారు. రాబోయే నాలుగైదు నెలల్లో ఇక్కడే ప్రియునిక్ వారి ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ కూడా ఏర్పాటు కాబోతుందని చెప్పారు. ఆయిల్ పామ్ సాగు చేసుకునే రైతులకి మెయింటెనెన్స్ చార్జీలు, డ్రిప్ వంటివి ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు. పంట సాగు అయిన తర్వాత పామ్ ఆయిల్ గింజలను కూడా కంపెనీ వారే కొనుగోలు చేస్తారని ఇతను ఎలాంటి ఇబ్బందులు చెందాల్సిన అవసరం లేదని, ఇందుకోసం ప్రత్యేకంగా ప్రభుత్వం చట్టం తీసుకొచ్చిందని చెప్పారు. వరి, ఇతర పంటలలో మాదిరిగా ఈ ఆయిల్ పామ్ సాగులో చీడపీడల బాధలు ఉండవని, మెయింటెనెన్స్ కూడా చాలా తక్కువగా ఉంటుందని చెప్పారు. ఈ ప్రాంతంలో ఎవరైనా రైతులు ఆయిల్ పామ్ సాగు చేయడానికి ఆసక్తి ఉన్నట్లయితే, ఇతర ఏరియాల్లో సాగు చేస్తున్న వారి వ్యవసాయ క్షేత్రాలకు ప్రభుత్వం తరపున తీసుకువెళ్తామని చెప్పారు. ప్రస్తుతం జిల్లాలో 5500 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు జరుగుతోందని కలెక్టర్

ప్రస్తుతం లబ్ధి పొందుతున్న వెంకటేశ్వర్ రెడ్డి, వెంకట్ రెడ్డి అనే రైతులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఇప్పటికే ఆయిల్ పామ్ పంట వేసి లాభాలను గడిస్తున్నట్లు వెంకటేశ్వర్ రెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా రైతులు కలెక్టర్ ను శాలువాతో సన్మానించారు. ఆత్మకూరు మండల పరిధిలోని బాలకిష్టపూర్ గ్రామ సమీపంలో 50 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న లక్ష్మీకాంత్ రెడ్డి అనే రైతు వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. రైతు ఏ విధంగా ఆయిల్ పామ్ సాగు ఏ విధంగా చేస్తున్నారు, సాగులో ఆయన పాటిస్తున్న పద్ధతుల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పంట ఎప్పుడు చేతికి వచ్చే అవకాశం ఉందని ప్రశ్నించగా, తాను పంట వేసి దాదాపు 3 ఏళ్ళు కావస్తోందని మరో ఆరు నెలల్లో పంట కోతకి వచ్చే అవకాశం ఉందని సదరు రైతు బదులిచ్చారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి అక్బర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవిందు నాయక్, తహసిల్దార్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# నేర నియంత్రణలో మన్యం పోలీసు!



ములుగు : ప్రజలకు ఏ ఆపదవచ్చినా ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసులే. ప్రజల ధన, మాన, ప్రాణాలను కాపాడేందుకు తమ జీవితాలను సైతం పణంగా పెట్టి సేవలందించేది వారే. మన్యం ప్రజల రక్షణ కు భరోసానిస్తూ విధి నిర్వహణలో ప్రాణాలొదిలిన వారెందరో ఉన్నారు. మన్యం ప్రాంతాలలో మావోయిస్టులతో పోరాడి ఎంతో మంది పోలీసులు తమ ప్రాణాలను కోల్పోయారు. గంజాయి అక్రమ రవాణా అరికట్టడం, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి జిల్లా పోలీసులు చూపుతున్న చొరవ ప్రశంసనీయమైనది. అడవులతో పాటు, ఉత్తరాది రాష్ట్రాల సరిహద్దులో ఉన్న జిల్లాలో నేరాలు జరగకుండా చూడాలనేది పోలీసుల లక్ష్యంగా ఉంది. ముఖ్యంగా మావోయిస్టుల ప్రభావం తగ్గించాలని చూస్తున్నారు. జిల్లాలోకి ప్రవేశించగానే ప్రతి వ్యక్తి సీసీ కెమెరా నిఘాలో ఉండాలన్న భావనతో జిల్లా ఎస్పీ శబరీష్ వినూత్నంగా ఆలోచించారు. నేరాల జిల్లా వ్యాప్తంగా వినూత్నంగా, విభిన్నంగా సోలార్ ప్యానల్తో నడిచే 370 సీసీ కెమెరాలను ములుగు పోలీసు స్టేషన్లోని సీసీ కమాండ్ కంట్రోల్ రూంకు అనుసంధానించారు. ప్రస్తుతం యువతను పెడతోవ పట్టిస్తున్న మాదక ద్రవ్యాల వినియోగాన్ని నియంత్రించడంలో పోలీసుల కృషి ప్రశంసనీయంగా ఉంది. ఆయా మండలాల్లో యువతకు, విద్యార్థులకు మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తున్నారు. పొరుగు రాష్ట్రాల నుంచి దిగుమతి అవుతున్న గంజాయిని అరికట్టేందుకు పగలు, రాత్రనక తనిఖీలు నిర్వహిస్తున్నారు. జిల్లాలో ఈ ఏడాది ఇప్పటివరకు 3.58 లక్షల విలువైన గంజాయిని పట్టుకుని, విక్రయదారులు, రవాణా చేసేవారిపై కేసులు నమోదు చేశారు. దట్టమైన అడవుల్లో మావోయిస్టులు వారికి రక్షణగా ఉండేలా అనేక ప్రాంతాల్లో మందుపాతరలు అమర్చారని పోలీసులు గుర్తించారు. అడవుల్లో నివసించే ప్రజల ప్రాణాలకు వీటి వల్ల ముప్పు ఉందని భావించి జిల్లా ఎస్పీ శబరీష్ అడవుల్లో ప్రత్యేక బృందాలతో తనిఖీలు నిర్వహించారు.

ఈఏడాది 12 మందుపాతరలను నిర్వీర్యం చేశారు. రోడ్డు ప్రమాదాలు ఎన్నో కుటుం బాలను చిన్నాభిన్నం చేస్తున్నాయి. రహదారిపై భద్రతను పర్యవేక్షించే పోలీసులు గతంలో నిబంధలను అతిక్రమిస్తే వారికి జరిమానాలు విధిం చేవారు. కాని మార్పు రాకపోవడాన్ని గుర్తించి మార్పు తేవాలని చూస్తున్నారు. శిరస్త్రాణం ధరించాలని, కారు సీటు బెల్టు ధరించాలని అవగాహన కల్పిస్తున్నారు.

# ప్రాణాలు హరిస్తున్న లారీలు



మహదేవపూర్ :జిల్లాలో వందలాది ఇసుక, బొగ్గు లారీలు అతివేగంతో ప్రయాణిస్తూ నిత్యం ప్రమాదాలకు కారణమవుతున్నాయి. వాహనదారులను బెంబేలెత్తిస్తూ ప్రాణాలను హరిస్తున్నారు. చాలా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. లారీల అతి వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, అధిక లోడుతో వెళ్లడం రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు. భూపాలపల్లి, తాడిచెర్ల బొగ్గు గనుల నుంచి రాత్రింబవళ్లు భారీ వాహనాల్లో బొగ్గు తరలిస్తున్నారు. మహదేవపూర్, పలిమెల మండలాల్లోని ఇసుక క్వారీల నుంచి ఇసుకను లారీల్లో హైదరాబాద్ తదితర ప్రాంతాలకు తరలిస్తున్నారు. రోజుకు దాదాపు వెయ్యికి పైగా లారీలు అధిక లోడు, అతివేగంతో రాకపోకలు సాగిస్తూ ప్రయాణికుల పాలిట మృత్యుశకటాల్లా తయారవుతున్నాయి. దీంతో ప్రమాదాల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. జాతీయ రహదారిపై పోలీసు, రవాణా శాఖ అధికారుల పర్యవేక్షణ 'మామూలు' గానే మారినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో లారీ డ్రైవర్ల వేగానికి అడ్డూ అదుపు లేకుండా పోతోంది. జాతీయ రహదారి వెంట ఉన్న గొలుసు మద్యం దుకాణాల్లో నిరంతరం విక్రయాలు సాగడం ఓ కారణం. మద్యం తాగి ఇష్టారాజ్యంగా వాహనాలు నడిపడం.. చరవాణిలో మాట్లాడుతూ నడపడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అధికారులు నిరంతరం డ్రైవర్లకు కౌన్సెలింగ్, మద్యం తాగి నడపకుండా శ్వాస పరీక్షలు చేపట్టాల్సిన అవసరం ఉంది. జాతీయ రహదారిపై ప్రమాద హెచ్చరికలు ఏర్పాటు చేసి ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు. అలాగే జాతీయ రహదారి వెంట ఉన్న గొలుసు మద్యం దుకాణాలను నియంత్రించాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహదేవపూర్ మండలం బెగ్లూర్ గ్రామ సమీపంలో ఈ నెల 17న ఇసుక లారీ ఢీకొని రమేష్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. భూపాలపల్లి మండలంలోని పెద్దాపూర్-జంగుపల్లి మధ్య 16న ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొట్టిన ప్రమాదంలో పేరాల వెంకటేశ్వరరావు అనే యువకుడు మృతి చెందాడు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ నెల 9న మల్హర్ మండలం మల్లారం శివారులో డ్రైవర్ నిర్లక్ష్యంతో బొగ్గు లారీ ఢీకొని తాడిచెర్ల ఉపరితల గనిలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న పెద్దపల్లి జిల్లా కమాన్పూర్కు చెందిన జీ.శ్రీకాంత్ మృతి చెందాడు. నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు కిరణ్ ఖరే, జిల్లా ఎస్పీ నిబంధనల మేరకు వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశం తక్కువగా ఉంటుంది. మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి రిమాండ్కు తరలిస్తున్నాం. అతివేగం, అధిక లోడ్, మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటాం. వాహనదారులు తప్ప నిసరిగా నిబంధనలు పాటించాలి. రోడ్డు ప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకుంటాం. ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించాలి.

# ఎప్పుడు 'దారి'కొచ్చేనో?



కరీంనగర్:రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. గతేడాది జులై 8న ప్రధాని మోదీ చేతుల మీదుగా శంకుస్థాపన చేసిన ఈ పనులను ఇంత నిర్లక్ష్యంగా కొనసాగించడం సరైన పద్ధతి కాదు. వీలైనంత తొందరగా కరీంనగర్-వరంగల్ మార్గాన్ని నాలుగు వరుసలుగా విస్తరించండి.' గత నెలలో జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ అధికారులకు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆదేశం ఎప్పుడెప్పుడా.. అని ఎదురు చూస్తున్న కరీంనగర్-వరంగల్ జాతీయ రహదారి (ఎన్హెచ్-563) విస్తరణ పనులు ఇంకా సాగుతున్నాయి. ఆగుతూ.. సాగుతూ ముందుకెళ్తున్న ఇక్కడి పనుల్లో మరింత వేగం పెరగాల్సిన అవసరముంది. 'భారత్మాల పరియోజన పథకం' కింద కేంద్ర ప్రభుత్వం రూ.2,146.86లక్షల అంచనా వ్యయంతో ఈ రహదారి విస్తరణ చేపడుతోంది. తక్కువ మొత్తంలో భూసేకరణ చేపడుతూ రూపొందిస్తున్న ఈ నిర్మాణం కోసం 305.47 హెక్టార్ల భూమి అవసరం. దాదాపుగా 258 హెక్టార్లను సేకరించడంతోపాటు 47.14 హెక్టార్ల ప్రభుత్వ ఆధీనంలోని భూమిని దారి విస్తరణకు ఉపయోగించుకుంటున్నారు. దాదాపు 30 గ్రామాల ప్రజలకు.. పలు జిల్లాల ప్రయాణికులకు ఈ మార్గం సరికొత్త వసతులతో ఉపయుక్తంగా మారనుంది. కరీంనగర్ జిల్లాలో 46.245 కి.మీ.ల మేర కొత్తదారి నిర్మితమవనుంది. హనుమకొండ జిల్లాలో 21.770కి.మీ ఏర్పడనుంది. సరిగ్గా ఇంకో 9 నెలల కాలవ్యవధిలో ఈ దారి పూర్తయి వినియోగంలోకి రావాలి. గడిచిన కొన్ని రోజులుగా నింపాదిగా జరిగిన పనుల్లో ఇటీవల వేగం కనిపిస్తోంది. కానీ ఇప్పటి వరకు కేవలం 45 శాతం పనులే జరిగాయి. పనులను విభజించి అక్కడక్కడ చేపడుతుండటంతో రాత్రివేళ వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

## ధరణి లో తప్పుడు రిపోర్ట్ పంపిస్తే చర్యలు తీసుకుంటాం

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 25 మోత్కూరు తాహాశీల్దార్ కార్యాలయం ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.తాహాశీల్దార్ మరియు ఎంపీడీఓ ,మున్సిపల్ కమిషనర్ తో సమీక్ష నిర్వహించారు.ధరణి లో తప్పుడు రిపోర్ట్ పంపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మండల సర్వేయర్ వద్ద సర్వే కోసం ఉన్న అప్లికేషన్ లను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. మీసేవ దరఖాస్తులు వెంట వెంటనే పరిష్కరించాలన్నారు. రేషన్ కార్డు ల కోసం దరఖాస్తు చేసుకున్న వారు దరఖాస్తు లను త్వరగా విచారణ పూర్తి చేయాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బంది తో ఎల్ ఆర్ స్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఎల్ఆర్ స్ ని వేగవంతం చేయడానికి అందరూ కృషి చేయాలని సూచించారు.అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ప్రత్యేక అధికారిని శాంతి నిర్మల



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 25 :రాజపేట మండలంలోని పైలట్ గ్రామమైన బూరుగుపల్లి లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను మంగళవారం రాజపేట మండల ప్రత్యేక అధికారిని శాంతినిర్మల పరిశీలించారు. లబ్ధిదారులతో,మేస్త్రీలతో మాట్లాడి పలు సూచనలు ఇచ్చారు.ఇంటి నిర్మాణం త్వరలోనే పూర్తి చేయాలని చెప్పారు.ప్రత్యేక అధికారిని వెంట ఎంపీడీవో కూతల నాగవేణి,ఎంపీ ఓ ఆవుల కిషన్,పంచాయతీ కార్యదర్శి జ్యోతి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఉన్నారు.

## నేడు 15 వ,ఇజిఎస్ ప్రజావేదిక:ఎంపిడిఓ బాలరాజు



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 25: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఏప్రిల్ 2023 నుంచి 31 మార్చి 2024 వరకు జరిగిన పనులపై నేడు(బుధవారం) స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బాలరాజు తెలిపారు.మధ్యాహ్నం 1-00గం.కు ప్రారంభమయ్యే ఓపెన్ ఫోరంకు ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు,ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి హామీ సిబ్బంది సంబంధిత ఉద్యోగులు అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## డాక్టరేట్ పొందిన ముప్పారపు హిమబిందు



ధర్మసాగర్ మార్చి 25 (తెలంగాణ పత్రిక): ముప్పారపు హిమబిందు తండ్రి (ముప్పారపు అశోక్) గీతం యూనివర్సిటీ విశాఖపట్నం నుండి ఫార్మసీ సబ్జెక్టులో అనలిటికల్ మెథడ్ డెవలప్మెంట్ అండ్ వాలిడేషన్ ఫర్ ఎస్టిమేషన్ ఆఫ్ సెలెక్టెడ్ డ్రగ్స్ అండ్ డ్రగ్ కాంబినేషన్స్ ఇన్ ఫార్మసూటికల్ డోసేజ్ ఫార్మ్స్ బై యూజింగ్ ఆర్ పి-హెచ్ పి ఎల్ సి అండ్ ఎల్ సి-ఎం ఎస్ అంశంలో డాక్టరేట్ పొందారు. హిమబిందు డాక్టరేట్ పొందడం పట్ల కుటుంబ సభ్యులు గ్రామస్తులు బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## వ్యర్థంలో అర్థం వెతికిన ఆర్డీటీ!

అనంత: చిన్న మార్పు పెద్ద ప్రభావాన్ని చూపుతాయన్న సూక్తిని పాటిస్తోంది ఆర్డీటీ. మనం ఒకరికి నీతులు చెప్పడం కాదు.. మన నుంచే మంచి ప్రారంభం కావాలన్న లక్ష్యంతో మన భూమి అనే పథకానికి ఆర్డీటీ మూడేళ్ల క్రితమే శ్రీకారం చుట్టింది. అనంత నగరంలోని ఆర్డీటీ ప్రధాన కార్యా లయం, టీవీ టవర్ సమీపంలోని మరో కార్యాలయం, క్రీడాగ్రామం, దివ్యాంగుల పాఠశాల, బత్తలపల్లి, కళ్యాణదుర్గం, కణేకల్లు, కూడేరు ఆసుపత్రులు, బుక్కరాయసముద్రం పాఠశాలల్లో చెత్త నిర్వహణ తీరు ఆదర్శంగా ఉంది. మూడు విధానాల్లో వ్యర్థాల నుంచి ఎరువులను ఉత్పత్తి చేస్తున్నారు. కందకాలు, ఆర్బిన్, మెష్ విధానాలు అమలు చేస్తున్నారు. తడి వ్యర్థాలు సేకరించడానికి ప్రత్యేకంగా డబ్బాలు ఏర్పాటు చేశారు. ఒకసారి వినియోగించి పారేసే ప్లాస్టిక్ను ఆర్డీటీ ప్రాంగాణాల్లో నిషేధించారు. పాస్టిక్ నీళ్ల సీసాలు, సంచులు, చెంచాలు, ఇతర పాస్టిక్ వస్తువులను గుజిరి వ్యాపారులకు విక్రయిస్తారు. చెత్త సేకరణ బట్టి మూడు లేదంటే నాలుగు నెలలకు ఒకసారి కుళ్లిన ఎరువును బయటికి తీసి మొక్కలకు ఉపయోగిస్తున్నారు. చెత్త సమస్యతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రహదారులు, కాలువలు... ఇలా ఎక్కడ చూసినా పండ్ల తొక్కలు, కుళ్లిన కూరగాయలు, ఆకుకూరలు, తిను బండారాలు పారబోస్తున్నారు. ప్రధానంగా హెూటళ్లు, కల్యాణ మండపాలు, ఆసుపత్రులు, కూరగాయల మార్కెట్లు, వసతిగృహాల నుంచి టన్నుల కొద్దీ పడేస్తున్నారు. అనంతపురం నగరంలో దాదాపు అన్ని రకాల కల్యాణ మండపాలు సుమారు 250.. ప్రభుత్వ, ప్రైవేటు వసతిగృహాలు 70 వరకు ఉన్నాయి. రోజూ నగరంలో 10 టన్నుల నుంచి 15 టన్నుల వరకు తడిచెత్త పోగవుతోందని అంచనా.

## కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నరసయ్య గౌడ్



### -బీబీనగర్ ఎయిమ్స్ లో స్థానికులకే ఉ ద్యోగాలు

ఇబ్రహీంపట్నం మార్చ్ 25 (తెలంగాణ పత్రిక):-బిజెపి జాతీయ అధ్యక్షులు,కేంద్ర ఆరోగ్య శాఖ మాత్యులు జేపీ నడ్డా ను భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు.బీబీనగర్ ఎయిమ్స్ అభివృద్ధి గురించి,ఎయిమ్స్ లో స్థానికులకు ఎక్కువ ఉద్యోగాలు అవకాశాలు కల్పించాలని మాజీ ఎంపీ కోరడం జరిగింది.బీబీనగర్ ఎయిమ్స్ లో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని,తెలంగాణలో ఆయుష్మాన్ భారత్ పథకం అమలు కాకపోవడం వల్ల ప్రజలకు ఎదురవుతున్న నష్టాన్ని వివరించి పరిష్కారానికి చొరవ చూపాలని మాజీ ఎంపీ కేంద్ర మంత్రిని కోరారు.దీనికి సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి స్థానిక యువతకు ఎయిమ్స్ లో ఉ ద్యోగాలు కల్పిస్తామని తెలపడం జరిగింది.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై ఉక్కు పాదం మోపిన జిల్లా పోలీస్ యంత్రాంగం





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-25నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐపీఎస్., ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ అడిషనల్ డీ.సీ.పీ. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అంజయ్య మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గోవింద్ స్పెషల్ పార్టీ సిబ్బంది కలిసి బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మందర్న గ్రామ శివారులో గల అర్ధరాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న 9 టిప్పర్లను మరియు 03 జేసిబి ల పై రైడ్ చేసి స్వాధీనం పరుచుకోవడం జరిగింది.ఈ దాడిలో స్వాధీనం చేసుకున్నవి ఈ దిగువ విధముగా గలవు.9 టిప్పర్లు, 03 జెసిబి లు12 మంది డ్రైవర్లనుఅదుపులోకి తీసుకొని తదుపరి చర్య నిమిత్తం బోధన్ రూరల్ ఎస్ హెచ్ ఓ కి అప్పగించడమైనది.

## రేపటినుండి ఇంటర్ బొటన్నీ జూవాలజి, కామర్స్, కెమిస్ట్రీ, హిస్టరీ మూల్యాంకనం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-25 రేపటి నుండినుండి బొటని, జోవాలజీ,కామర్స్, హిస్టరీ, కెమిస్ట్రీ సబ్జెక్టుల మూల్యాంకనం ప్రారంభమవుతుందని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపూడి రవికుమార్ తెలియజేశారు. అధ్యాపకుల ఆర్డర్ కాపీలను ఇంటర్ బోర్డు ఆయా కళాశాల లాగిన్లలో నిక్షిప్తం చేసినట్లు తెలియజేశారు. వెంటనే తమ అపాయింట్మెంట్ ఆర్డర్లను డౌన్లోడ్ చేసుకొని 26వ తేదీన ఉదయం పది గంటలకు నిజామాబాద్ ఖిల్లా బాలుర జూనియర్ కళాశాల వద్ద మూల్యాంకన కేంద్రంలో అధ్యాపకులు రిపోర్టు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, ఆయా గురుకుల కళాశాల ల ప్రిన్సిపాల్ లు వెంటనే అధ్యాపకులను రిలీవ్ చేయాలని ఆదేశించారు. ప్రైవేట్ ప్రిన్సిపాల్ లు వెంటనే మూల్యాంకనం ఆర్డర్ కాపీలు వచ్చిన అధ్యాపకులను విధుల నుండి రిలీవ్ చేయనట్లయితే ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు కఠినమైన చర్యలు తీసుకుంటామని ఇంటర్ విద్య అధికారి స్పష్టం చేశారు. నాట్ అప్పాయింట్జ్ లిస్టులో ఉన్న అధ్యాపకుల ను కూడా మూల్యాంకనం విధుల్లోకి తీసుకుంటామని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలియజేశారు.

# అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా గత కెసిఆర్ ప్రభుత్వాన్ని ఎండగట్టిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం

### - కేజీ నుండి పీజీ విద్యను ప్రారంభిస్తా

గంగాధర (తెలంగాణ పత్రిక మార్చి 25), కార్పొరేట్ కళాశాల కాళు విరుస్తాం అని చెప్పి అధికారంలోకి వచ్చిన కెసిఆర్, గత దశాబ్ద కాలంలో విద్యా విధ్వంసానికి పాల్పడ్డాడు. కెసిఆర్ తీర్పుతో విద్యా వ్యవస్థ రెండు దశాబ్దాలు వెనక్కి వెళ్ళి.ది అన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్-2024 ప్రకారం 2వ తరగతి నుండి 5వ తరగతి చదువుతున్న 82% విద్యార్థులకు 2వ తరగతి బుక్స్ చదవడం రావడం లేదు, 8వ తరగతి చదువుతున్న 65% మంచి విద్యార్థులకు బేసిక్ మ్యాథమెటిక్స్ పైన అవగాహన లేదు, బీహార్ జార□ండ్,ఛత్తీస్గడ్ వంటి రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రం విద్యావ్యవస్థలో అదమ స్థానంలో ఉంది. నేషనల్ అచీవ్మెంట్ సర్వేలో 3వ, 5వ, 8వ,10వ తరగతి విద్యార్థుల సామర్థ్యాన్ని రాష్ట్రాల వారిగా నిర్వహించే పరీక్షలో టాప్-5 వరస్ట్ పర్ఫామెన్స్ రాష్ట్రాల్లో తెలంగాణను ఉంచిన ఘనత కేసిఆర్ కు దక్కుతుంది. ప్రభుత్వం ఆధ్వర్యంలో 2017-18 నుండి పర్ఫామెన్స్ ఆఫ్ గ్రేడింగ్ ఇండెక్స్ సూచిక ద్వారా రాష్ట్రాల విద్య వ్యవస్థ పనితీరుకు ర్యాంకులు కేటాయించడం జరుగుతుంది, ఈ ఇండెక్స్ ద్వారా తెలంగాణ రాష్ట్రం జాతీయలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. 2022 సూచిక ప్రకారం సెకండరీ విద్య తర్వాత డ్రాప్ అవుట్ లలో తెలంగాణ రాష్ట్ర మొదటి స్థానంలో ఉంది, జాతీయస్థాయిలో ఈ సగటు 13.2% గా ఉ ంటే,తెలంగాణ రాష్ట్రంలో 22.2% గా ఉంది. గత కేసీఆర్ ప్రభుత్వంలో ఆనాటి ప్రభుత్వ పెద్దలు నారాయణ,శ్రీ చైతన్య వంటి కార్పొరేట్ పాఠశాలలను ప్రోత్సహించి, ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేశారు.కెసిఆర్ హయంలో విధ్వంసానికి గురైన విద్యా వ్యవస్థను గాడిలో పెట్టడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యకు అధిక నిధులు కేటాయిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా బడ్జెట్లో విద్యాభివృద్ధికి రూ.23,108 కోట్ల రూపాయలను ప్రభుత్వం కే ప్రతిపాదించింది. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ లను ప్రారంభించాలని సంకల్పించి సీఎం రేవంత్ రెడ్డి చారిత్రక నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల డైట్ చార్జీలను 200 శాతం పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుంది. గత ప్రభుత్వం 10 ఏళ్ల కాలంలో 8 వేల పై చిలుకు టీచర్ ఉద్యోగాలనే భర్తీ చేయగా, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 11 వేలకు పైగా ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేసింది. దశాబ్ద కాలంగా ఉపాధ్యాయ బదిలీలు, మోషన్లు చేపట్టలేదు, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధ్యాయులను బదిలీ చేయడంతో పాటు ప్రమోషన్లను కల్పించింది. విద్యా వ్యవస్థను పర్యవేక్షణ చేయడానికి గత ప్రభుత్వం హాయంలో డీఈవోలు, డిప్యూటీ డీఈవోలు, ఎంఈఓ లను నియమించలేదు. కేజీ టు పీజీ విద్య నేపంతో ప్రారంభించిన సంక్షేమ పాఠశాలల్లో వసతి సౌకర్యాలు సరిగా లేక విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. ఆనాటి బిఆర్ఎస్ నాయకుల జేబులు నింపడానికి వారి కోళ్ల ఫారాలు, అభ్యభవనాల్లో పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యార్థుల జీవితాలను పణంగా పెట్టింది ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం. గత దసరా సమయంలో టిఆర్ఎస్ నాయకుల కనుసన్నల్లో ఉన్న భవనాలకు అద్దె చెల్లించలేదని ధర్నాలు చేస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ గ్రీన్ ఛానల్ ద్వారా భవనాలకు మధ్య చెల్లిస్తామని, పాఠశాలలు నడవకుండా చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించడంతో తిరిగి ప్రారంభించారు. శాస్త్రీయ ప్రమాణాలు పాటించకుండా ప్రారంభించిన ఈ పాఠశాలలతో రాష్ట్రంలో ఉన్న జిల్లా పరిషత్, మండల పరిషత్



ప్రభుత్వ పాఠశాలలు చాలావరకు మూతపడ్డాయి, ఉన్న పాఠశాలల్లో సరైన విద్యార్థులు లేకుండా పోయింది.కెసిఆర్ హయంలో నిర్వీర్యమైన విద్యావ్యవస్థను తిరిగే గాడిలో పెట్టడానికి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం కృషి చేస్తోంది. కులం,మతం,ఆర్థిక సంబంధం లేకుండా ప్రతి విద్యార్థికి విధమైన విద్యను అందజేయడానికి ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ప్రారంభించాలని నిర్ణయించడం చారిత్రక నిర్ణయం. విద్య ద్వారానే జీవితానికి సార్థకత ఏర్పడుతుందన్న అంబేద్కర్ ఆలోచన విధానం మేరకు డబ్బులు ఉన్న పిల్లలకే ఐఐటీ,నీట్ అనే విధానం పోవాలనే గొప్ప ఆలోచనతో ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ప్రారంభిస్తుంది. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సంబంధించిన మధ్యాహ్న భోజనం బిల్లులను ప్రభుత్వం సకాలంలో చెల్లించకపోవడంతో నీళ్ల చారు అన్నం తినవలసి వచ్చింది. విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారం అందించడానికి డైట్ చార్జీలను 200 శాతం పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుంది.

# బీఆర్ఎస్ పాలనలో కుప్పకూలిన విద్యావ్యవస్థ

### - అసెంబ్లీలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వ్యాఖ్య

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 25:గత బీఆర్ఎస్ పాలనలో విద్యావ్యవస్థ కుప్పకూపోయిందని మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ సత్యనారాయణ ఆరోపించారు. మంగళవారం అసెంబ్లీలో విద్యా వ్యవస్థపై జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. కూలిపోయిన విద్యావ్యవస్థను పునర్నిర్మించడానికి అవసరమైన సంస్కరణలను తక్షణమే చేపట్టాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ప్రగతిశీల సమాజానికి విద్య పునాది అని పేర్కొన్నారు. "ప్రపంచాన్ని మార్చడానికి అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య" అని చెప్పిన నెల్సన్ మండేలా మాటలను ఆయన ఉటంకించారు. అయినప్పటికీ, దుష్పరిపాలన, నిర్లక్ష్యం కారణంగా, గత దశాబ్దంలో తెలంగాణలో విద్యా వ్యవస్థ అపారమైన నష్టాన్ని చవిచూసిందన్నారు.2014లో తెలంగాణ ఏర్పడినప్పుడు, కొత్త రాష్ట్రం విద్యకు ప్రాధాన్యత ఇస్తుందనే ఆశ పడ్డామని దురదృష్టవశాత్తు, బీఆర్ ఎస్ పాలనలో అది జరగలేదన్నారు. గత ప్రభుత్వ బడ్జెట్లో భారీగా కోతలు విధించిందన్నారు. 2014లో సుమారు 16,000 కోట్ల నుండి తరువాతి సంవత్సరాల్లో విద్యా బడ్జెట్ గణనీయంగా తగ్గిందని, దీని ఫలితంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో సౌకర్యాల కొరత తీవ్రంగా ఏర్పడిందన్నారు. ఫలితంగా 1000 కంటే ఎక్కువ ప్రభుత్వ పాఠశాలలు మూసివేయబడ్డాయన్నారు. 3,000 కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్మెంట్ జాప్యం కారణంగా దాదాపు 5 లక్షల మంది పేద విద్యార్థులు చదువును మానేయాల్సి వచ్చిందన్నారు.5000 మంది కాంట్రాక్టు ఉపాధ్యాయులు తమ ఉద్యోగాలను విడిచిపెట్టారని, సమస్య మూలాలను పరిష్కరించడం కంటే ఉపాధ్యాయుల డిమాండ్లను అణచివేయడం పై ప్రభుత్వం ఎక్కువ దృష్టి పెట్టిందని నిందించారు. ఇలాంటి పరిస్థితుల్లో గాడిలో పెట్టాల్సిన అవసరం ఉ ందని, ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వంచర్యలు తీసుకోవాలని కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు.రాష్ట్ర బడ్జెట్లో 6 శాతం మించి విద్యా నిధులను పెంచడమేట్ కాకుండా సంవత్సరానికి కనీసం రూ.18,000 కోట్లు ఉండేలా చూసుకోదాలన్నారు.ఖాళీగా ఉన్న ఉ పాధ్యాయ పోస్టులను ఆలస్యం లేకుండా భర్తీ చేయాలనిప్రభుత్వ పాఠశాలలను డిజిటల్ తరగతి గదులు, ప్రయోగశాలలతో పాటు ఆధునిక సౌకర్యాలు కల్పించాలని, పెండింగ్లో ఉన్న రూ.3,000 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ తోపాటు విద్యార్థుల సంక్షేమ కార్యక్రమాలను బలోపేతం చేయాలని కోరారువిద్యార్థుల పోషకాహారాన్ని పెంచడానికి కనీసం 30 లక్షల మంది విద్యార్థులకు నాణ్యతగల భోజనం అందించేలా మధ్యాహ్న భోజన పథకాన్ని మెరుగుపర్చాలన్నారు.గత దశాబ్దంలో చూసినట్లుగా, విద్యను ఖరీదైనదిగా కాకుండా సరసమైనదిగా చేయడానికి ప్రైవేట్ పాఠశాలల ఫీజులను నియంత్రించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ అన్నారు.ఉద్యోగవర్గాల డిమాండ్లకు అనుగుణంగా వృత్తి నైపుణ్య ఆధారిత విద్యను ప్రోత్సహించాలన్నారు.ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రాజెక్ట్ పై తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఆయన ప్రశంసలు కురిపించారు.గత వైఫల్యాలను మనం తీవ్రంగా విమర్శిస్తున్నప్పటికీ, ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రాజెక్ట్ ను అమలు చేయాలనే



తెలంగాణ ప్రభుత్వ నిర్ణయాన్ని మనం అభినందించాలన్నారు. ఈ చొరవ ప్రభుత్వ విద్యను అంతర్జాతీయ ప్రమాణాలకు తీసుకురావడానికి దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.2000 ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక మౌలిక సదుపాయాలు,డిజిటల్ అభ్యాస సౌకర్యాలను అందించడం జరుగుతుందన్నారు.తెలంగాణ విద్యా వ్యవస్థను ప్రపంచ ఉత్తమ పద్ధతులతో సమలేఖనం చేయడం, -ఆధారిత విద్యను పెంచడం. పేద నేపథ్యాల నుండి వచ్చిన విద్యార్థులు కూడా ప్రపంచ స్థాయి విద్యను పొందేలా చూసుకోవడం, దాదాపు 10 లక్షల మంది విద్యార్థులకు నేరుగా ప్రయోజనం చేకూర్చడం సాధ్యపడుతుందన్నారు.అయితే, ఈ ప్రాజెక్ట్ కాగితంపైనే ఉ ండకూడదని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల విద్యార్థులతో సమానంగా పోటీ పడగలిగేలా దీన్ని వీలైనంత త్వరగా అమలు చేయాలని డాక్టరు కవ్వంపల్లి ప్రభుత్వాన్ని కోరారు.

# రాజీవ్ యువ వికాసం, స్కీం ప్రారంభించిన జగదీశ్వర్ గౌడ్

శేర్లింగంపల్లి నియోజకవర్గం, తెలంగాణ పత్రిక మార్చి 25,యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించాలనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 'రాజీవ్ యువ వికాసం' ప్రారంభం.యువతకు స్వయం ఉపాధిని పెంచడానికి తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు శ్రీ.రేవంత్ రెడ్డి ప్రారంభించిన'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని యువత అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ .శేరిలింగంపల్లి నియోజకవర్గ యువత అధిక సంఖ్యలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఏప్రిల్ 5వ తేదీ లోపు ఆన్లైన్ లో అప్లై చేసుకోవాలని పిలుపునిచ్చారు..శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ అధ్యక్షతన ఈరోజు నల్లగండ్ల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళ నాయకులతో 'రాజీవ్ యువ వికాసం' అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ సందర్భంగా ఇంచార్జ్ మరియు నాయకులు మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించాలనే సంకల్పంతో,యువత సాధికారత మరియు ఆర్థికాభివృద్ధికి తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, ముఖ్యమంత్రి, మంత్రులు ఈ పథకం కోసం రు.6,000/- (ఆరు వేల కోట్ల) కేటాయించడం జరిగిందని అన్నారు..ఈ పథకం కింద,లక్ష రూపాయల వరకు రుణాలకు 80 శాతం సబ్సిడీ,రెండు లక్షల వరకు ఉన్నవారికి 70 శాతం సబ్సిడీ,మూడు లక్షల వరకు ఉన్న రుణాలకు 60 శాతం సబ్సిడీ లభిస్తుందని తెలిపారు..ఈ పథకం షెడ్యూల్డ్ కులాలు (ఎస్.సి), షెడ్యూల్డ్ తెగలు (ఎస్.టి), వెనుకబడిన తరగతులు (బీసీ),(ఈ.డబ్లు.ఎస్) మరియు మైనారిటీ వర్గాల యువతకు స్వయం ఉపాధి రుణాలను అందిస్తుందని.ప్రభుత్వ నోటిఫికేషన్ ప్రకారం,అర్హత కలిగిన లబ్ధిదారులకు స్వయం ఉపాధి యూనిట్లను స్థాపించడానికి 3 లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం లభిస్తుందని.దరఖాస్తుల పరిశీలన వచ్చే నెలలో ప్రారంభమవుతుందని మరియు ఎంపిక చేయబడిన లబ్ధిదారులకు జూన్ 2న,తెలంగాణ నిర్మాణ దినోత్సవం రోజున రాయితీ రుణ మంజూరు పత్రాలు అందుతాయని... ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,నియోజకవర్గ కార్డినేటర్ రఘునందన్ రెడ్డి,సీనియర్ నాయకులు బలింగ్ యాదగిరి గౌడ్,కృష్ణ ముదిరాజ్,డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్,శ్రీమతి.రేణుక,మాజీ కౌన్సిలర్ సునీత రెడ్డి,బాప్పక నాగమణి,బ్లాక్ ప్రెసిడెంట్ శ్రీదేవి,భాగ్యలక్ష్మి,మహిళ నాయకులు పార్వతి,పర్వీన్,జయ,ప్రియదర్శిని,అనిత,దుర్గ,శ్రీజ రెడ్డి,విజయ లక్ష్మి,నియోజకవర్గ నాయకులు శేఖర్ ముదిరాజ్,కావూరి ప్రసాద్,వీరేందర్ గౌడ్,కనకమామిడి నరేందర్ గౌడ్,వాసు,కట్ల శేఖర్ రెడ్డి,మిరియాల ప్రీతం,ఉ రిటీ వెంకట్ రావు,మన్నెపల్లి సాంబశివరావు,పట్వారీ శశిధర్,సంగారెడ్డి,యాదయ్య గౌడ్,,నర్సింహ గౌడ్,లక్ష్మీ



నారాయణ,ఖాజా,శివ,విష్ణు,సౌందర్య రాజన్,వాసు,కృష్ణ యాదవ్,కృష్ణ గౌడ్,విల్సన్,యలమంచి ఉదయ్ కిరణ్,రవి,వెంకన్న,శంకర్,వెంకటేష్ ముదిరాజ్,రవీందర్ రెడ్డి,నర్సింహ రెడ్డి,చెన్నయ్య సాగర్,వెంకట్ సాగర్,అంజన్న సాగర్,అమరేందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నితిన్,శివానంద్ రెడ్డి,ఆదిత్య,రాంబాబు,చందనగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధు,సుధాకర్,యాదయ్య,సత్తి రెడ్డి,రెహ్మాన్,వెంకట్ రెడ్డి,సంజీవ రెడ్డి,శివ కుమార్,హనుమంతు,నర్సింహ,అంజి,రాంబాబు,వెంకట్ రెడ్డి,పొచ్చన్న,గణేష్,ప్రభు,బాబ్జి,హరి,మౌలానా,సర్దార్,నరేష్, అంజి,రవి,మల్లేష్,మహేష్,విష్ణు,కృష్ణ,ప్రభాకర్,కృష్ణ,సాజిద్, సయ్యద్ బాబా,భరత్,భీమ్ రావు,మోహన్ రెడ్డి,వెంకట్,ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులు చంద్రమౌళి,వివేకానంద నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రశేఖర్,కార్తీక్ గౌడ్,మోహన్ తదితరులు పాల్గొన్నారు..

# పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల మెరుపు దాడి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-25 నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐపీఎస్. ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ అడిషనల్ డిసిపి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అంజయ్య మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గోవింద్ స్పెషల్ పార్టీ సిబ్బంది కలిసి బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాలూర మండలంలో పొలాలలో పేకాట ఆడుతున్న స్థావరం పై రైడ్ చేయడం జరిగింది.ఈ దాడిలో స్వాధీనం చేసుకున్నవి ఈ దిగువ విధముగా గలవు8 మంది పేకాటరాయిలు09 సెల్ ఫోన్స్ లు101250/-రూపాయలు నగదు స్వాధీనం చేసుకునితదుపరి చర్య నిమిత్తం బోధన్ రూరల్ కి అప్పగించనైనది.

# మానవత్వం చాటుకున్న హనుమాన్ స్వాములు



పోతంగల్ తెలంగాణ పత్రిక మార్చ్ 25.మండలంలోని హంగర్గ హనుమాన్ స్వాములు మానవత్వం చాటుకున్నారు. మండలంలోని కల్లూరు గ్రామంలో బిర్కుర్ గంగారం (హనుమాన్ స్వామీ)ఇల్లు సోమవారం ప్రమాదవశాత్తు దగ్ధమై నగదు, బంగారం, వెండి నిత్యవసర సరుకులు పూర్తిగా కాలిపోయి కట్టుబట్టలతో మిగిలారు. విషయం తెలుసుకున్న హంగర్గ హనుమాన్ మాల ద్వారా స్వాములు తమ వంతుగా వారీ కుటుంబ సభ్యులకు నిత్యవసర సరుకులను అందజేశారు. తోటి హనుమాన్ స్వామి గంగారం కు మండల స్వాములు అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గురూ స్వామీ రాజు,తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్స్ లో వ్యక్తికి రెండు రోజుల జైలు...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-25 మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డ వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు మూడవ టౌన్ పోలీసులు తెలిపారు. మూడవ టౌన్ పరిధిలో వాహనాల తనిఖీల సమయంలో ఓ వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు.దీంతో అతనిని మంగళవారం జిల్లా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా మెజిస్ట్రేట్ రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



ఎల్లారెడ్డి,మార్చ్ 25(తెలంగాణ పత్రిక):ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ జన్మదిన వేడుకలు సదాశివనగర్ మండలంలోని పద్మాజీవాడి చౌరస్తా వద్ద కార్యకర్తలు నాయకులు అభిమానుల నడుమ ఘనంగా నిర్వహించారు.ఉదయం నుంచి మాజీ ఎమ్మెల్యే అభిమానులు,కార్యకర్తలు పెద్ద సంఖ్య హాజరై తమ అభిమానాన్ని చాటుకున్నారు.మధ్యాహ్న సమయంలో కేక్ కట్ చేసి తమ అభిమాన నాయకుడికి శుభాకాంక్షలు తెలిపారు.తమ నాయకుడు శత సంవత్సరాలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని భగవంతుని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# వాస్తవాలను ప్రజలకు చెప్పేందుకే జై బాపు జై భీం జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-25సిరిసిల్ల గ్రంథాలయ చైర్మన్ సత్యనారాయణనిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, నూడ చైర్మన్ కేశ వేణు అధ్యక్షతన అర్బన్ నియోజకవర్గ జై బాపు జై భీం జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమ సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా అర్బన్ నియోజకవర్గ కార్యక్రమ ఇన్చార్జి,సిరిసిల్ల గ్రంథాలయ చైర్మన్ సత్యనారాయణ,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు,రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,కార్యక్రమ రాష్ట్ర ప్రతినిధి ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమం అని ,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని, అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా, అదే విధంగా దేశంలో బిజెపి ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ, అప్రజస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని, ప్రతి ఒక్క కాంగ్రెస్





పార్టీ కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని సత్యనారాయణ అన్నారు. జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎవరు ఎంత పని చేస్తున్నారు అనేది పరిశీలించడానికి నన్ను ఇన్చార్జిగా నిజామాబాద్ అర్బన్ బోధన్ నియోజకవర్గం నియమించడం జరిగిందని, కావున కార్యక్రమం పూర్తి అయ్యేవరకు ప్రతిదీ పరిశీలించి అధిష్టానానికి నివేదిక ఇవ్వడం జరుగుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరు పని చేయాలని కార్యక్రమాల ద్వారా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఉన్న దూరాన్ని తగ్గిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి మనం చేసిన పనులను ప్రజలకు వివరించడానికి ఉపయోగపడుతుందని, తద్వారా రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో నిజామాబాద్ అర్బన్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం జరుగుతుందని సత్యనారాయణ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతారెడ్డీ రాజారెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్,రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావేద్ అక్రమ్,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు గోపి,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి,అబ్దుల్ ఏజజ్,బొబ్బిలి రామకృష్ణ,తంబకు చంద్రకళ,పోల ఉష,విజయలక్ష్మి, అంతఃరెడ్డి విజయ్ పాల్ రెడ్డి,వినయ్,యెండల కిషన్,జియా,నరేందర్ గౌడ్,లవంగ ప్రమోద్,సంగెం సాయిలు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# స్కావెంజర్లకు వేతనాలు వెంటనే చెల్లించాలి....

## - టీపీటీఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల లింగం

కామారెడ్డి , మార్చి 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలో పని చేస్తున్న స్కావెంజర్లకు వెంటనే గౌరవ వేతనం చెల్లించాలనీ టిపిటిఎఫ్ కామారెడ్డిజిల్లా అధ్యక్షుడు చింతల లింగం అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో కేవలం సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ మూడు నెలలకు మాత్రమే ఒక సారి వేతనాలు చెల్లించడం జరిగిందన్నారు. డిసెంబర్ మాసం నుండి చెల్లించాల్సి ఉందన్నారు. ఒక వైపు మార్చి నెలతో ఆర్థిక సంవత్సరం ముగియనుంది. ఇంతవరకు నిధులు పాఠశాలలకు విడుదల కాలేదనీ, పాఠశాలలలో స్కావెంజర్ల సేవలు లేనిదే పాఠశాల నిర్వహణ కష్టంగా ఉంటుందనీ, ప్రతి పాఠశాలలో అటెండర్ పోస్టులు లేవు. అటెండర్ లేని చోట అన్ని పనులు చేసుకోవాలంటే ప్రధానోపాధ్యాయులకు తలకు మించిన భారంగా మారిందన్నారు. ఒక పాఠశాలలో ఆవరణ, తరగతి గదులు శుభ్రం చేయడం, తాగు నీరు ఏర్పాటు చేయడం, మరుగుదొడ్ల నిర్వహణ, చెట్ల పెంపకం లాంటి పనులు తప్పనిసరి చేయడం వీటితోపాటు ఇతరత్రా పనులు కూడా చేయవలసి ఉంటుందన్నారు. ప్రతి పాఠశాల పచ్చదనం పరిశుభ్రతతో ఉండాలనేది సామాజిక సూత్రం అని పేర్కొన్నారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల వ్యక్తిగత ఆరోగ్యం, చుట్టూ ఉన్న పరిసరాల మీద ఆధారపడి ఉంటుందన్నారు. విద్యార్థులకు ఆరోగ్యం, పరిశుభ్రత, పరిసరాల సంరక్షణ మొదలగు అంశాలు చిన్ననాటి నుండే అవగాహన కల్పించాలి. ఇవన్నీ విద్యార్థులు నేర్వాలంటే పాఠశాలలలో ప్రత్యేకంగా అలవాటు పడాలి. ఇవన్నీ సాధ్యం కావాలంటే ప్రతి పాఠశాలలో స్కావెంజర్ల సేవలు తప్పనిసరి అన్నారు. గతంలో ప్రతి పాఠశాలలో పాఠశాల నిర్వహణ కోసం స్కావెంజర్లను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. విద్యార్థుల సంఖ్యను బట్టి స్కావెంజర్లను నియమించుకొని, నెల నెలా గౌరవ వేతనాలు చెల్లించడం జరిగింది. స్కావెంజర్లతో పాఠశాలలకు చాలా మేలు కూడా జరిగిందన్నారు.



ప్రస్తుత ప్రభుత్వం ప్రతి పాఠశాలలలో స్కావెంజర్ల అవసరం గుర్తించి, విద్యార్థుల సంఖ్యను బట్టి గౌరవ వేతనం నిర్ణయించి, స్కావెంజర్ల నియామకం చేశారు. మొదటగా వీరికి మూడు నెలల అనగా సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలలకుగాను మూడు నెలల మాత్రమే గౌరవ వేతనం విడుదల చేయడమైనదన్నారు. ప్రస్తుతం డిసెంబర్ మాసం నుండి నిధులు విడుదల చేయకపోవడం మూలంగా గౌరవ వేతనం మీద మాత్రమే ఆధారపడి ఉన్న స్కావెంజర్లకు ఇబ్బందిగా ఉంది. ఎప్పుడు వేతనాలు అందుతాయో అని ఎదిరి చూస్తున్నారు. ఆర్థిక సంవత్సరం మార్చి నెలతో ముగియనుంది. మార్చి 31 లోపు వేతనాలు చెల్లించాలి. కావునా విద్యా శాఖ తొందరగా నిధులు విడుదల చేస్తే, ప్రధానోపాధ్యాయులు వెంటనే స్కావెంజర్లకు చెల్లించడానికి సమయం ఉంటుందన్నారు. కావునా ప్రభుత్వం వెంటనే స్కావెంజర్ల కు గౌరవ వేతనం విడుదల చేయాలని కోరుతున్నాం అన్నారు.

# 30 శాతమే రుణమాఫీ చేసి రైతులను దగా చేసిన కాంగ్రెస్

## -బిఆర్ఎస్ నాయకులు రాజేశ్వరరావు

కామారెడ్డి, మార్చి 25 ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలో సహకార సంఘాలలో రైతుల రుణమాఫీ చేసింది 30 శాతం మాత్రమేనని ఉమ్మడి సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు పడిగల రాజేశ్వరరావు ఆరోపించారు మంగళవారం సదాశివనగర్ మండలం పద్మాజివాడి చౌరస్తాలో ఆయా గ్రామాల రైతులు ఆయనను కలిసి తమకు రుణమాఫీ కాలేదని కనీసం రైతు భరోసా కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదాశివ నగర్ సింగిల్ విండోలో 1000 మందికి రుణమాఫీ కావలసి ఉండగా 257 మందికి మాత్రమే రుణమాఫీ అయిందని ఆయన రైతులకు వివరించారు అలాగే పద్మాజివాడి సింగిల్ విండోలో 911 మందికి రుణమాఫీ కావలసి ఉండగా కేవలం 277 మందికి మాత్రమే రుణమాఫీ అయిందన్నారు అలాగే ఉత్తనూర్ సొసైటీలో 1420 మందికి రుణమాఫీ కావలసి ఉండగా కేవలం 55 5 మందికి మాత్రమే రుణమాఫీ అయిందని ఆయన వివరించారు ఎంతో మంది నిరుపేద రైతులు ఇంకా రుణమాఫీ చేస్తారని ఆశగా ప్రభుత్వం వైపు ఎదురుచూస్తుండగా వ్యవసాయ శాఖ మంత్రి నిండు శాసనసభలు ఇక రుణమాఫీ చేయమని పేర్కొనడం ఇంతవరకు సమంజసమన్నారు 2 లక్షల లోపు గా ఉన్న రైతులు కూడా ఎంతోమంది ఉన్నారని రెండు లక్షల పైన ఉన్న వారికి ఆ డబ్బు కడితే రుణమాఫీ వర్తిస్తుందని మాటలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు చేతులు దులుపుకోవడం సరైన పద్ధతి కాదన్నారు ఎంతో మంది రైతులు అప్పులు తెచ్చి రెండు లక్షల పైనున్న అప్పులు చెల్లించారని వారికి రుణమాఫీ చేయమని చెప్పడం రైతులను నమ్మించి గొంతు కోయడం కాదని ఆయన ప్రశ్నించారు అంతేకాకుండా రెండు లక్షల లోపు గా ఉన్న వారికి కూడా రుణమాఫీ రాలేదని ఇప్పటికైనా ప్రభుత్వం జాబితా తెప్పించుకొని వారికి న్యాయం చేయాలన్నారు ప్రభుత్వానికి చేతకాకపోతే తామే ఆ జాబితాను ప్రభుత్వానికి పంపించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు అలాగే వానకాలం రైతు భరోసా ఎగా కొట్టిన ప్రభుత్వం కనీసం రబ్బీలోనైనా కొందరికి రైతు భరోసా వేయాలని ఆయన డిమాండ్ చేశారు అలాగే నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర చేసిన కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చి రెండు బడ్జెట్లు ప్రవేశపెట్టిన ప్రాణహిత చేవెళ్లకు నిధులు ఇవ్వకపోవడం ఎంతవరకు



సమంజసం అని ప్రశ్నించారు ఇప్పటికైనా ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్ల పనులు చేపట్టడానికి నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు లేనియెడల గ్రామ గ్రామాన కమిటీలు ఏర్పాటు చేసి పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు ఈ సమావేశంలో రైతులు పద్మ జి వాడి లింగం వజ్జేపల్లి మల్లయ్య మల్లుపేట హనుమాన్లు పొన్న గోవర్ధన్ మాజీ సర్పంచ్ రమేష్ పద్మజివాడి గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-25పవిత్ర రంజాన్ మాసం చివరి దశకు చేరుకున్న సందర్భంగా నేడు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్క్లబ్ నందు ముస్లిం సోదరులకు పెద్దలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగిందని జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, శేఖర్లు పేర్కొన్నారు. మొదటగా ముస్లిం నాయకులు రిపోర్టర్లు నమాజ్ చేసిన అనంతరం, అలై బలై కార్యక్రమం నిర్వహించి రంజాన్ మాస శుభాకాంక్షలు తెలుపుతూ ప్రెస్ క్లబ్ ప్రాంగణంలోనే ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమం మతాల మధ్య ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సీనియర్ నాయకులు 58వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ ఎం. ఏ. కుద్దూస్ బాయ్ హాజరై చైర్మన్ తహర్ బిన్ అందానికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలుపుతూ "గలే మిలే" బాద్ మే ఫ్రూట్స్ కిలాయే.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణ కుద్దూస్ బాయికో శాలువాతో సన్మానించి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమం పట్ల ముస్లిం సోదరులందరూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఫోటోగ్రాఫర్లు కెమెరామెన్ లు వీడియో గ్రాఫర్లు అందరూ పాల్గొన్నారు.



# అన్ని రంగాల అభివృద్ధికి మొండి చేయి-అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-25 మంగళ వారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ పద్దులపైన చర్చలో నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు...తెలంగాణలో దేవాలయ భూముల ఆక్రమణ అనేది తీవ్రమైన సమస్యగా మారిందని తెలంగాణ రాకముందు 87235 ఎకరాల దేవాదాయ భూములు ఉండేవి అన్నారు.తెలంగాణ వచ్చిన తరువాత 20124 ఎకరాల దేవాదాయ భూములు కబ్జాకు గురి అయితే కేవలం 1146 ఎకరాలకు మాత్రమే కేసులు నమోదు అయ్యాయని అన్నారు.కబ్జాకు గురి అయినా మిగితా భూముల లెక్క ప్రభుత్వం దెగ్గర ఉందా ? ఉంటె దాని పైన ఈ ప్రభుత్వం ఏం చర్యలు తీసుకున్నారో సమాధానం చెప్పాలన్నారు.వేలాది కోట్ల ఆదాయం దేవాలయాల నుండి వస్తుంటే వాటి నిర్వహణ అధ్వాన స్థితి లో ఉన్నాయని కేవలం 190 బడ్జెట్ తో వాటి అభివృద్ధి ఏ విదంగా సాధ్యమో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు.దేవాలయాలు అన్ని కూడా పర్యవేక్షణలో ఉంచి వాటి కోసం ప్రత్యేక నిఘా బృందాన్ని ఏర్పాటు చేయాలి ఎందుకంటే గడిచిన సంవత్సర కాలం లో తెలంగాణ లో 100 పైగా హిందూ దేవాలయాలపైనా దాడులు జరిగితే ప్రభుత్వం అస్సలు ఎందుకు స్పందించలేదో స్పష్టం చేయాలన్నారు.ఇటీవల సికింద్రాబాద్లోని ముత్యాలమ్మ దేవాలయంలో దుర్గామాత విగ్రహం ధ్వంసం చేయబడింది, ఇది భక్తులలో ఆగ్రహాన్ని రేకెత్తించిందని. అలాగే, శంషాబాద్లోని ఎయిర్పోర్ట్ కాలనీలో ఉన్న హనుమాన్ దేవాలయంలో నవగ్రహ విగ్రహాలు ధ్వంసం చేయడం జరిగింది, ఇది స్థానికుల్లో ఉద్రిక్తతను సృష్టించింది. ఈ సంఘటనలు భక్తుల భద్రతపై ప్రశ్నార్థకంగా నిలుస్తున్నాయని వాపోయారు.ఇటీవల దాడులలో విగ్రహాలు ద్వాంస మైన ప్రతిగుడికి పునః ప్రతిష్టాపనకు అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరించేలా నిధులు కేటాయించాలని అన్నారు.

### తెలంగాణ ప్రభుత్వం "హిందూ పుణ్యక్షేత్రాల యాత్ర పథకం" తీసుకురావాలి అధ్యక్షా !!..

హజ్ యాత్ర తరహాలో ప్రతి నియోగకవర్గం నుండి కనీసం 500 మంది భక్తులకు చార్ధామ్ యాత్ర (కేదార్నాథ్, బద్రీనాథ్, గంగోత్రి, యమునోత్రి) కు ప్రభుత్వ ఆర్థిక సహాయం అందించాలన్నారు.ఇటీవల దాడులలో విగ్రహాలు ద్వాంసం అయినా ప్రతిగుడికి పునః ప్రతిష్టాపనకు అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరించేలా నిధులు కేటాయించాలని డిమాండ్ చేసారు.ఎండోమెంట్ బడ్జెట్ను ₹1,000 కోట్లకు పెంచాలని కేరళ 'ట్రవణ్ కోర్ దేవస్వామ్ బోర్డు' మాదిరిగా తెలంగాణాలో కూడా ఒక "తెలంగాణ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ" ఏర్పాటు చేసి, ఆలయాల నుండి వచ్చే ఆదాయాన్ని పారదర్శకంగా స్థానిక అభివృద్ధికి వినియోగించాలని డిమాండ్ చేసారు.టూరిజం, ఆర్ట్ అండ్ సెరికల్చర్ డిపార్ట్మెంట్ "కు ₹1,411 కోట్లు కేటాయించారని. ఏంతో ఘన చరిత్ర కలిగిన సాంస్కృతిక , కళల ,సంప్రదాయాల ,మరియు పురాతన నిర్మాణాల అభివృద్ధికోసం మరియు పరిరక్షణ కోసం "పర్యాటక ప్రాజెక్ట్స్"కు ₹721 కోట్లు రూపాయలను ఈ బడ్జెట్ లో కేటాయించారు.ఇది మొత్తం బడ్జెట్లో 0.46% మాత్రమే! అన్నారు.ఈ బడ్జెట్ చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పర్యాటకాన్ని రంగాన్ని "పరిహాస" రంగంగా మార్చినట్లుందని అనిపిస్తుందన్నారు.దేశంలో బిజెపి పాలిత అనేక రాష్ట్రాలలో పర్యాటక రంగం పై ప్రత్యేక దృష్టి సారించి కోట్ల రూపాయలను ప్రభుత్వ ఖజానాకు జమచేస్తున్నారని అన్నారుప్రత్యక్షంగా వందలాది కుటుంబాలకు పరోక్షంగా వేలాది కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని ఉదాహరణకు గుజరాత్ రాష్ట్రం లో "స్టాచ్యూ ఆఫ్ యూనిటీ", "రణ్ ఆఫ్ కచ్" వంటి ప్రాజెక్టులతో ఆదాయం పెంచుకుంటున్నారని అన్నారుపర్యాటక రంగం కోసం బడ్జెట్ లో కేటాయించిన నిధులను చూస్తే అసలు ఈ ప్రభుత్వానికి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసే ఆలోచన ఎంత మేరకు ఉందో ఇట్టే అర్థం అవుతుందని ఏద్దేవా చేసారు.కాంగ్రెస్ ప్రభుత్వం మరియు మంత్రులు హెలికాప్టర్ లో టూర్లు వేసిన శ్రద్ధ రాష్ట్ర టూరిజం అభివృద్ధిలో పెట్టాలన్నారు.భారత పర్యాటక మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ఇండియా టూరిజం డేటా కంపెండియం 2024 ప్రకారం దేశీయ పర్యాటక సందర్శకుల సంఖ్య రాష్ట్రము లో గణణీయంకా పడిపోయిందన్నారు.దాదాపు 9 కోట్ల దేశీయ పర్యాటకులు, లక్షన్నర విదేశీ పర్యాటకులు వస్తున్నప్పడికి వారికీ సరైనటువంటి వసతులు లేకపోవడం వల్ల వాళ్ళు త్వరగా తిరిగి వెళ్లిపోతున్నారు2 /3 రోజులు ఉండే వసతులు కల్పించినట్టు అయితే పర్యాటక రంగం ఇంకా అభివృద్ధి చెందుతుంది అన్నారు. ఉదాహరణకు కుంటాల వాటర్ ఫాల్స్ తీసుకంటే అక్కడే పర్యాటకులు ఉండేందుకు ఎలాంటి వసతులు లేవు అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయం లో టూరిజం పాలసీ లేకపోవడం బాధాకరం అని కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన నూతన టూరిజం పాలసీ ని స్వాగతిస్తున్నాం కానీ దాన్ని చిత్తశుద్ధి తో అమలు చేయాలనీ డిమాండ్ చేసారుటూరిజం 2025 -30 పాలసీ లో రాష్ట్రము లోని ముఖ్యంగా 27 పర్యాటక ప్రాంతాలను గుర్తించారు మరియు వాటిని అభివృద్ధి చేస్తాము అంటున్నారు 775 కోట్ల బడ్జెట్ తో 27 ప్రాతాల అభివృద్ధి సాధ్యమా అని ప్రశ్నించారు.పాలసీ లో పేర్కొన్న విధంగా వచ్చే 5 ఏళ్లలో 15000 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షింస్తాం అని అంటే ప్రతి ఏటా 3000 కోట్లు ఒక వెల నిర్దిష్ట సమయం లో పెట్టుబడులు ఆకర్షించలేకపోతే ప్రభుత్వం దగ్గర ఉన్న ఆల్టర్నేటివ్ ఎం ఉంది ? ప్రభుత్వమే ఆ నిధులు సమకూరుస్తుందా ? సమాధానం చెప్పాలన్నారు.కేవలం ప్రాంతాల పేర్లు అండ్ స్థలాలు చెప్పారు కానీ పాలసీ లో వాటిని ఏ రకంగా అభివృద్ధి చేస్తారో సరైన డి పి ఆర్ లేదన్నారు.ప్రభుత్వం పాలసీ లో పేర్కొన్న 27 ప్రాంతాలతో పాటు మా ఇందూరు అర్బన్ లో ఉన్నటువంటి ఖిల్లా రామాలయాన్ని కూడా అందులో చేర్చి అభివృద్ధి చేయాలన్నారు.గుజరాత్ లాగా ఇక్కడ కూడా "తెలంగాణ టూరిజం అభివృద్ధి బోర్డ్" ఏర్పాటు చేయండం ద్వారా పర్యటక రంగంలో మెరుగైన ఫలితాలు రాబటవచ్చు తెలియజేసారు.

### ఆర్ట్స్ అండ్ కల్చర్...

తెలంగాణలో సాంస్కృతిక కళలు నిరాదరణకు గురి అవుతున్నాయని అన్నారు.నిజానికి తెలంగాణలో ఒకప్పుడు 160కి పైగా జానపద, కళారూపాలు ఉండేవి, అందులో చాలావరకు అంతరించి పోతున్నాయని వాటిని కాపాడే బాధ్యత తెలంగాణ ప్రజా ప్రతినిధులుగా అందరిపైన బాధ్యత ఉందన్నారు.దీనికి సంమంధించి ఒక నూతన సాంస్కృతిక పాలసీ ని ప్రభుత్వం తీసుకురావాలని అన్నారు. కళా ప్రదర్శనలకు ప్రతి జిల్లాలో ఒక వేదికను ఏర్పాటు చేయాలని, హైదరాబాద్లోని రవీంద్ర భారతి లాగే ప్రతి జిల్లాలో మినీ రవీంద్రభారతిలను ఏర్పాటు చేయాలని కోరారు.ముఖ్యంగా ఇటీవల జరిగిన ఒక సంఘటన అధ్యక్షా నన్ను తీవ్ర నిరాశకు గురిచేసిందన్నారు. స్టేషనఘన్పూర్ మండలంలోని శివునిపల్లిలో జరిగిన సీఎం రేవంత్ రెడ్డి సభలో తెలంగాణ ఉద్యమ కళాకారులు నిరసన తెలుపగా దీంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసులు వారి వద్ద ఉన్న ఫ్లెక్సీని లాగేశారనిసీఎం ప్రసంగం అనంతరం ఉద్యమ కళాకారులు తమ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు యత్నించగా పోలీసులు వారిని నెట్టేశారని వారిని సభావేదిక నుంచి మహిళాపోలీసులు బలవంతంగా బయటకు తీసుకువచ్చారన్నారు.తెలంగాణ రాష్ట్రము కోసం పాటలు, ధూంధాంలతో ఉద్యమించినా అందరు కళాకారులకు ఉద్యోగ ఉపాధి పెన్షన్ కల్పించాలని డిమాండ్ చేసారు.అలాగే గతం లో మంత్రి జూపల్లి అర్హులైన కళాకారులందరికీ దివ్యాంగులతో సమానంగా రూ.6 వేల చొప్పున పెన్షన్ ఇచ్చే అంశాన్ని సీఎంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు మరి అది ఎప్పుడికల్లా వర్తింప చేస్తారో చెప్పాలి దానికి సమందించి బడ్జెట్ లో కేటాయించిన నిధులు ఎన్నో కూడా చెప్పాలన్నారు.

### దేశం మనదే... తేజం మనదే..

ఎగురుతున్న జండా మనదే ..... పాట పాడి , జై సినిమా పేరునే ఇంటి పేరుగా మార్చుకున్న నేరేడుకొమ్మ శ్రీనివాస్ ... తెలుగువారి ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో చాటిన బతుకమ్మ పాటను హాలీవుడ్ చిత్రము "ది ఇండియన్ పోస్ట్ మాన్" లో పాడిన అమర గాయకుడు జై శ్రీనివాస్ కరోనా తో మరణిస్తే, అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదు ఈ రోజు వారీ కుటుంబం రోడ్డున పడిందని అలాంటి కళాకారులెందరో తెలంగాణా లో ఉన్నారని వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేసారు

### స్పోర్ట్స్ అండ్ యువత సేవలు...

గత బడ్జెట్ తో పోలిస్తే ఈ బడ్జెట్ లో స్పోర్ట్స్ అండ్ యూత్ సర్వీసెస్ కి 100 కోట్ల బడ్జెట్ పెంచిన కానీ ఆ నిధులు సరిపోవు అన్నారుకేంద్ర ప్రభుత్వం ఖేలో ఇండియా ను ప్రతిష్ఠాత్మనంగా తీసుకొని దేశం లోని యువతను క్రీడారంగం వైపు ప్రోత్సహిస్తూ ఫిట్ ఇండియా ను సాధించాలనే లక్ష్యం తో ముందుకు పోతున్న క్రమంలో మన తెలంగాణ రాష్ట్రము వెనకబడి ఉందన్నారు.హైదరాబాద్ లోని హకీంపేట్ లో స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణాన్ని స్వాగటిస్తున్నాం అన్నారు. అదే విధంగా ప్రతి జిల్లా కేంద్రం లో ఒక మినీ స్టేడియం కూడా నిర్మిస్తే బాగుంటుందన్నారుహైదరాబాద్ కు చెందిన బ్యాడ్మింటన్ స్టార్ పుల్లెల గోపీచంద్ మరియు పి.వి. సింధు, షూటింగ్లో ఈషా సింగ్, క్రికెట్లో మహ్మద్ సిరాజ్ వంటి వారు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారన్నారుప్రతిభ ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధిపై సరైన దృష్టి పెట్టడం లేదని 2025-26 బడ్జెట్లో క్రీడల అభివృద్ధికి ₹500 కోట్లు కేటాయించబడినట్లు ప్రకటించబడింది అన్నారుజాతీయ అంతర్జాతీయ అవార్డులతో పాటు అర్జున అవార్డులు మరియు బంగారు పథకాలు అందుకున్న ఎండల సౌందర్య, హుసముద్దీమ్ మహ్మద్, నీకత్ జారీన్ కె ఆనంద్ వంటి అనేక క్రీడాకారులు మా నిజామాబాద్ జిల్లా కు చెందిన వారు ఉన్నారని అన్నారునిజామాబాద్ నగరంలోని 6 ఎకరాల పైచిలుకు విస్తీర్ణం లో ఉన్నటువంటి పాత కలెక్టరేట్ స్థలము మరియు అనుకోని ఉన్న గ్రౌండ్ ను మినీ స్టేడియం నిర్మించాలన్నారు.అలాగే పాత ఇరిగేషన్ భవనం యొక్క 2 ఎకరాల స్థలంలో ఇన్డోర్ స్టేడియం నిర్మించాలన్నారు.అదే విదంగా 30 సంవత్సరాల క్రితం 15 ఎకరాలలో ఏర్పాటు చేసిన రాజారామ్ స్టేడియం లో ఇప్పడివరకు ఎటువంటి సౌకర్యాలు లేక నిరాదరణకు గురి అయిందని రాజారామ్ స్టేడియం ను వెంటనే పూర్తి స్థాయి క్రికెట్ స్టేడియం గా అభివృద్ధి చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారుదేశానికి, రాష్ట్రానికి గొప్ప పేరు తెచ్చేందుకు నిజామాబాద్ బిడ్డలు సిద్ధంగా ఉన్నారని కేవలం ప్రభుత్వ ప్రోత్సాహం సరైన వసతులు లేక ఫుల్ టైం కొచ్చేస్ లేక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని పేర్కొన్నారుగతంలో మంత్రి కి పలు మార్లు విన్నవించినట్లుగా ఈ బడ్జెట్ లో అయినా నిధులు కేటాయించాలని డిమాండ్ చేసారు.



### చదువు...

గత ప్రభుత్వ హయంలో - విద్యను సర్వ నాశనం చేసింద్రు అన్నారు దాదాపు 20 వేల బడులు మూతపడ్డాయన్నారు.. మమ్మల్ని గెలిపిస్తే - బడ్జెట్లో 15 శాతం నిధులను కేటాయిస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఈ రోజు అధికారం వచ్చాక బడ్జెట్లో విద్యకు 7.9 శాతం నిధులనే కేటాయించింది. స్వయంగా ముఖ్య మంత్రి చూస్తున్న విద్యా శాఖా కు కాంగ్రెస్ హామీ ప్రకారం 15 శాతం నిధులు లేవు అన్నారుఎన్నికల్లో హామీ ప్రకారం విద్య శాఖకు 15 శాతం అంటే సుమారు 45 వేల కోట్లకుపైగా నిధులను కేటాయించాలని డిమాండ్ చేసారు ప్రస్తుత బడ్జెట్ లో కేవలం 7.9 శాతం నిధులు మాత్రమే కేటాయించారు అన్నారు.మన దగ్గర 1,023 రెసిడెన్షియల్ స్కూళ్లలో 662కి సొంత భవనాలు లేవని ఆర్థిక మంత్రి గారే చెప్పారని ఈ సమస్యను పరిష్కరించే కార్యాచరణ ఎక్కడ? అని ప్రశ్నించారు."యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ" అని గొప్పగా చెప్పారుకానీ దానికి కేటాయింపు ఎంతో స్పష్టంగా చెప్పలేదు. అంతేకాకుండా రాష్ట్రంలో వేల సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలలు మరియు కళాశాలల భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని అందులోనే విద్యార్థులకు తరగతుల నిర్వహణ జరుగుతుందని ఇది ఇలాగే కొనసాగితే విద్యార్థులు ప్రమాదాలకు గురి అయ్యే అవకాశాలు ఉన్నాయి.పక్క భవనాలు లేని పాఠశాలలకు నూతనంగా భవనాలు నిర్మించాలి.కనీస సౌకర్యాలు అయిన మరగుదొడ్లు,మంచినీటి సౌకర్యం ,వెంటనే సమకూర్చాలన్నారు.అలాగే విద్యార్థులకు రూ.5 లక్షల విద్యాభరోసా ఏమైందని ప్రశ్నించారు,ఓవైపు విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించకుండా మరోవైపు భరోసా కార్డు ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటాలు ఆడుతుందని మండిపడ్డారు.

### విద్యాలయాలు....

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 38 రెసిడెన్షియల్ స్కూళ్లలో 886 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ అనారోగ్యానికి గురి అయ్యారన్నారు రాష్ట్రంలో వరుసగా జరుగుతున్నటువంటి ఈ దుర్ఘటనలతో తల్లిదండ్రులు తమ పిల్లలను వసతిగృహాలకు పంపేందుకు భయపడుతున్నారని గురుకులాల్లో చదివే పిల్లల తల్లిదండ్రులుకు సమాధానం చెప్పాలన్నారు.తెలంగాణను మత్తు పదార్థాల అడ్డాగా మారిందని రోజుకు 70-80 వరకు నమోదవుతున్నాయని పేర్కొన్నారు.గత పదేళ్లలో మద్యం షాపుల సంఖ్య రెట్టింపు అయ్యాయని అన్నారు.గుడికి , బడికి 500 మీటర్ల పరిధిలో మద్యం షాపులు ఉండకూడదు అనేది నిబంధనను కఠినంగా అమలు చేయాలనీ డిమాండ్ చేసారు.దేవుళ్ళ పేర్లతో వైన్ షాపులకు బార్లకు పేర్లు పెట్టకుండా ఉండే విధంగా చట్టం తీసుకురావాలి అని సూచన చేసారు.

---

## ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి , మార్చి 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) జిల్లాలోఎల్.ఆర్.ఎస్. ప్రక్రియను వేగవంతం చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ఎల్.ఆర్.ఎస్. క్రింద చేపడుతున్న కార్యక్రమాలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లే అవుట్ల క్రమబద్ధీకరణకు ఈ నెల 31 తో ముగిస్తున్నందున దరఖాస్తుదారులు త్వరితగతిన ఫీజు చెల్లించి 25 శాతం రిబెట్ పొందవచ్చని తెలిపారు. దరఖాస్తు దారులు సకాలంలో లే అవుట్ల క్రమబద్ధీకరణ చేయించుకోవాలని తెలిపారు. దరఖాస్తు దారులు రుసుము చెల్లించిన 48 గంటల్లోగానే ప్రొసీడింగ్స్ జారీచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సి.హెచ్. రాజేందర్ రెడ్డి, డిప్యూటీ ఈఈ వెనుగోపాల్, టౌన్ ప్లానింగ్ అధికారి గిరిధర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అవసరాలకు అనుగుణంగా నిర్మించండి



**- అభయ జ్యోతి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు లత**

కామారెడ్డి , మార్చి 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లా కేంద్రంలోని 31 వ వార్డు, ఇస్లాంపూరలో భవాని రోడ్లో ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్న స్థలంలో పల్లె ప్రకృతి వనం, కమ్యూనిటీ హాల్ నిర్మించాలని అభయ జ్యోతి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు నంగునూరు లత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ 31 వ వార్డులో గతంలో మునిసిపల్ కార్మికులు ఉండేందుకు ఇక్కడ గృహలు నిర్మించారాని, అందులో ఎవరు లేకపోవడంతో ఆ తర్వాత ప్రజల విజ్ఞప్తి మేరకు



ప్రాథమిక పాఠశాల నిర్మించి విద్యా బోధన చేసే వారని ప్రస్తుతం అది కూడా నడవడం లేదని, ఆ భవనం శిథిలావస్థకు చేరుకుందన్నారు. ఆ భవనాన్ని తొలగించి ఆ స్థలంలో పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేయడంతో పాటు వార్డు ప్రజలు అనుగుణంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయాలని సోమవారం ప్రజావాణిలో కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. గతంలో ప్రజావాణిలో ఎన్నోసార్లు ఫిర్యాదు చేశానని ఇప్పటికైనా కలెక్టర్ దృష్టి సారించి ఆ స్థలాన్ని ఉపయోగం లోకి తీసుకురావాలని కోరుకుంటున్నాను అన్నారు.

## ఒకే దేశం ఒకే ఎన్నిక పై బిజెపి దృష్టి సారించింది





**- జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు తోట బాలరాజు**

కామారెడ్డి, మార్చి 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఒకే దేశం ఒకే ఎన్నికపై బీజేపీ దృష్టి కోణం అంశంపై కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోనీ పెద్దమ్మ కళ్యాణ మండపంలో బీజేపీ మండల అధ్యక్షుడు భూపాల్ రెడ్డి అధ్యక్షతన కార్యశాల ( వర్క్ షాప్) లో మంగళవారం నిర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ ఓ బి సిమోర్చా జిల్లా అధ్యక్షుడు తోట బాలరాజు మాట్లాడుతూ వార్డు సభ్యుని నుండి ప్రధాని మంత్రి ఎన్నిక వరకు అన్ని ఎన్నికలు దేశ వ్యాప్తంగా కొన్ని రోజుల వ్యవధిలో ఒకే సారి నిర్వహించడం ద్వారా ప్రభుత్వానికి, ప్రజలకి కోట్ల రూపాయల ఆర్థిక భారం తప్పుతుందని అన్నారు. మాజీ రాష్ట్ర పతి రామ్ నాథ్ కొవిద్ వారి ఆధ్వర్యంలో వేసిన కమిటీ కూడా జమిలీ ఎన్నికల ద్వారా దేశం ఆర్థికంగా, రాజకీయంగా, ఎంతో ఉపయోగకరం అని నివేదిక అందజేసిందని అన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక విషమలో కొన్ని రాజకీయ పార్టీలు, ప్రతిపక్ష నాయకులు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని ఈ విషయంలో ప్రతి బీజేపీ కార్యకర్త ప్రతిపక్షాల ఆరోపణలను తిప్పికొట్టాలని అన్నారు.

## ఏక్లాస్ పూర్‌లో హనుమాన్ స్వాముల మండల బిక్ష



కోటగిరి తెలంగాణ పత్రిక 25. కోటగిరి మండల కేంద్రంలోని ఏక్లాస్ పూర్ గ్రామంలో యువకుల ఆధ్వర్యంలో హనుమాన్ స్వాములు హనుమాన్ ఆలయంలో అభిషేకాలు ప్రత్యేక పూజలు చేశారు. భిక్ష నిర్వహించిన దాత ఇంటి నుండి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆర్తి చేసి మొక్కలను తీర్చుకున్నారు.స్వాములు హనుమాన్ చాలీస పరియాణం చదివి గ్రామస్తులకు తెలియజేశారు. గ్రామాలలోని వీధుల గుండా



హనుమాన్ స్వాములు ర్యాలీగా వెళ్తూ డిజె పాటలతో నృత్యాలు చేస్తూ ఆటపాటలతో గ్రామస్తులకు ఆనందింపజేశారు. గ్రామంలోని గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఎల్లవేళల ఆయురారోగ్యాలతో ఉండాలని దీవించారు. పాడిపంటలు సమృద్ధిగా పండి గ్రామ రైతులకు అభివృద్ధి చెందాలని వారు దీవించారు. గ్రామ యువకులందరూ కలసి మండలంలోని హనుమాన్ స్వాములకు ఉపవాస దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు గ్రామ పెద్దలు స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## బోథ్ సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్



బోథ్ ఆర్సి, మార్చ్ 25, (తెలంగాణ పత్రిక )బోథ్ మండల కేంద్రంలో జనరల్ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని బోథ్ సి ఎచ్ సి సెంటర్ సివిల్ వర్క్స్ కొరకు గత ప్రభుత్వం మంజూరు చేసిన 18 కోట్ల రూపాయల టెండర్ ప్రక్రియను పూర్తి చేయాలి.వడగండ్ల వానతో నష్టపోయిన పంటలకే కాకుండా నీరు లేక ఎండి పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలి.నియోజకవర్గంలోని ప్రధానమైన రోడ్లకు అటవీ అనుమతులు ఇవ్వాలనికొత్తగా ఏర్పడిన మండలాలు భీంపూర్, సోనాల, సిరికొండ మండలాలకు పక్క ప్రభుత్వ భవనాలతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మంజూరు చేయాలనిఅసెంబ్లీలో శాసనసభ పతి ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.

## లక్ష్మణ చందా ఐకెపి వివోఏల ముందస్తు అరెస్ట్



లక్ష్మణ మండలం మార్చి 25 ( తెలంగాణ పత్రిక )రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా లో ఐకెపి వివోఎ ల సమస్య పై చలో హైదరాబాద్ ధర్నా పిలుపు మేరకు లక్ష్మణ చందా మండలంలో ఐకెపి వివోఏ లనుముందుస్తూ అరెస్ట్ చేయడం జరిగింది నిర్మల్ జిల్లా వీవోఏ అధ్యక్షులు ప్రభాకర్ మాట్లాడుతూ ఐకేపీ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, రూ.26వేల వేతనం ఇవ్వాలని,అదేవిధంగా రూ.5 లక్షల సాధారణ బీమా,ఆరోగ్యబీమా కల్పించలని, గ్రేడింగ్ తొ సంబంధంలేకుండా వీవోఏలకు వేతనాలు చెల్లించాలనిడిమాండ్ చేశారు. వీవోఏలకు సీసీలుగా ప్రమోషన్లుకల్పించాలని,కోరారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనేసమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో మెరుపు సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలపడం జరిగిందిఈ కార్యక్రమంలో ఐకెపి వివోఏ ల అధ్యక్షులు నాగుల ప్రభాకర్ నవీన్ గంగాధర్ అంజలి కవిత రవి రజిత మండలం వీవోఏ లు పాల్గొన్నారు

## రాష్ట్రీయ ఆవిష్కార్ సప్తహ 2025 కార్యక్రమం



లక్ష్మణ చందా మండలం మార్చి 25 ( తెలంగాణ పత్రిక) రాష్ట్రీయ ఆవిష్కార్ సప్తహ 2025 కార్యక్రమంలో భాగంగా జెడ్ పి ఎస్ ఎస్ లక్ష్మణ చందా పాఠశాల విద్యార్థులు "మొక్కలు నాటడం " మరియు "నీటి సంరక్షణ " అనే అంశం గురించి ప్రజలకు అవగాహన కలిగించడానికి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు నాయక్ గారు సైన్స్ ఉపాధ్యాయులు రమేష్ గౌడ్,అనిల్, సురేష్ బాబు ,వినోద్ కుమార్ ,నారాయణ వర్మ ,అశోక్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## వాహన ధ్రువపత్రాలు తనిఖీ చేస్తున్న పోలీసు అధికారులు



లక్ష్మణ మండలం మార్చి 25 ( తెలంగాణ పత్రిక ) లక్ష్మణ్ చందా మండలంలోని కనకాపూర్ రహదారిపై వాహన ధ్రువపత్రాలు తనిఖీ చేస్తున్న పోలీసు అధికారులు తరచుగా హెల్మెట్లు ధరించకుండా, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, వాహనాల ఇన్సూరెన్స్ కాల పరిమితి గడిచిన అలాగే వాహనాలు నడుపుతు, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని సైతం వాహనాలు తనిఖీలు చేస్తున్న లక్ష్మణ చందా పోలీసు అధికారులు

# ప్రభుత్వం మహిళా సంఘాల అభ్యున్నతికి ఇతోధికంగా కృషి...

### - మాజీ మంత్రి, సీనియర్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి
### - అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తాం : కలెక్టర్

నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) మార్చ్ 25:యాసంగి సీజన్ ధాన్యం సేకరణ ప్రక్రియలో భాగంగా మహిళా స్వయం సహాయక సంఘాలకు విరివిగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేటాయించాలని నిర్ణయించామని మాజీ మంత్రి, సీనియర్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. జిల్లాలో 670 కొనుగోలు కేంద్రాలకు గాను, వాటిలో మహిళా సంఘాలకు కనీసం 200 పైచిలుకు కేంద్రాలను కేటాయించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం మహిళా సంఘాల ప్రతినిధులకు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పాల్గొని ధాన్యం సేకరణ, కొనుగోలు కేంద్రాల నిర్వహణపై మహిళా సంఘాలకు కీలక సూచనలు చేశారు. మహిళా సాధికారతకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల విద్యార్థిని, విద్యార్థులు యూనిఫామ్ లు కుట్టే బాధ్యతలను, ఇందిరమ్మ మహిళా శక్తి క్యాంటీన్లు, ఆర్టీసీ అద్దె బస్సులు, పెట్రోల్ బ్యాంకులు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి యూనిట్లు వంటి సుమారు 14 రకాల పనులను ప్రభుత్వం మహిళలకు కేటాయిస్తూ, వారి అభ్యున్నతికి ఇతోధికంగా కృషి చేస్తోందని అన్నారు. ప్రభుత్వ అభిమతానికి అనుగుణంగానే ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ ద్వారా జిల్లాలోని మహిళా సంఘాలు మరింత ఆర్థిక ప్రగతిని సాధించాలనే ఆకాంక్షతో సాధ్యమైనంత మేరకు ఎక్కువ సంఖ్యలో కేంద్రాలను కేటాయించాలని నిర్ణయించామని తెలిపారు. గత సీజన్ లో ఐకెపి మహిళా సంఘాల ద్వారా జిల్లాలో కేవలం 50 కేంద్రాలు మాత్రమే నిర్వహించబడ్డాయని, ప్రస్తుత సీజన్ లో ఇప్పటికే 110 కేంద్రాల నిర్వహణ కోసం ఎస్.హెచ్.జి గ్రూపులను గుర్తించడం జరిగిందని వివరించారు. వీటి సంఖ్యను కనీసం 200 పైబడి పెంచాలని, తద్వారా మహిళా సంఘాలు కొనుగోలు కేంద్రాల నిర్వహణ ద్వారా కమీషన్ రూపేణా సుమారు 5 కోట్ల రూపాయల వరకు లాభాలు ఆర్జించగలుగుతారని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆశాభావం వెలిబుచ్చారు. కొత్తగా కొనుగోలు కేంద్రాలు కేటాయించబడిన మహిళా సంఘాల ప్రతినిధులకు ధాన్యం సేకరణ, కేంద్రాల నిర్వహణపై సహకార సంఘాల బాధ్యులు, సంబంధిత అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. ధాన్యం సేకరణ ప్రక్రియ సాఫీగా కొనసాగేలా చూడాలని, ఎవరైనా లేనిపోని ఇబ్బందులు కల్పించేందుకు ప్రయత్నిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం పెద్ద మొత్తంలో అందిస్తున్న వడ్డీ లేని రుణాలను ఇతర సాధారణ అవసరాలకు బదలాయించకుండా వ్యాపార లావాదేవీలు నిర్వహించి ఆర్థిక సాధికారత దిశగా ముందుకెళ్లాలని ఉద్బోధించారు. పిల్లలకు విద్య కోసం ప్రైవేట్ పాఠశాలల్లో వేలాది రూపాయల ఫీజులు చెల్లిస్తూ అనేక మంది ఆర్థిక పరమైన ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను పెంపొందిస్తూ, నాణ్యమైన విద్యను అందిస్తున్నందున మహిళలు తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చదివించాలని, తద్వారా ఫీజుల పేరిట ఆర్థికపరమైన భారం నుండి ఉపశమనం పొందవచ్చని సూచించారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించే మహిళా సంఘాలకు ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా మద్దతు అందిస్తామని భరోసా కల్పించారు. ముఖ్యంగా ధాన్యం రవాణాకు సంబంధించిన లారీల విషయంలో, అలాగే హమాలీల కొరత తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాలో మహిళా సంఘాల ద్వారా 110 ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఇంకనూ జిల్లాలో ఆసక్తి కలిగిన మహిళా సంఘాలు కేంద్రాల నిర్వహణకు ముందుకు వస్తే, వారి అర్హతను పరిశీలించి నిర్వహణ బాధ్యతలు కేటాయిస్తామని కలెక్టర్ సూచించారు. కేంద్రాల నిర్వహణ తీరు గురించి స్పష్టమైన అవగాహనను ఏర్పర్చుకోవాలని, లావాదేవీల నిర్వహణను సక్రమంగా నిర్వర్తించాలని హితవు పలికారు. ధాన్యం సాధారణ రకానికి క్వింటాలుకు రూ. 2300, ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2320



రూపాయలను ప్రభుత్వం అందజేస్తుందని, దీనితో పాటు సన్న ధాన్యానికి బోనస్ రూపంలో అదనంగా క్వింటాలుకు 500 రూపాయల చొప్పున ప్రభుత్వం రైతులకు వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తుందని అన్నారు. ఇలా పెద్ద మొత్తంలో ఆర్థిక పరమైన లావాదేవీలతో ధాన్యం సేకరణ ప్రక్రియ ముడిపడి ఉన్నందున ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా రికార్డుల నిర్వహణను సక్రమంగా నిర్వహించేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణ ప్రక్రియ ముగిసిన మీదట తూకం యంత్రాలను సంబంధిత మార్కెట్ కమిటీలకు తిరిగి జాగ్రత్తగా అప్పగించాలని, గన్నీ బ్యాగులను సక్రమంగా లెక్కిస్తూ అధికారులకు అందజేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, షామియానాలు, కుర్చీలు వంటి అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఏ దశలోనూ రైతులు ఇబ్బందులకు గురి కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులకు ధాన్యం బిల్లులతో పాటు, కేంద్రాల నిర్వాహకులకు కమిషన్ డబ్బులను సకాలంలో చెల్లించేలా చొరవ చూపుతామన్నారు. ఈ సమావేశంలో డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, సివిల్ సప్లయిస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్, మెప్మా పీ.డీ రాజేందర్, డీసీఓ శ్రీనివాస్, మార్కెటింగ్ ఏ.డీ గంగవ్వ, స్వయం సహాయక మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ధాన్యం కొనుగోళ్ళకు ఏర్పాట్లు పూర్తి...

### - కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి, మార్చి 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డికలెక్టరేట్ కార్యాలయం లో బుధవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాట్లాడుతూ రబీ సీజన్ లో ధాన్యం సేకరణకు 446 కేంద్రాలను ఏర్పాటు చేశామని అధికారులు కొనుగోలు కేంద్రాల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రానున్న యాసంగి సీజన్ లో 26 వేల ఎకరాల వరి పంట సాగు చేసినందున సుమారుగా 6.20 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాలకు 5.63టన్నుల ధాన్యం రానున్నదని అంచనా వేశారు. అలాగే ప్రభుత్వ అధికారులు పూర్తి సమన్వయంతో పని చేస్తూ కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలనీ అయన కోరారు. ధాన్యం వచ్చిన ప్రాంతాలలో వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సూచనలు చేశారు. అదే విధంగా అకాల వర్షాలను దృష్టి లో ఉంచుకొని కేంద్రాలలో తగినన్ని టార్పాలిన్ లను ఏర్పాటు చేయాలనీ



మార్కెటింగ్ శాఖ వారికి సూచించారు. ప్రతి కేంద్రం లో రైతులకు త్రాగునీరు, ఓఆర్ ఎస్ ప్యాకేట్స్, ఎండా తీవ్రతకు తగిన టెంట్లు ఏర్పాట్లు చేసుకోవాలని సరిపడా తేమ యంత్రాలు, ప్యాడి క్లినర్స్ అందజేయాలని కోరారు. జిల్లాకు కేటాయించిన ప్యాడి క్లినర్స్ ను సద్వినియోగం చేసుకోవాలని అలాగే గోనె సంచులు అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతుల నుండి సేకరించిన ధాన్యానికి క్వింటాలు కు కనీస మద్దతు ధర గ్రేడ్-ఏ రకానికి గాను రూ.2,320/-, కామన్ రకానికి రూ. 2,300/- మరియు సన్న రకం వడ్లకు చెల్లించాల్సిన 500/- బోనస్ కొరకు రైతులు తమ ధాన్యం



వివరములను ట్యాబ్ లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని 24 గంటలలో వారి బ్యాంక్ ఖాతాలలో డబ్బులు పడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలను పరిష్కరించాడానికి జిల్లా కార్యాలయంలో టోల్ ఫ్రీ నంబర్ 08468-220051 ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, డి సి ఎస్.ఓ మల్లిఖార్జున బాబు, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా మార్కెటింగ్ అధికారిణి రమ్య, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి శ్రీనివాస్ మరియు సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## బుధవారం భైంసా ఎస్పీ కార్యాలయంలో పిర్యాదుదారులకి అందుబాటులో జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 25:- నేడు అనగా బుధవారం రోజున 26/03/2025ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ భైంసా క్యాంపు ఆఫీస్ లో పిర్యాదు దారులకు అందుబాటులో ఉంటారు. జిల్లా భరోసా సిబ్బంది కూడా అందు బాటులో అంటారు. భైంసా సబ్ డివిజన్ లో ఉన్నటువంటి పిర్యాదు దారులు ఎస్పీకి నేరుగా పిర్యాదులు ఇవ్వవచ్చని తెలిపారు.



## వివోఏల అరెస్టు...



సోన్ మండలం మార్చి 25 (తెలంగాణ పత్రిక ) మండల కేంద్రంలో ఐకెపి వివోఏ లు తమ హక్కుల సాధనకై శాంతియుతంగా హైదరాబాద్కు బయలుదేరి వెళుతున్న తరుణంలో సోన్ పోలీసులు వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో ఉంచి కొద్దిసేపటి క్రితం పంపించి వేసినారు ఈ సందర్భంగా వివో ఏ ల సంఘం నాయకులు దాసన్న మరియు కవిత మాట్లాడుతూ సమాజానికి ముఖ్యంగా మహిళ లోకానికి వినలేని సేవ చేస్తున్న మమ్మల్ని ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని వాపోయారు. చాలీచాలని జీతాలతో తమ బ్రతుకులు వెల్లదీస్తున్నామని ప్రభుత్వం ఇకనైనా స్పందించి న్యాయం చేయాలని తమ న్యాయమైన కోరికలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. 5000 రూపాయలకు పని చేస్తున్న తమకు ప్రభుత్వం తరఫున 15000 కలిపి మొత్తం 20,000 చెల్లించాలని మరియు వివోఏలు ఎవరైనా మరణిస్తే వారికి పది లక్షలు చెల్లించాలని అలాగే ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల వివోఏలకు ఒకే రకమైన యూనిఫాం ఇవ్వాలని మరియు ఐకెపి సిబ్బందిని రాష్ట్రవ్యాప్తంగా సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## శ్రీనిధి రుణ బకాయిల వసూలును త్వరితగతిన పూర్తి చేయాలి

### -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

నిర్మల్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక మార్చి 25:- మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో శ్రీనిధి రుణాలపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నిర్ణిత గడువులోగా శ్రీనిధి రుణాల వసూలు ప్రక్రియ పూర్తిచేయాలని ఆదేశించారు. మండలాల వారిగా మహిళా సంఘాల సంఖ్య, మంజూరు చేసిన రుణాలు, ఇప్పటివరకు సంఘాలు చెల్లించిన బకాయిలకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్ చార్జి డిఆర్డీఓ శ్రీనివాస్, మెప్మా పిడి సుభాష్, శ్రీనిధి ప్రాంతీయ సమన్వయకర్త సరిత, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీనిధి రుణ బకాయిల వసూలును త్వరితగతిన పూర్తి చేయాలి



## -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

నిర్మల్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక మార్చి 25:- మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో శ్రీనిధి రుణాలపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నిర్ణిత గడువులోగా శ్రీనిధి రుణాల వసూలు ప్రక్రియ పూర్తిచేయాలని ఆదేశించారు. మండలాల వారిగా మహిళా సంఘాల సంఖ్య, మంజూరు చేసిన రుణాలు, ఇప్పటివరకు సంఘాలు చెల్లించిన బకాయిలకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్ చార్జి డిఆర్డీఓ శ్రీనివాస్, మెప్మా పిడి సుభాష్, శ్రీనిధి ప్రాంతీయ సమన్వయకర్త సరిత, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ డాక్టర్ గా ఎంపికైన దుర్గం క్రాంతి కుమార్



తెలంగాణ పత్రిక మార్చి 25 దండేపల్లి మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలోని తాళ్లపేట్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఉత్తమ డాక్టర్ గా ఏంపికైన దుర్గం క్రాంతి కుమార్ సన్మాంచిన మాల మహానాడు అధ్యక్షుడు మేడ దయాకర్ రాపెల్లి వసంత్ సంతపురి రాజన్న దార శ్రీనివాస్ జై భీమ్ సైనిక్ దళ్ ప్రెసిడెంట్ పర్శ మోహన్ దాస్ నిరటి అఖిల్ డాక్టర్ దుర్గం క్రాంతి కుమార్ మాట్లాడుతూ నిత్యం రోగులకు అందుబాటులో ఉండడమే డాక్టర్ యొక్క ముఖ్య లక్షణం అన్నారు ఈ కార్యక్రమంలో మాల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు,,

# సోనాల రాజరాజేశ్వర ఆలయం అభివృద్ధి చేస్తా నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్



తెలంగాణ పత్రిక -బోథ్ ఆర్సి -మార్చ్ 25:- బోథ్,సోనాల మండలం లోని పురాతన రాజరాజేశ్వర ఆలయంలో ఆ నీలకంఠున్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఆడే గజేందర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం 10 లక్షల రూపాయలతో షెడ్డు నిర్మించి ఇస్తానని అదేవిధంగా 30లక్షల రూపాయలతో గ్రావెల్ రోడ్డు ఏర్పాటు చేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు వారిని శాలువతో సత్కరించి శివపార్వతుల ఫోటోలను బహుకరించారు ఈ కార్యక్రమంలో ఎ.ఎంసీ చేర్మెన్ గంగారెడ్డి సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ భత్తుల, సీనియర్ నాయకులు గాజుల పోతన్న , రామాయ్ రాము , గంగారెడ్డి, చిలుకూరి నరేందర్, హరీష్, అమృత్ రావు , అనిల్ , ప్రవీణ్, సాగర్,అబూద్, తదితరులు పాల్గొన్నారు.

# ల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్ పై తీర్పు రిజర్వ్

గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడికి సంబంధించిన కేసులో మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్‌పై సీఐడీ కోర్టులో వాదనలు ముగిశాయి. ఈ కేసులో తీర్పును ఈ నెల 27వ తేదీకి రిజర్వ్ చేస్తున్నట్లు న్యాయస్థానం తెలిపింది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడికి సంబంధించిన కేసులో వంశీ బెయిల్ కోసం సీఐడీ కోర్టును ఆశ్రయించారు. అయితే, వంశీకి బెయిల్ ఇవ్వొద్దని, ఒకవేళ బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని సీఐడీ తరపు న్యాయవాది...

# ట్రాఫిక్ నియమ నిబంధనలు ఉల్లంఘించకండి -పట్టణంలో ట్రాఫిక్ నియత్రణకు ప్రజలు సహకరించండి

## - ట్రాఫిక్ నియంత్రణ పరికరాలను, యంత్రాలను, డ్రంక్ అండ్ డ్రైవ్ మెషీన్ ల సరఫరా

## -జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 25:- మగళవారం ఉదయం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లకు ట్రాఫిక్ నియత్రణ పరికరాలను సరఫరా చేసిన జిల్లా ఎస్పీ. పట్టణంలో ఏర్పాటు చేసిన అత్యాధునిక సీసీటీవీ కెమెరాలతో నిఘా ఉంచటం జరుగుతుంది. కనుక ప్రజలు ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలనీ మరియు అందరూ స్వచ్ఛందంగా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని తెలియజేసారు. మంగళవారం స్థానిక జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలో ట్రాఫిక్ నియాత్రణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు. ముఖ్యంగా హెల్మెట్ లేకుండా వాహనం నడుపరాదని, రాంగ్ రూటు ప్రయాణం, ట్రిపుల్ రైడింగ్ వంటివి ప్రమాదమని, సెల్ఫోన్ డ్రైవింగ్ మరియు రేష్ డ్రైవింగ్ వల్ల మీకే కాకుండా ఎదుటి వారి ప్రాణానికి కూడా ప్రమాదం అని తెలియజేసారు. పట్టణ ప్రజలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తే ఎటువంటి ప్రమాదాలు జరుగవన్నారు. ప్రజలు ప్రమాదాలకు గురి కాకుండా, ప్రమాదాలు గురైనప్పుడు ప్రాణనష్టం తగ్గించడానికి ట్రాఫిక్ నియంత్రణ చర్యలకు ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అవినాష్ కుమార్ ఐపిఎస్, రాజేష్ మీన ఐపిఎస్, ఏ.ఓ యూనస్ అలి, ఇన్స్పెక్టర్ లు అజయ్ కుమార్, గోవర్ధన్ రెడ్డి, నైలు, గోపినాథ్, ప్రవీణ్ కుమార్, కృష్ణ, మల్లేష్, సమ్మయ్య, ఆర్ ఐ లు రాం నిరంజన్, శేఖర్, రామకృష్ణ, రమేష్, అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్.ఎచ్.ఓ లు ఆర్.ఎస్ఐ లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# "నారీశక్తి" కార్యక్రమంలో భాగంగా బ్లూ కోర్ట్, పెట్రో కార్ విధుల్లో మహిళా పోలీసుల సేవలు...



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 25:- రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ మహిళా పోలీసులకి దక్కని గౌరవం నిర్మల్ జిల్లా మహిళా పోలీస్ లకి దక్కుతోంది. మహిళా పోలీసులు కేవలం స్టేషన్ లలో మాత్రమే సేవలందించడం కాకుండా వారు కూడా బ్లూ కోర్టు, పెట్రో కార్ విధుల్లోనూ పాలుపంచుకుంటారని తెలుపుతూ గత 2 వారాల కిందట నిర్మల్ జిల్లా పోలీసు ఉన్నతాధికారి డాక్టర్ జి. జానకి షర్మిల తెలియజేసిన విషయం తెలిసిందే. అదే విషయమై వారంలో ఒకరోజు వీలైతే 2 రోజులు మహిళ పోలీసులు అన్ని సేవల్లోను తమ విధులను నిర్వర్తించేందుకు అవకాశం కల్పిస్తూ వారిలోనూ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలి అనే ఉద్దేశంతో చేసిన ప్రయోగం మంచి ఫలితాన్నిస్తోంది. గత 2 వారాల కిందటే మహిళ పోలీసులు సైతం వారంలో ఒకరోజు అందరి పోలీసులు లాగానే మహిళా పోలీసుల కంటూ ఒకరోజు ఉంటుందని వారు కూడా నిత్యం అందించే సేవలోనూ పాల్గొనే లాగా వారికి విధులు కేటాయించడం జరుగుతుందని తెలియజేసిన సందర్భంగా శనివారం మహిళా పోలీసుల సేవలు జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్లో పరిధిలో విధులు నిర్వహించారు. ఒక ప్రకటనలో జిల్లా ఎస్పీ కార్యాలయం నుండి తెలియజేశారు. అందులో భాగంగా మా జిల్లా లో ఉన్న మహిళా కానిస్టేబుల్స్ అందరూ వారి వారి పరిధిలో గస్తీ, విధులు నిర్వహిస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్, వెహికల్ చెకింగ్, 100 డైల్ కాల్స్, గ్రామాల్లో ఉన్న గ్రామస్తులతో గాంజా, సైబర్ వంటి వాటిపై అవగాహన కార్యక్రమాలు మీకు ఎటువంటి సమస్యలు ఉన్న మేమున్నామంటూ ఆ గ్రామస్తులకు తెలియజేశారు. ముఖ్యంగా ఈ కార్యక్రమాలన్నీ జిల్లా ఏ.ఎస్పీ లు అవినాశ్ కుమార్ ఐపీఎస్, మరియు రాజేష్ మీనా ఐపీఎస్, లు పర్యవేక్షిస్తున్నారన్నారు.

# జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల పరిధిలో వివోఏ లను అదుపులోకి తీసుకున్న పోలీసులు

## - మా భద్రత కోసమై అడుగుదామంటే ఇంత మందిని బాధ పెడతారా..!?

## - జిల్లా వివోఏ ల సంఘం అధ్యక్షులు-ప్రభాకర్



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 25:- మగళవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా లో ఐకేపి వివోఏ ల సమస్య పై చలో హైదరాబాద్ ధర్నా పిలుపు మేరకు జిల్లా లో అన్ని మండలాల ఐకేపి వివోఏ లను ముందుస్తు అరెస్ట్ చేయడం సరైన పద్ధతి కాదని అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్మల్ జిల్లా వీవోఏ అధ్యక్షులు ప్రభాకర్ మాట్లాడుతూ.. ఐకేపీ వీవోఏలను సెర్ప్ ఉద్యో గులుగా గుర్తించాలని, రూ.26వేల వేతనం ఇవ్వాలని, దాంతోపాటు రూ.5 లక్షల సాధారణ బీమా, ఆరోగ్యబీమా కల్పించలని, గ్రేడింగ్తో సంబంధం లేకుండా వీవోఏలకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వీవోఏలకు సీసీలుగా ప్రమోషన్లు కల్పించాలని, కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మెరుపు సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలపారు. ఈ కార్యక్రమంలో ఐకేపి వివోఏ ల అధ్యక్షులు నాగుల ప్రభాకర్, నవీన్, గంగాధర్, అంజలి, కవిత, రవి, రజిత, మండలం వీవోఏ లు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం..



## - విద్యుత్ ఉద్యోగికి తీవ్ర గాయాలు

లక్ష్మణ్ చందా మండలం మార్చి25 ( తెలంగాణ పత్రిక ) లక్ష్మణ్ చందా మండలంలోని కనకాపుర్ గ్రామంలో గల ప్రధాన రహదారిపై మధ్యాహ్నం 1:00 సమయంలో నర్సాపూర్ (డబ్ల్యూ) సబ్ స్టేషన్ కు చెందిన లైన్మెన్ గుడిమల్లె రాజు వయస్సు 51 వృత్తి లైన్మెన్ టీజీనపీడీసీల్ లో విధులు నిర్వహిస్తున్నారు అకాల వర్షాల కారణంగా స్ట్రీట్ లైట్లు ప్రధాన కూడలిలో ఇరువైపులా నిర్మల్ నుండి మంచిర్యాల్ వెళ్లే రహదారిపై లైట్లు మరియు విద్యుత్ కేబుల్ రిపేరింగ్ చేస్తున్నారు ఆ సమయంలో ఒక పక్క నుండి మరొక కు తన ద్విచక్ర వాహనంతో రోడ్డు దాటుతున్న సమయంలో అకస్మాత్తుగా అధిక వేగంతో టీఎస్ 16 ఎఫ్ఏ 6142 గల మారుతి కంపెనీకి చెందిన షిఫ్ట్ డిజైర్ వీడిఐ గల కారు గుడిమల్ల రాజు లైన్మెన్ ని ఢీ కొట్టింది అతను అక్కడికక్కడే రక్తం మడుగులో తడిసిపోయాడు తలకి మరియు ఇతర అవయవాలకి తీవ్ర గాయాలయ్యాయి వెంటనే ఘటన స్థలానికి పోలీస్ సిబ్బంది సోన్ సిఐ గారు మరియు లక్ష్మణ చందా ఎస్సై మరియు ఎఎస్ఐ అలాగే టిజిఎన్పిడిసిఎల్ సిబ్బంది ఘటన స్థలానికి వచ్చి ఆసుపత్రికి తరలించారు

# శ్రీ పోతులూరి వీరబ్రహ్మంగారి కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆడే గజేందర్

## - ధన్నూర్ (బి) గ్రామంలో ఘనంగా పల్లకి ఊరేగింపు

## - స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఆడే గజేందర్



బోథ్, మార్చ్ 25:-తెలంగాణ పత్రిక బోథ్ మండలంలోని దన్నూర్ గ్రామంలో కొలువదీరిన శ్రీ వీరబ్రహ్మంగారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆడే గజేందర్ హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పల్లకి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయని ఆలయ కమిటీ సభ్యులు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రమేష్, రాజు, సంతోష్ ,రవి,మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆడే వసంతరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇంద్రసేనారెడ్డి, రమణారెడ్డి, పసుల చంటి, అబిరెడ్డి తదితరులున్నారు.

# ఉపాధి హామీ కింద కొత్త పథకం బోర్ వెల్ రీఛార్జ్ సాక్చర్ ఏర్పాటు చేసుకుంటే రైతులకు 30000 లబ్ది చేకూర్తుంది అంటున్న ఎంపీడీవో



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సి- మార్చి 25, ఇచ్చోడ జిల్లా పాలన అధికారి ఆదేశాల మేరకు మండలంలోని పలు గ్రామాలను నీకు నీటి కొరత ఉన్న గ్రామాలను కనుగొనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున హీరాపూర్ దాబా (బి) బొజ్జ గూడా దాబా(కే) బాదిగూడ గ్రామాలనుసందర్శించడం జరిగింది. ఇందులో భాగంగా బోర్ వెల్ రీఛార్జ్ సాక్చర్ గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి రైతులకు ఉపాధి జాబ్ కార్డ్, ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్, బ్యాంక్ అకౌంట్ ఉన్నవారికి 30 వేల వరకు లబ్ధి పొందవచ్చు. చాలా చక్కటి ఉపాధి హామీ పనిలో భాగంగా బోరు చుట్టూ 2 మీటర్ల వెడల్పు, 2 మీటర్ల లోతుతో గుంతను తీసి 2 అడుగుల వరకు కేసింగ్ చుట్టూ చిన్నపాటి రంధ్రాలను చేసి దోమతెరను వలను కేసింగ్ చుట్టూ చుట్టాలి, తనంతరం రెండు ఫీట్ల వరకుపెద్ద సైజు గల రాళ్లను నింపి 1½ అడుగుల వరకు 60, 40, ఎం, ఎం సైజు గల గులకరాళ్ళను నింపాలి. తర్వాత ఒక్క అడుగు 20 ఎం, ఎం కంకర్ను నింపి తర్వాత 1 ఫిట్ వరకు బొగ్గుని రింపుకోవాలి. దాని తరువాత భూమికి సమానంగా ఇసుకను రింపుకోవాలి. అలా చేసి వర్షపాతం ఎక్కువైనా చిన్న పార్టీ కాలువలను ఓరు వైపు మళ్లించు కొంటే ఎల్లప్పటికీ నీటి కొరత ఉండదని ఎంపీడీవో కొండా లక్ష్మణ్ రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ, ఏ ఈ మిషన్ భగీరథ రాకేష్, ఏపీవో నరేంద్రర్ పంచాయతీ సెక్రెటరీలు గ్రామస్తులు పాల్గొన్నారు.